అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 31-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 243 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50



ప్రయివేటు సెక్యూరిటీ సంస్థల కీలక పాత్ర

- యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యం :'హెసీఎస్‌సీ' సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేటు సెక్యూరిటీ ఇండస్ట్రీ అనేది ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రతను అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భద్రత విషయంలో ప్రయివేట్ సెక్యూరిటీ సంస్థలు, రాష్ట్ర పోలీసులు సంయుక్త కృషితో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్ నగర అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు



కేటాయించా మని చెప్పారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని (సీసీసీ) పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. యాంటి నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, పోలీస్ శాఖకు అవసరమైన మేరకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రయివేటు సెక్యూరిటీ సంస్థలు రాష్ట్రంలో ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 1500 ఏజెన్సీల్లో నాలుగు లక్షల మంది సిబ్బంది పని చేస్తున్నారని, హైదరాబాద్‌లోనే లక్ష మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్, ప్రయివేటు సెక్యూరిటీ ఇండస్ట్రీ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం దృష్టికొచ్చిన కొన్ని సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా పెరుగుతుందని, సాఫ్ట్‌వేర్, ఫార్మాతోపాటు ఇతర ప్రధాన పరిశ్రమలు విస్తరిస్తున్నాయని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సురక్షితమైన సేఫ్ అండ్ సెక్యూర్ నగరంగా హైదరాబాద్‌కు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకొస్తే మరిన్ని అంతర్జాతీయ సంస్థలు, ఐటీ పరిశ్రమలు వస్తాయని వివరించారు.

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్లోబల్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నగరంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా చర్యలు, కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. ప్రయివేట్ సెక్యూరిటీ పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. సెమినార్‌లో పాల్గొన్న సభ్యులు, హెచ్‌సీఎస్‌సీ ప్రతినిధులు మాట్లాడాతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అనివార్యమైన ఈ డిజిటల్ యుగంలో ఒక గొప్ప మార్పు కోసం జరుగుతున్న ఈ చర్చలు మంచి ఫలితాలను అందిస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భౌతిక భద్రతా చర్యలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీలు మహేష్ భగవత్, అదనపు సీపీ విక్రమ్ సింగ్‌మాన్, హెచ్‌సీఎస్‌సీ సెక్రెటరీ జనరల్ సి.శేఖర్‌రెడ్డి, ఫిజికల్ సెక్యూరిటీ ఫోరం జాయింట్ సెక్రెటరీ కెఎస్.రావు, ఈసీ మెంబర్ ఫోరం భాస్కర్‌రెడ్డి, అడ్వైజర్ భరణి కుమార్‌తోపాటు దేశవిదేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

జనంపై భారంలేకుండా ఆదాయం పెంచండి

- కొత్త ఆలోచనలు చేయండి :ప్రభుత్వ శాఖల సమీక్షలో ఆర్థికశాఖ మంత్రి భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజలపై భారం లేకుండా రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచేలా కొత్త ఆలోచనలు చేయాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారంనాడిక్కడి బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రతి నెల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదాయం పెంపుపై జరిగే సమావేశానికి నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని రావాలని చెప్పారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామన్నారు. ఆయా శాఖల్లో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకొని ఫలితాలు సాధించాలన్నారు.

అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధాన పట్టణాలకు సమీపంలో సబ్ యార్డులు, అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మార్కెట్ యార్డుల్లో ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో వేగం పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు, ఇప్పటివరకు సమకూరిన ఆదాయం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ఏ మేరకు ఆదాయం అంచనా వేయవచ్చు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ ప్రణాళికలు, అసైన్డ్ భూములు, కోర్టు వివాదాలను సమీక్షించారు. ల్యాండ్ పూలింగ్ విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కావొద్దన్నారు. జీఎస్టీలో లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, కమర్షియల్ టాక్స్ అండ్ రెవెన్యూ కమిషనర్ ఎస్ఎమ్ఏ రిజ్వీ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్, రవాణా శాఖ కమిషనర్ బుద్ధప్రకాష్, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి గౌతమ్, మైనింగ్ శాఖ సెక్రెటరీ సురేంద్రమోహన్, డైరెక్టర్ సుశీల్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాలదే కీలకపాత్ర

- విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి
- ఘనంగా కమలాకర్‌రావు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కీలకపాత్ర పోషించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని దోమల్‌గూడలో పింగళి వెంకట్రామ్‌రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాకర్‌రావు విద్యారంగానికి విశిష్టమైన సేవలందించారని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేకుండా పనిచేశారని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలపైనే కాకుండా మారుతున్న సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా బోధనా నైపుణ్యాలను పెంపొందించే విధంగా మారాలని కోరారు. ఇందులో సంఘాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఉపాధ్యాయులు పనిచేసే జిల్లాల్లోనే ఉండాలని చెప్పారు. కానీ వివిధ జిల్లాల్లో పనిచేస్తూ ఎక్కువ మంది హైదరాబాద్‌లో నివాసముంటున్నారనీ, ఇది ఆందోళనకరమని అన్నారు. ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రతినెల మొదటి తేదీన జీతాలు ఇస్తున్నందుకు, టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు చెప్పారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతోపాటు బకాయి ఉన్న డీఏలను మంజూరు చేయాలని కోరారు. పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్‌రెడ్డి, పూల రవీందర్, పీఆర్టీయూటీఎస్ మాజీ నాయకులు వెంకట్‌రెడ్డి, టీజీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, ఎ సత్యనారాయణ, ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్, టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, జీజేఎల్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్‌రెడ్డి, ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, ఇతర సంఘాల నాయకులు రాఘవరెడ్డి, రాజగంగారెడ్డి, విజయసాగర్, దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయి నిఖిత ఎస్టేట్స్ నుంచి కొత్త వెంచర్

- జగదేవ్‌పూర్ హైవేకు సమీపంలో 15 ఎకరాల్లో ఏర్పాటు



నవ తెలంగాణ -హైదరాబాద్

సాయి నిఖిత ఎస్టేట్స్ ప్రయివేటు లిమిటెడ్ మరో కొత్త వెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. భువనగిరి సమీపంలోని జగదేవ్‌పూర్ హైవేకి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో దీన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. 15 ఎకరాల్లో అందుబాటులోకి తెచ్చిన ఈ వెంచర్‌లో నిర్మాణాలు (రెడీ టు కన్‌స్ట్రక్షన్) చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించింది. ఈ లేహౌట్‌కు హెచ్‌ఎండిఎ అనుమతులున్నాయని తెలిపింది. తమ వెంచర్‌లో ప్లాట్లు పొందాలనకునే వారికి బ్యాంక్‌లు 50 శాతం రుణాలు ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నాయని సాయి నిఖిత మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా రెండు గ్రాముల బంగారం నాణెంను ఉచితంగా అందిస్తున్నామన్నారు. వెంచర్‌లో 30, 40 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం వెంచర్‌కు కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. తమకు ఈ రంగంలో 18 ఏళ్ల విశేష అనుభవం ఉందన్నారు. తాము ఇప్పటి వరకు యాదగిరి గుట్టలో 13 వెంచర్లు, శ్రీశైలం హైవే సమీపంలో 9 వెంచర్లను పూర్తి చేశామని.. మరో ఐదారు చేతిలో ఉన్నాయని.. వీటిని అందుబాటులోకి తేనున్నామని తెలిపారు.

1న పెన్షన్ విద్రోహ దినం : ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వచ్చేనెల ఒకటిన పెన్షన్ విద్రోహ దినం జరగనుందని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి అమలవుతున్న సీపీఎస్ విధానం వల్ల లక్షలాది మంది ఉద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. దేశంలో నాలుగు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని గుర్తు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 31-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 243 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50



సంపాదకీయం

కేరళ ముందడుగు



మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో- సినిమా రంగంలోని మహిళలకు గౌరవమూ, రక్షణ చేకూర్చే చర్యలపై మరొకసారి చర్చ జరుగుతోంది. అవకాశాల కోసం పోటీపడే ఈ రంగంలో ఆ అభిలాషనే ఆసరాగా తీసుకొని కాస్టింగ్ కౌచ్‌కు పాల్పడుతున్న సంఘటనలపై చాలాకాలంగా నిరసన వ్యక్తమవుతోంది. 2006లో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని చోట్లా పెద్దఎత్తున మీటూ ఉద్యమం జరిగింది. తమకు ఎదురైన లైంగిక వేధింపులపై ఎందరో బాధిత మహిళలు గొంతెత్తారు. ఆ తరువాత, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు వంటివి తప్ప దాదాపుగా ఏ పరిశ్రమలోనూ విచారణ జరపలేదు, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ చేపట్టలేదు.

> కేరళ సమాజంలో నెలకొని ఉన్న చైతన్యపూరిత వాతావరణం సినీ పరిశ్రమలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. హక్కుల పట్ల, ఆత్మగౌరవం పట్ల తగినంత ఎరుకను అక్కడి నటీనటులు ప్రదర్శిస్తారు. మీటూ ఉద్యమం జరిగినా దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వమూ ఎలాంటి కమిటీలను వేసి, విచారణ జరపలేదు. కేరళలో మాత్రమే అలాంటి ప్రయత్నం జరిగింది. జస్టిస్ హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు అన్ని సినీ పరిశ్రమల్లోనూ నెలకొని ఉన్నాయి. నటీ నటులకు సమాన గౌరవం, జూనియర్ నటులకు తగు సదుపాయాల కల్పన, పారితోషికాల్లో తీవ్ర వ్యత్యాసాల నివారణ వంటివి ప్రయత్నపూర్వకంగా అన్ని సినీ పరిశ్రమల్లోనూ కల్పించాల్సి ఉంది.

కేరళలో 2017 ఫిబ్రవరిలో భావన అనే నటిపై కారులోనే కొందరు లైంగిక దాడికి ప్రయత్నించటం, ఆమె తప్పించుకొని రెండోరోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిన నేపథ్యంలో- చిత్ర పరిశ్రమలో జరుగుతున్న లైంగిక వేధింపులపై పలువురు స్పందించారు. విమెన్ వింగ్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసిసి) ఏర్పడి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు వినతిపత్రం ఇచ్చారు. వామపక్ష ప్రభుత్వం వెంటనే స్పందించి, హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ కె.హేమ నేతృత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ముందుకు నేరుగా వచ్చి మాట్లాడటానికి కొంతమంది వెనకాడుతున్నారని తెలిశాక- ఫిర్యాదుదారుల వివరాలు, విషయాలూ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టబోమని, ఏ రూపంలోనైనా తమకు వాంగ్మూలాలు అందజేయవచ్చునని జస్టిస్ హేమా కమిటీ ప్రకటించింది. ఎక్కువమందిని కలవటానికి, వారి ఫిర్యాదులు నమోదు చేయటానికి ప్రాధాన్యం ఇచ్చింది. రెండేళ్ల పాటు విచారణ జరిపి, 2019 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికను బయటపెట్టమని కొందరు డిమాండు చేయగా- అంశాల్లోని సున్నితత్వం, ఫిర్యాదుదారుల గోప్యత తదితర కారణాల వల్ల నివేదిక బహిరంగ వెల్లడికి జస్టిస్ హేమ కమిటీ ఒప్పుకోలేదు. సున్నిత అంశాలను మినహాయించి, మిగతా అంశాలను వెల్లడించాల్సిందిగా ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో ఆగస్టు 17న ఈ నివేదిక బహిర్గతమైంది.

జస్టిస్ హేమా కమిటీ ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించింది. మలయాళ సినిమా పరిశ్రమలో కొంతమంది మగ దర్శకుల, నటుల పెత్తనం సాగుతోందనిటీ పశ్నించేవారిపై అనధికార నిషేధం కొనసాగుతోందనిటీ మహిళా నటులపై లైంగిక వేధింపులు సాగుతున్నాయనిటీ సర్దుకుపోవడం, రాజీపడడం అనేది ఒక సూత్రంగా అమలు చేయబడుతోందని వివరించింది. జూనియర్ నటుల పట్ల తీవ్రమైన వివక్ష ఉందని, పని ప్రదేశాల్లో బట్టలు మార్చుకోవటానికి కానీ, కాలకృత్యాలు తీర్చుకోవటానికి కానీ తగిన ఏర్పాట్లు ఉండడం లేదని పేర్కొంది.


చిన్న నటులతో రాతపూర్వక ఒప్పందాలు ఉండడం లేదని, ఎక్కువ పని చేయించుకొని తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపింది. ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. నాలుగేళ్ల క్రితం నివేదిక తనకు అందిన నాటి నుంచి సినీ పరిశ్రమలో మహిళలకు రక్షణ చర్యలను ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. నిర్మాతల మండలితో, దర్శకులతో సంప్రదింపులు జరిపి, షూటింగ్ ప్రదేశాల్లో మహిళలకు తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకొంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉన్న కొన్ని శక్తులు ఈ నివేదికలోని సున్నితాంశాలపై రచ్చ చేస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దటానికి, మహిళల ఆత్మగౌరవం కాపాడ్డానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కమిటీ వేసి విచారణ జరిపించామని ముఖ్యమంత్రి పినరన్ విజయన్ మరోసారి స్పష్టం చేశారు.

కేరళ సమాజంలో నెలకొని ఉన్న చైతన్యపూరిత వాతావరణం సినీ పరిశ్రమలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. హక్కుల పట్ల, ఆత్మగౌరవం పట్ల తగినంత ఎరుకను అక్కడి నటీనటులు ప్రదర్శిస్తారు. మీటూ ఉద్యమం జరిగినా దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వమూ ఎలాంటి కమిటీలను వేసి, విచారణ జరపలేదు. కేరళలో మాత్రమే అలాంటి ప్రయత్నం జరిగింది. జస్టిస్ హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు అన్ని సినీ పరిశ్రమల్లోనూ నెలకొని ఉన్నాయి. నటీనటులకు సమాన గౌరవం, జూనియర్ నటులకు తగు సదుపాయాల కల్పన, పారితోషికాల్లో తీవ్ర వ్యత్యాసాల నివారణ వంటివి ప్రయత్నపూర్వకంగా అన్ని సినీ పరిశ్రమల్లోనూ కల్పించాల్సి ఉంది. కేరళ వలె ప్రభుత్వాలు అన్నిచోట్లా విచారణ, అధ్యయనం జరిపించి, తగు చర్యలు తీసుకోవాలి.

సాహిత్యా'రుద్రుడు'

భాగవతుల సదాశివ శంకర శాస్త్రి అంటే చాలామందికి తెలియదు. ఆరుద్ర అనగానే 'ఆహా' అనుకుంటారు. అవును. వారే వీరు. ఆ (రుద్ర) మూర్తి 'ముద్ర' తెలుగు సాహిత్యంలో తిరుగులేనిది, చెరపలేనిదీనూ! ఆరుద్ర ఒక సంచలనం. ఆయన కవి, గేయకర్త, నాటకకర్త, నటుడు, సినిమా రచయిత, నవలాకారుడు, కథకుడు, అనువాదకుడు, పరిశోధకుడు. ఇలా ఆయన సాహిత్య కృషి ఒక చిత్ర వర్ణ పట్టకం.

'త్వమేవాహమ్' నిజాం నిరంకుశ పరిపాలనపై ధిక్కార స్వరానికి నగారా! అందులో ఆరుద్ర వాడిన ప్రతీకలు, పదబంధాలు, నూతన అభివ్యక్తి... కవిత్వ ప్రియుల్ని విశేషంగా ఆకర్షించాయి. ఆ కవిత్వానికి వ్యాఖ్యానాలూ, భాష్యాలు చాలానే వచ్చినై. ఆరుద్ర శ్రీమతి కె రామలక్ష్మిగారు 1999లో త్వమేవాహమ్ స్వర్ణోత్సవ ముద్రణకు ముందు మాట రాస్తూ 'ఈనాటికీ నేను 'త్వమేవాహమ్' ఆవాహన చదువుతుంటే ఆ వాక్యాల్లోని తాత్వికత - చెప్పిన విధానంలోని తూగు, లయ, ఊపు, ఉద్వేగం - బుర్రని



గిరికీలు కొట్టిస్తా యి. కాలం గురించి అందులో వచ్చే దంతా కవిత్వంలో ఒక 'మాస్టర్ పీస్' దాన్ని గురించి చెప్పి చెప్పి, అంటారు.

"కాలం ఒక తేలని ప్రశ్న, కాలం ఒక తీరని తృష్ణ, విరామం లేదు, విజ్ఞానానికి సందేహం తీరదు వేదాంతికి..."అని.

సినారె విశ్లేషణలో ఒక్క మాటంటారు "ఇలియట్ ప్రభావంతో ప్రతీకలను వాడుట నేర్చుకొని, స్వోపజ్ఞతతో ఛందస్సు చేత చాకిరీ చేయించుకొని తెలుగు కవితలో అపూర్వ సంవిధానమునకు బాటలు తీసిన అతి నవ్యుడు ఆరుద్ర" అని. 'త్వమేవాహమ్' మన మేధో పరిధిని విస్తృతం చేసే కవిత్వ వృత్తలేఖిని!

ఆరుద్ర కథలు వ్రాయటం ఎలాగో చెప్పాడు. చదరంగం ఆడటమెలాగో నేర్పాడు. డిటెక్టివ్ నవల ఎలా ఉండాలో రాసి చూపాడు. పదబంధాలు కూర్చాడు. తెలుగు సాహిత్యంలో ఎవ్వరూ ఊహించలేని సాహం - సమగ్ర ఆంధ్ర సాహిత్యం. సంపుటాల ఆరుద్ర దీక్షకే గాదు, నిబద్ధతకీ, దక్షతకీ కూడా శాశ్వత నిదర్శనం.

సినీ పాటల రచయితగా ఆరుద్ర పోకడ దానికదే సాటి. ఆ మెరుపూ ఝళిపింపూ దేనికదే సాటి. 'గాంధీ పుట్టిన దేశమా?' ఇపుడు వినండి. సార్వకాలీనమైన సత్యదర్శనం కనిపిస్తుంది. 'ఇండియాకు రాజధాని ఢిల్లీ. నా హృదయంలో ప్రేమరాణి లిల్లీ' వంటి గమ్మత్తులూ, చెమక్కులూ కోకొల్లలు. 'చుట్టూ చెంగావిచీరె' పల్లవి పాడుతుంటే ఆ నులివెచ్చని భావన రసహృదయాల్ని తడితడిగా తాకుతుంది. 'నేనొక ప్రేమ పిపాసిని' అని ఎత్తుకోగానే నిజంగానే మానసాకాశం మీద 'ఇంద్రధనుస్సు' విరుస్తుంది (అదే సినిమా పేరు). శ్రీరస్తు శుభమస్తు అనుకోగానే పెళ్లి పుస్తకం తెరుచుకుంటుంది. ఇక పాటల్లో ఇంగ్లీష్ పదాల ప్రయోగం సరేసరి. ఆయన ముద్ర, కొత్త ఒరవడి 'పడుచుదనపు రైలు బండిపోతున్నది' 'రాయినైనా కాపోతిని' 'ఊహలు గుసగుసలాడే' 'వేదంలా ఘోషించే గోదావరి' వంటి పాటల్లో చిరస్థాయిగా ఉంటాయి. 'నీలీల పాడెదు దేవా' వంటి డబ్బింగ్ పాటలు ఎంత ప్రాచుర్యాన్ని పొందాయో మనందరికీ తెలుసు.

...ఇన్ని ఇన్ని విశేషల వ్యక్తిత్వం కలిగి సాహిత్య గరివృక్షం వంటి ఆరుద్రని ఎన్నుకుంటే 'ఏరిన ముత్యాలు' ఉన్నాయి. జలజలా రాలుతాయి. అయితే 'మానవుడే మహనీయుడు' ఒక్కదాన్ని ఇపుడు స్మరిద్దాం. వర్తమానత, సామాజికత, అభ్యుదయాకాంక్ష, 'మనిషి' మనిషే. తిరుగులేదు వాడికి అదే ప్రబోధం - ఇవాళ ఏ.ఐలు, ఎంఎల్‌లు, రోబోటెక్స్ విస్తరిస్తున్నా కూడా ఎంతటి సంభావ్యత, ప్రాసంగికత ఉన్న సందేశమో తలుచుకుంటే - ఆరుద్ర ఎంత గొప్ప ద్రష్టో అర్థమవుతుంది. ఆరుద్ర అంటే - సంతకం లేకున్నా వాఙ్మయాన్ని తరచి, గెలిచి, తలెత్తి నిలిచిన వ్యాసమూర్తి కంఠ ముందు ప్రత్యక్షమవుతాడు.

(నేడు ఆరుద్ర 99వ జయంతి)

-విహారి

దక్షిణాసియాలో నిశ్శబ్ద ప్రజాస్వామిక ప్రతిఘటన



ఫర్హాన్ హనీఫ్ సిద్దిఖీ అజయ్ గుడవర్తి

ఇటీవలి బంగ్లాదేశ్ పరిణామాలు, అంతకుముందు శ్రీలంక, పాకిస్థాన్‌లో జరిగిన సంఘటనలతో పాటుగా తాజాగా భారతదేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు, దక్షిణాసియాలో నిశ్శబ్ద ప్రజాస్వామిక ప్రతిఘటనను స్పష్టంగా తెలియ జేస్తున్నాయి. వలసపాలన అనంతర ప్రజాస్వామ్య దేశాలలో భిన్నమైన చారిత్రక ప్రక్షేపమార్గాలు ఉంటుండగా,భారతదేశ ప్రస్తుత పరిస్థితిని పాకిస్థాన్‌తో పోల్చడం ద్వారా ఈ ప్రతిఘటనను మనం అర్థం చేసుకుంటాం.

రెండు దేశాలు ఒకే విధమైన వలస వారసత్వాన్ని కలిగి ఉన్నప్పటికీ పాకిస్థాన్, హద్దులు దాటి నిరంకుశత్వం వైపు పయ నించగా భారతదేశంలో సుదీర్ఘ కాలంపాటు ప్రజాస్వామ్యం ఎందుకు కొనసాగిందనే కారణాలపై వలసపాలన అనంతర కాలాల్లోని భారతదేశం, పాకిస్థాన్‌లోని రాజకీయ వ్యవస్థల మధ్య పోలికలు ప్రధానంగా కేంద్రీకరించాయి. అనేకమంది మేధావులు, పాకిస్థాన్‌తో పోల్చితే భారతదేశంలో ప్రజాస్వామ్యానికి దోహదం చేసిన కారణాలను వివరించారు. ఈ కారణాలు భారతదేశంలో ప్రజాపునాది గల రాజకీయ పార్టీ వ్యవస్థకు ఎదురుగా సంస్థాగతంగా బలహీనంగా ఉన్న ముస్లింలీగ్‌ల ఉనికి దగ్గర్నుండి కాంగ్రెస్‌ను స్థాపించిన నిర్దిష్టమైన (మధ్య తరగతి) సామాజిక వర్గాలు, ముస్లింలీగ్‌ల ఆధిపత్యం వరకూ ఉన్నాయి.

అలాంటి వివరణల విలువ స్పష్టంగా ఉంది. అది భారతదేశం, పాకిస్థాన్‌ల రాజకీయ ప్రక్షేపమార్గల గురించి మన అవగాహనను పెంచుతుండగా, సాంప్రదాయమైన పోలిక అదే రీతిలో పాకిస్థాన్‌లోని ప్రజాస్వామిక స్థలాన్ని అవగాహన చేసుకోవడానికి చేసిన ప్రయత్నాలను బలహీనపరిచింది. ఇది, ప్రజాస్వామిక ఆధారాలు ఉన్నప్పటికీ భారతదేశ రాజకీయ వ్యవస్థలోని నిరంకుశ ధోరణి విశ్లేషణను మసక బరిచింది. ఈ నిర్దిష్టమైన తర్కం ద్వారా మనం అవగాహన చేసుకొని, సూచించిన వాటిని వివరించి, సామా జిక శక్తులు ప్రజాస్వామిక స్థలాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నించే భారతదేశం, పాకిస్థాన్‌లు నిశ్శబ్ద ప్రజాస్వామిక ప్రతిఘటనల మధ్య ఉన్నాయని వాదిస్తాము.

క్రియాత్మక ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికల చరిత్ర, అధికారాల విభజన అంగీకార యోగ్యమైన ఆలోచనతో భారతదేశం అసాధారణవాదానికి ప్రతీకగా నిలిచింది. 1975లో విధించబడిన (నియమాల్ని ఉల్లంఘించే) ఎమర్జెన్సీని నిరోధించి, భారతదేశం ఒక బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్య దేశంగా మిగిలిపోయింది. సైనిక పాలనపై పౌర పాలన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు రాజ్యాంగపరమైన దృష్టి, వలసవాద వారసత్వ వ్యతిరేకత భారతదేశం విషయంలో బాగా పని చేసింది. జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో (1957-62) రక్షణ మంత్రిగా పనిచేసిన కృష్ణ మీనన్ సాయుధ బలగాలను బలహీనపర్చడంలో చాలా కీలకమైన పాత్రను పోషించాడు. ఈ విషయాన్ని ఇటీవలి కాలంలో జైరామ్ రమేష్, కృష్ణ మీనన్ జీవిత చరిత్రలో పేర్కొన్నాడు. భారత దేశం ఏనాడూ ఇంతవరకు సైనిక నియంతృత్వ ముప్పును ఎదుర్కోలేదు.

అయితే 2014లో మొదలైన నరేంద్రమోడీ పాలన అన్నిటినీ మార్చేయడం జరిగింది. అవసరానికి మించి నిరంకుశ పాలనా నమూనా దిశలో వేగంగా వెళ్లడంలో భారత దేశం కూడా పోటీపడుతుంది. భారతీయ ప్రజాస్వామిక కసరత్తు అధ్యక్ష తరహా రూపాన్ని తీసుకోవడమే కాకుండా ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం కోసం కూడా ప్రచారం చేయడం బహుశా ఇది మొదటిసారి. భారతీయ జనతా పార్టీ 'కాంగ్రెస్ ముక్త భారత్' అనే ప్రచారాన్ని చేపట్టింది. ప్రస్తుత పాలక ప్రభుత్వం భద్రత, సాయుధ బలగాలకు సంబంధించిన సమస్యల్ని రాజకీయం చేస్తోంది. విద్యార్థులు, యువకులు చేపట్టే ప్రజాస్వామిక నిరసన రాజకీయాలను ఎదుర్కొనేందుకు భారత దేశంలోని యూనివర్సిటీలను మతపరమైన శరణాలయాలుగా, సాయుధ బలగాలకు ప్రతీకలుగా మార్చాలని కోరుతున్నారు.



పాకిస్థాన్‌లో

మరోవైపు పాకిస్థాన్, బ్యూరోక్రసీ (ఉద్యోగస్వామ్యం), మిలిటరీతో రాజకీయ ప్రక్రియను నాశనం చేసి, నిరంకుశత్వం వైపు నడిపించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. ఉన్నత వర్గం స్థానంలో నిరంకుశత్వం బాగా లోతుగా పాతుకుపోయినప్పటికీ 1958 నుండి అన్ని మిలిటరీ నియంతృత్వాలు, మిలిటరీ పాలన పట్ల ప్రజలు పెద్ద ఎత్తున చేసిన నిరసనల ద్వారా వారి మరణాన్ని చూశాయి. ఒక సందర్భంలో ప్రజల నిరసనలతోనే పాకిస్థాన్ మొదటి సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమయ్యాయి. పాకిస్థాన్ తూర్పు భాగంలో మిలిటరీ అణిచివేత, 1971లో ఆ రాజ్య విచ్ఛిన్నం, అంటే మిలిటరీ అనుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా జరిగింది. జనరల్ ముషారఫ్ పాలన ప్రజల్ని, రాజకీయ ఉన్నత వర్గాల వారిని ఒకే విధంగా దూరంలో ఉంచడం వల్ల రాజకీయ వ్యవస్థను అదుపు చేసి, ఆధిపత్యం చెలాయించే ఉద్దేశ్యం మళ్లీ ఒక న్యాయవాదుల ఉద్యమంతో, చట్టబద్ధత కోల్పోయి కుప్పకూలిపోయింది. 2008 నుండి పాకిస్థాన్‌లో నాలుగుసార్వత్రిక ఎన్నికలు జరిగాయి, సాపేక్షంగా చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన జరిగింది. అయితే ఈ పరివర్తనకు వ్యతిరేకంగా మిలిటరీ తీవ్ర ప్రతిఘటనను తెలిపింది. ఈ కాలంలోనే పాకిస్థాన్ రాజకీయాలకు ప్రజాస్వామిక మార్గాన్ని కొనసాగించాలని రాజకీయ ఉన్నత వర్గాలకు చెందిన వారి ఏకాభిప్రాయం కూడా తెలుసు. కానీ గడిచిన రెండు ఎన్నికలు (2018, 2024), రాజకీయ ప్రత్యర్థులను ఎంతకైనా కొనడమేకాక మరీ ముఖ్యంగా వారిని అంతమొందించి, తుడిచిపెట్టడానికి మిలిటరీతో ఏకాభిప్రాయాన్ని కోరుకునే రాజకీయ ఉన్నత వర్గాలకు చెందిన వారి ఆందోళనకర వైఖరిని సూచిస్తున్నాయి.

అయితే రాజకీయ ఉనికికోసం మిలిటరీతో ఎత్తుగడల పొత్తుల్ని చేపట్టిన రాజకీయ ఉన్నత వర్గీయులకు, మిలిటరీకి కూడా ఫలితం చాలా ప్రతికూలంగా వచ్చింది. ప్రజాస్వామ్యానికి అనుకూలంగా పౌరుల లోతైన, విస్తృతమైన వాదనలను, అదే విధంగా ఎవరికి పాలించే హక్కు ఉంది అనే దానిపై రోజురోజుకూ రాజకీయ వర్గాలకు, మిలిటరీకి మధ్య పెరుగుతున్న వైరుధ్యాలను 2008 నుండి పాకిస్థాన్ చూస్తూనే ఉంది. పాకిస్థాన్ తెహ్రీక్-ఈ-ఇన్సాఫ్ (పీటీఐ) ప్రభుత్వం మరియు మిలిటరీ కేవలం పాకిస్థాన్ ముస్లింలీగ్ (ఎన్) ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రదర్శనలు చేపట్టడాన్ని చూసేందుకు 'ఒక పేజీ' మంత్రాన్ని ప్రారంభించాయి. మరీ ముఖ్యంగా మిలిటరీ మాత్రం తన రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ పని చేసింది.

తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత ప్రభుత్వ తొలగింపు కోసం పీటీఐ మిలిటరీని లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా పీఎంఎల్ (ఎన్) చెయ్యాల్సిన పనిని నెత్తికెత్తుకుంది. ఫలితమేమంటే, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం దానికి విరుద్ధంగా పని చేసినప్పటికీ పీటీఐ భారీగా ఓట్లు సంపాదించి, పార్లమెంట్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఎవరైనా తెలుసుకోవాల్సిన విషయమేమంటే, మిలిటరీతో పొత్తు, రాజకీయ ఉన్నత వర్గాలకు అధికారానికి స్వల్పకాలిక మార్గాన్ని ఏర్పరు స్తుంది కానీ రాజకీయ, సామాజిక అవగాహన కలిగిన పౌరులు ఈ కూటమిని, మిలిటరీ రాజకీయ ప్రయోజనాలను ప్రశ్నిస్తారు.

భారతదేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు, బీజేపీ నిరంకుశ రాజకీయాలకు వ్యతిరేకంగా ఒక ప్రజాస్వామిక ప్రతిఘటనను చూశాయి. పాకిస్థాన్‌లో మిలిటరీ-పార్టీ బంధాన్ని ప్రజలు నిరసించి, ఎన్నికల చట్టబద్ధతను ప్రశ్నించారు. భారతదేశంలో 1975లో ఎమర్జెన్సీ లాంటి కొన్ని చారిత్రక సంఘటనలు జరిగిన సమయంలో మధ్యతరగతి వర్గాలు నియంతృత్వం కోసం పరితపించారు. భారతదేశంలోని వైవిధ్యం, దానితోపాటు వచ్చే సామాజిక గందరగోళాన్ని నిర్వహించడానికి నియంతృత్వం చాలా సమర్థవంతంగా పని చేస్తుందని వారు భావించారు. పాకిస్థాన్‌లో మధ్య తరగతి వర్గం కూడా గజిబిజిగా ఉన్న ప్రజాస్వామ్య రాజకీయాలకు వ్యతిరేకంగా మిలిటరీ పాలనకు అనుకూలంగా సాంప్రదాయ రాజకీయ వైఖరిని ప్రదర్శించింది. కానీ రాజకీయాల్లోకి మిలిటరీ ప్రవేశించడాన్ని అక్కడి యువతరం చాలా తీవ్రంగానే విమర్శిస్తుంది.

> 2014లో మొదలైన నరేంద్రమోడీ పాలన అన్నిటినీ మార్చేయడం జరిగింది. అవసరానికి మించి నిరంకుశపాలనా నమూనా దిశలో వేగంగా వెళ్లడంలో భారతదేశం కూడా పోటీపడుతుంది. భారతీయ ప్రజాస్వామిక కసరత్తు అధ్యక్ష తరహా రూపాన్ని తీసుకోవడమే కాకుండా ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం కోసం కూడా ప్రచారం చేయడం బహుశా ఇది మొదటిసారి. భారతీయ జనతా పార్టీ 'కాంగ్రెస్ ముక్త భారత్' అనే ప్రచారాన్ని చేపట్టింది. ప్రస్తుత పాలక ప్రభుత్వం భద్రత, సాయుధ బలగాలకు సంబంధించిన సమస్యల్ని రాజకీయం చేస్తోంది. విద్యార్థులు, యువకులు చేపట్టే ప్రజాస్వామిక నిరసన రాజకీయాలను ఎదుర్కొనేందుకు భారత దేశంలోని యూనివర్సిటీలను మతపరమైన శరణాలయాలుగా, సాయుధ బలగాలకు ప్రతీకలుగా మార్చాలని కోరుతున్నారు.

దృష్టి కోణంలో

ప్రజాస్వామ్యాలు తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నందు వల్ల ప్రజాస్వామిక ప్రతిఘటనను ప్రదర్శించడానికి డిజిటలైజ్డ్ స్థలాల్ని ఉపయోగించడంతోపాటు పౌరులు కొత్త విధానాల్ని కనుగొంటున్నారు. వారు భారతదేశంలో స్థిరమైన రాజకీయ మార్పుకు దారితీసే విధంగా ఎన్నికల ఫలితాల ద్వారా తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు. పాకిస్థాన్‌లో ఇది ఎలాంటి రూపం తీసుకుంటుందో చూడాలి.

("ద హిందూ" సౌజన్యంతో)

(ఫర్హాన్ హనీఫ్ సిద్దిఖీ, ఇస్లామాబాద్ (పాకిస్థాన్)లోని ఖాయిద్ ఈ ఆజమ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్)

(అజయ్ గుడవర్తి జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

ప్రపంచ యుద్ధాలు - గుణపాఠాలు



డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రపంచ దేశాలు 'అల్లీస్ (ఫ్రాన్స్, యుకె, యుఎస్, యుఎస్ఎస్ఆర్, చైనా, పోలాండ్)', 'ఆక్సిస్ (జర్మనీ, జపాన్, ఇటలీ)' అనబడే రెండు జట్లుగా ప్రపంచ ముఖ్య దేశాలు విడిపోయి 1939 నుంచి 1945 వరకు జరిగిన భీకర రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొనడం ప్రపంచం మొత్తానికి తెలుసు. ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాలకు చెందిన 100 మిలియన్ల జనాభా పాల్గొనడం, 85 మిలియన్ల సైనిక/సామాన్య ప్రజల అపార ప్రాణ నష్టం, తొలి అణుబాంబుల విధ్వంసకర (హిరోషిమా, నాగసాకి) భయానక అనుభవాలు, యుద్ధ అనంతర కరువులు, వ్యాధుల వ్యాప్తి పీడలు, ఆస్తి విధ్వంసాలు, మారణహోమాలు, నరమేధాలు, అపార ఆర్థిక కుదుపులతో ప్రపంచ చరిత్రలోనే అత్యంత చేదు అనుభవాలను చవిచూశాయి. 'ఆక్సిస్' వర్గపు జర్మనీ, జపాన్ తదితర దేశాలు అపార ఆస్తి ప్రాణ నష్టాలను నమోదు చేసుకోవడం, కనీసం 12 మిలియన్ల ప్రాణ నష్టం జరగడం అత్యంత బాధాకరం. విజేతలైన 'అల్లీస్' వర్గంలో కూడా దాదాపు 61 మిలియన్ల ప్రాణ నష్టం జరిగిందని తెలుస్తున్నది. ఒక్క సోవియట్ యూనియన్లోనే 27 మిలియన్లు, జర్మనీ 5.3 మిలియన్లు, చైనా 7.5 మిలియన్ల ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. వరల్డ్ వార్-2లో సహితం దాదాపు 87,000 మంది సైనికులు, లక్షకు పైగా సామాన్య జనం ప్రాణత్యాగం చేశారు.

రెండో ప్రపంచ యుద్ధం..ప్రజలపై ప్రభావం

01 సెప్టెంబర్ 1939న హిట్లర్ నాజీ జర్మనీ సేనలు పోలాండ్‌పై దండయాత్ర చేయడంతో రెండో ప్రపంచ యుద్ధానికి బీజాలు పడ్డాయి. ఈ దాడిని ఖండించిన యుకె, ఫ్రాన్స్ దేశాలు 03 సెప్టెంబర్‌న జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో భీకర ప్రపంచ యుద్ధం విధ్వంసక జడలు విప్పడం, ప్రపంచ దేశాలు రెండు గ్రూపులుగా విడిపోవడంతో యుద్ధ తీవ్రత మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేసింది. హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో జర్మనీ దురాక్రమణ చేసిన భూమిని వదిలేయడం, 08 మే 1945న బేషరతుగా జర్మనీ ఓటమిని అంగీకరించడం జరిగింది. ఓటమిని అంగీకరిం చని జపాన్‌లోని హిరోషిమా 06 ఆగష్టు 1945), నాగసాకి (09 ఆగష్టు 1945) నగరాలపై రెండు అణు బాంబులు వేయడంతో జపాన్ ఓటమిని అంగీకరించడం(15 ఆగష్టు)తో రెండో ప్రపంచ యుద్ధం 02 సెప్టెంబర్ 1945న ముగిసినట్లు ప్రకటన వెలువడింది. ప్రపంచ యుద్ధం-2 నేర్పిన గుణపాఠాన్ని గమనించిన ఐరాస సత్వరమే చొరవ తీసుకుంది. ఇలాంటి యుద్ధాలు మానవాళికి శాపాలుగా మారుతాయని అంగీకరించి, ప్రపంచ యుద్ధాలను నిరోధించడంలో భాగంగా నాటి అగ్రరాజ్యాలైన యుఎస్, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనా సభ్యుల శాశ్వత సభ్యత్వంతో కూడిన 'ఐరాస భద్రతా మండలి' ఏర్పడింది. అనంతర అర్థ శతాబ్దకాలం పాటు అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరిగిన విషయం కూడా విదితమే.

మూడో ప్రపంచ యుద్ధం రానుందా?

ఓ వైపు 24 ఫిబ్రవరి 2022 నుంచి ఉక్రెయిన్ - రష్యా యుద్ధం, మరో వైపు 07 అక్టోబర్ 2023 నుంచి ఇజ్రాయిల్‌తో పాలస్తీనా యుద్ధంతో పాటు లెబనాన్/ఇరాన్‌లు కూడా ఇజ్రాయిల్‌పై దాడులకు ఉపక్రమించడం తీవ్ర రూపం దాల్చుతూ నెలలు, సంవత్సరాలు దాటుతూ మరో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్నట్లు కనిపిస్తున్నది. గతంలో జరిగిన ఇలాంటి రక్తపాత యుద్ధాలతో పాటు నేటి యుద్ధాలు కూడా ప్రపంచ మానవాళికి అద్వితీయ గుణపాఠాలను నేర్పుతున్నాయి. యుద్ధాలు ఎవరు గెలిచినా మారణహోమం, మానవ వనరుల విధ్వంసం తప్పనిసరి అవుతున్నది. రెండు ప్రపంచ యుద్ధాలు పరిచయం చేసిన లక్షలాది మరణాల నుంచి మనందరిలో ఆత్మ విమర్శలకు దారులు తెరవాలి. శతాబ్దం దాటిన ప్రపంచ యుద్ధం-1, 75 ఏండ్ల దాటిన 2వ ప్రపంచ యుద్ధ క్షేత్రాల్లో కోట్ల ప్రాణాలు గాల్లో కలవడం, అపార ఆస్తినష్టం సంభవించడం మనకు హెచ్చరిక కావాలి. 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే అత్యాధునిక ఆయుధాలు, అణుబాంబు విధ్వంసాలతో భూమి క్షణాల్లో బూడిద కావడం ఖాయమని తెలుసు కోవాలి. ఓడిన వారు సర్వస్వాన్ని, గెలిచిన వారు భవిష్యత్తు తరాలను కోల్పోతారు. అమెరికా-ఉత్తర కొరియా, ఇం డియా-పాక్, చైనా-తైవాన్‌ల మధ్య అనాదిగా ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొంది. అయితే వీటన్నింటికి ఆజ్యం పోసేది మాత్రం అమెరికా అన్న సంగతి మన గమనంలో ఉండాలి. ఒకవేళ మూడో ప్రపంచ యుద్ధమే జరిగితే శక్తివంతమైన క్షిపణులు (మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్), అణ్వాయుధాల అమ్ముల పొదలు భూగోళం దద్దరిల్లేలా గర్జనలు చేసి మానవాళికి ఎంతో నష్టం చేసే ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పటికే 67 దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా ద్వారా తెలుస్తోంది.దీన్ని అరికట్టే దిశగా ప్రపంచ దేశాలు పూనుకోవాలి. పరస్పరం చర్చల ద్వారా అంగీకరానికి రావాలి. ప్రజల్ని కాపాడుకోవాలి.



రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

నేడు ఏ రెండు అతి చిన్న దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైనా, మరో ప్రపంచ యుద్ధానికి కారణం కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమై నేటికీ కొనసాగుతున్నది. గత 19 నెలలుగా అపార నష్టాలకు కారణమవుతున్నది. ఈ యుద్ధంలో ఇరుపక్షాలకు చెందిన ఐదు లక్షల మంది మరణించడం లేదా గాయపడినట్టు ప్రపంచ మీడియా ద్వారా తెలుస్తున్నది. ఇప్పటికేఉక్రెయిన్‌కు వెన్నుదన్నుగా ఉంటున్న అమెరికా రష్యాను దెబ్బతీసేందుకు నాటోను ప్రవేశపెట్టడం వ్యూహాత్మకంలో ఓ భాగమే. అయితే అమెరికా సహకారంతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌కు ఇది అపారష్టం కలగజేస్తున్నది. ఉక్రెయిన్, రష్యాల మధ్య శాంతి చర్చలకు చైనా సహకరిస్తున్నది. కానీ ఇది కూడా సహించని అమెరికా ఇరు దేశాలపైనా తన వాణిజ్య ఆంక్షలతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచంలో నెంబర్‌వన్ స్థానానికి దూసుకెళ్తున్న చైనాను ఎలాగైనా అణగదొక్కాలనే ప్రయత్నం అమెరికా చేస్తోంది. ఇప్పటికే తమ దేశంలో తయారు చేసే ఆయుధ, యుద్ధ సామాగ్రిని ఇతర దేశాలకు అందించడం, సంఘీభావాన్ని వ్యక్తం చేయడం, తమకు లంగని దేశాలపై యుద్ధం ప్రకటించడం అమెరికా కుతంత్రాలను బట్టబయలు చేస్తోంది.

పాలస్తీనా-ఇజ్రాయిల్ యుద్ధం

పాలస్తీనా దేశంలోకి వలసెళ్లిన యూదులు అక్కడి అరబ్బులను తరిమికొట్టి దేశాన్ని ఆక్రమించిన తీరు జగమెరిగిన సత్యం. ఇజ్రాయిల్‌ను కూడా వెనుకనుండి నడిపిస్తున్నది అమెరికానే. అయితే ఈ యుద్ధంలో గాజాపై జరిగిన బాంబులు, రాకెట్ల వర్షం ఎంతోమంది పసిపిల్లలతో సహా దాదాపు నలభై వేల మందికిపైగా ఇప్పటివరకు హతమార్చింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ రక్తహింస ప్రపంచ చరిత్రలోనే ఒక దారుణ మారణహోమం. దీనికి యథేచ్ఛగా సహకరిస్తున్న అమెరికా కూడా ప్రపంచ న్యాయస్థానంలో ముద్దాయే. పాలస్తీనా పౌరులను రక్షించడం కోసం ఏర్పడిన హమాస్ సంస్థను నిర్మూలించే పేరుతో కొనసాగుతున్న ఈ యుద్ధ బీభత్స లక్ష్యం పాలస్తీనాను పూర్తిగా ఆక్రమించడం.దాన్ని తిప్పికొడుతున్న పాలస్తీనా ప్రజల ధైర్య సాహసాలు అభినందించదగినవే. అయితే అన్ని దేశాల్లో యుద్ధాలకు కారణమవుతున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని ముందు బద్దలు కొట్టాలి. అది శాంతియుత ఉద్యమాల ద్వారా మాత్రమే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తెరగాలి.

యుద్ధం ప్రమాదకరమని, యుద్ధాలతో సమాధానాలు దొరకవని, శాంతియుత వాతావరణంలో చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని నమ్మితేనే అది సత్ఫలితాల నిస్తుంది. ఒకవేళ యుద్ధానికే కాలుదువ్వితే ఇరుపక్షాల వైపు ప్రపంచ దేశాలు చేరి మరో ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొనడం, మానవాళి/సకల ప్రాణి కోటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. బాధ్యత గల ప్రపంచ దేశాలు శాంతి పావురాలను ఎగురవేస్తూ, సర్వమానవాళి సంక్షేమ దిశగా అడుగులు వేయాలి. అమెరికా ఏకఛత్రాధిపత్యాన్ని, దేశాలపై పెత్తనాన్ని ఐక్యరాజ్య సమితి కట్టడి చేయాలి.లేదంటే సామ్రాజ్యవాద అరాచకం మరింత మితిమీరి ప్రపంచ దేశాలపై ప్రభావం చూపే అవకాశమున్నది.

(01 సెప్టెంబర్ "ప్రపంచ యుద్ధం-2 ప్రారంభ దినం", 02 సెప్టెంబర్ 'ప్రపంచ యుద్ధం-2 ముగిసిన దినం')

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 31-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 243 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50

సింగరేణిలో 2364 మంది బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ

వారిలో 243 మంది మహిళలు : సీఎండీ ఎన్ బలరామ్

17లో





పారాలో పతక మోత

అవని లేఖర పసిడి గురి

మనీశ్ నర్వాల్‌కు సిల్వర్

వివరాలు 18లో

హైడ్రాను ఆహ్వానిస్తున్నాం

భావితరాల కోసం చెరువులు, నాలాల పరిరక్షణ అవసరమే

ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇండ్లు కూల్చొద్దు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

వివరాలు 8లో..



అసమానతలు లేని రాజ్యం కోసం పోరాడాలి

ప్రభుత్వాలు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

ఎక్కడ ప్రభుత్వ భూములున్నా రక్షించి పేదలకు పంచాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

పిలాయిపల్లిలో కళ్లెం వీరారెడ్డి స్మారక భవనం ప్రారంభం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కమ్యూనిస్టు కార్యాలయాలు రైతుల, వ్యవసాయ కూలీల, కార్మికుల, పేదల బతుకుల మార్పు కోసం, వారి హక్కుల కోసం పోరాడే కేంద్రాలుగా పనిచేస్తాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక అసమానతలు, దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయన్నారు. అసమానతలు లేని రాజ్యం కోసం మనమందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం ...17లో

ఉమ్మడి నల్లగొండ సస్యశ్యామలమే నా ధ్యేయం

నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్



భవిష్యత్‌లో ఉత్తమ్ సీఎం : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడమనే తన ధ్యేయమని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరిలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నీటి వనరులు, సాగునీటి లభ్యత, నీటిపారుదల శాఖపై ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ప్రాజెక్టులు, చిన్ననీటి కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చించారు. ప్రాజెక్టులన్నింటికీ నిధులు కేటాయించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటూ సంబోధించారు. ముఖ్యమంత్రి అనే పదాన్ని వాడుతూ.. కాబోయే ముఖ్యమంత్రి అంటూ ...17లో

పర్యాటకంలో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయంచేస్తాం సీఎం రేవంత్‌రెడ్డి హామీ

వివరాలు 9లో

ఆ మేరకు నూతన విధానాలు | హైదరాబాద్‌లో మరో జూ పార్క్

అనంతగిరిలో నేచర్ వెల్‌నెస్ సెంటర్

ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల్లో హెల్త్ హబ్

టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట ఆలయ బోర్డు

రామప్పగుడి ఆకృతిలో కీసరగుట్ట పునర్ నిర్మాణం

హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి : 'స్పీడ్'పై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్

వివరాలు 8లో



స్పీడ్‌పై సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

న్యాయవ్యవస్థపై అత్యంత విశ్వాసం

నా వ్యాఖ్యలను కొంత మంది వక్రీకరించారు : సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్ 17లో

మరో బుల్డోజర్‌రాజ్ కానీయొద్దు

పేదల ఇండ్లను కూల్చటమే మీ న్యాయమా..?

ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు కేటీఆర్ సూటి ప్రశ్న



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణను మరో బుల్డోజర్‌రాజ్ కానీయొద్దని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్... కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఆ మేరకు ఇక్కడి రేవంత్ ప్రభుత్వానికి సూచించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు న్యాయాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ పేదలకు గూడు లేకుండా చేస్తోందని వాపోయారు. 'ఒకరి ఇంటిని కూల్చివేసి వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చటం అమానవీయం, అన్యాయమంటూ గతంలో మీరే వ్యాఖ్యానించారు. ఇప్పుడు తెలంగాణలో అదే జరుగుతోంది. దీనికి మీ సమాధానమేంటి?' అని ఖర్గేను ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లోని 75 మంది పేదల ఇండ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేసిన సంఘటనను కేటీఆర్ ట్విట్టర్ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి చర్యలను ఆపాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలంటూ విజ్ఞప్తి చేశారు.

జీడీపీ మందగమనమే

జూన్ త్రైమాసికంలో 6.7 శాతమే

- 15 నెలల కనిష్టానికి పతనం
- వ్యవసాయం డీలా : ఎన్ఎస్ఓ



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మందగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి 6.7 శాతానికి పడిపోయింది. దీంతో 15 నెలల కనిష్టానికి క్షీణించిందని శుక్రవారం స్వయంగా కేంద్ర ప్రభుత్వ గణంకాల మంత్రిత్వ శాఖనే వెల్లడించింది. 2022-23 ఇదే త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇంతక్రితం 2023 మార్చి త్రైమాసికంలో అత్యల్పంగా 6.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఆ తర్వాత ఎక్కువగా పడిపోవడం ఇదే తొలిసారి. ఆర్‌బీఐ అంచనాలకు మించి జీడీపీ పతనం కావడం ఆర్థిక వ్యవస్థ పట్ల ఆందోళన ...17లో

కీలక రంగాల పడక

దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన ఎనిమిది కీలక రంగాలు డిమాండ్ లేక పడకేశాయి. ప్రస్తుత ఏడాది జులైలో కీలక రంగాల వృద్ధి 6.1 శాతానికి పరిమితమయ్యింది. 2023 ఇదే మాసంలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు 8.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో ఈ రంగాలు 6.1 శాతం మాత్రమే పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 6.6 శాతం వృద్ధిని కనబర్చాయి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఈ రంగాలు ఏకంగా 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత గల రంగాల వృద్ధి పడిపోవడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనుంది.



రాంనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

అక్రమ నిర్మాణాలను కూల్చిన జీహెచ్ఎంసీ అధికారులు

పోలీసు బందోబస్తు

స్థానికుల్లో ఆనందం

వివరాలు 17లో

ఆధారాలు చూశాకే కూల్చివేత చర్యలు

హైడ్రాకు హైకోర్టు ఆదేశం



నైట్ షిఫ్టా..వామ్మో..

వైద్యుల్లో అభద్రతా భావం



45 శాతం మంది డాక్టర్లది ఇదే పరిస్థితి

ప్రభుత్వాస్పత్రుల్లో భద్రతా చర్యలు అధ్వాన్నం

ఐఎంఏ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో రాత్రి షిఫ్టుల్లో పని చేసే వైద్యులు, వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దాదాపు మూడో వంతు మంది వైద్యులు అభద్రతా భావంలో ఉన్నారు. తమకు డ్యూటీ రూమ్‌లు లేవని 45 శాతం మంది వైద్యులు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జరిపిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.కోల్‌కతాలోని ఆర్జీకార్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య ఘటన తర్వాత దేశవ్యాప్తంగా వైద్యులు నిరసనలు చేస్తూ విధులు బహిష్కరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఐఎంఏ సర్వే వచ్చింది. ఐఎంఏ కేరళ విభాగం ఈ సర్వేను నిర్వహించింది. ఇందులో భాగంగా 3,885 మంది వైద్యుల నుంచి స్పందనలను తీసుకున్నారు. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రుల్లో ఈ సర్వే నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 80 శాతం మంది జూనియర్ డాక్టర్లే. వీరిలో అధికం నైట్ డ్యూటీల్లో ఉండేవారే.ఈ సర్వే ప్రకారం.. 24.1 శాతం మంది డాక్టర్లు అభద్రతగా ఉన్నామని చెప్పారు. మరో 11.4 శాతం మంది 'చాలా వరకు సురక్షితంగా' లేమని అన్నారు. అయితే, ఈ అభద్రత భావన మహిళా వైద్యుల్లో ఎక్కువగా ఉన్నది. 36.7 శాతం మంది అభద్రత భావనలో ఉన్నామనీ, 32.5 శాతం మంది చాలా అభద్రత భావనలో ఉన్నామని చెప్పారు. నైట్ షిఫ్టుల్లో డ్యూటీ రూమ్‌లు లేవని 45 శాతం మంది తెలిపారు. డ్యూటీ రూమ్‌లు లేకపోవటంతో వైద్యులు ప్రత్యామ్నాయాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతి ఒక్క ఆరోగ్య సంరక్షణ సంస్థ డాక్టర్లు, వైద్య సిబ్బందికి సురక్షితమైన, సౌకర్యవంతమైన పని బాధ్యతను అందించే బాధ్యతను తీసుకోవాలని కేరళ ఐఎంఏ రీసెర్చ్ సెల్ చైర్మెన్, నివేదిక ప్రధాన రచయిత డాక్టర్ రాజీవ్ జయదేవన్ సూచించారు.ఇక ప్రభుత్వాస్పత్రుల్లో పని చేసే వైద్యులు, సిబ్బంది ఎక్కువ స్థాయిలో అభద్రతను కలిగి ఉన్నట్టు ...17లో

బీజేపీకి జేడీయూ షాక్

కులగణన నిర్వహించాల్సిందేనంటూ పట్టు

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో ప్రతిపక్షానికి మద్దతు

వివరాలు 9లో..

ఓపీఎస్‌ను అమలు చేయాల్సిందే

ఎన్‌పీఎస్, యూపీఎస్ రెండింటితో ఉద్యోగులకు ఒరిగేదేమీ లేదు : సెంట్రల్ సెక్రెటేరియట్ ఉద్యోగుల సంఘం స్పష్టం

వివరాలు 6లో..

శిఖం..ఖతం

రాష్ట్రవ్యాప్తంగా 31వేల ఎకరాల చెరువు శిఖాలు కబ్జా



నీటి పారుదలశాఖ సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో చెరువుల భూములు పెద్ద ఎత్తున కబ్జాకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 31వేల ఎకరాల పట్టా భూమి.. చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ప్రాథమిక అంచనా. రెవిన్యూ, నీటిపారుదల శాఖలు సంయుక్త సర్వేలు నిర్వహిస్తే ఇంకా పెద్ద ఎత్తున ఆక్రమణలు బయటకు వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' ఆపరేషన్ మొదలయ్యాక చెరువు శిఖాలు, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. కబ్జా చెర నుంచి చెరువులు బయటపడాలంటే హైడ్రా తరహా కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలనే డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తోంది.



ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సంయుక్త సర్వేతో ఫలితాలు

విచ్చలవిడి ఆక్రమణలు..అడ్డగోలు ఎన్‌వోసీలు

ఆక్రమణలపై నీటిపారుదలశాఖ రిపోర్టుల్లో కొరవడిన స్పష్టత

ఖమ్మంలోని కొన్ని చెరువుల్లో కబ్జాలున్నా.. లేనట్లు రిపోర్టు

సర్వే చేయాల్సిన రెవెన్యూ అధికారుల్లో నిర్లిప్తత

ధరణి నిషేధిత జాబితాలో కానరాని ఆక్రమిత భూములు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్‌లో హైడ్రా కదలికలు తీవ్రరూపం దాల్చిన నాటి నుంచి జిల్లాల్లో.. ముఖ్యంగా జిల్లా కేంద్రాల్లో చెరువుల ఆక్రమణలపై చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ కూడా ఎప్పటికప్పుడు నివేదికలను పై అధికారులకు పంపుతోంది. కానీ ఆ నివేదికల్లో ఆక్రమణలు అంతంతమాత్రంగానే పేర్కొంటోంది. ఏ చెరువుకు ఏ సర్వే నంబర్లలో ఎంతెంత భూమి ఉంది.. వాటి వాస్తవ విస్తీర్ణం ఎంత? అనే అంశాన్ని ఇరిగేషన్ అధికారులు వెల్లడిస్తున్నా...అవి ఎంతమేరకు ఆక్రమణలకు గురయ్యాయని ప్రశ్నిస్తే సరైన సమాధానం ఉండటం లేదు. దాన్ని నిర్ధారణ చేయాల్సింది రెవెన్యూ అధికారులని దాటవేస్తున్నారు. ఉదాహరణకు ఖమ్మం ఇరిగేషన్ డివిజన్ నంబర్ -2 పరిధిలో 14 చెరువులు ఉండగా వీటిలో మూడు చెరువుల్లోనే ఆక్రమణలున్నాయని పేర్కొనడం ఆశ్చర్యం గొల్పుతోంది. వీటిలో లకారం చెరువును ప్రభుత్వమే ట్యాంక్‌బండ్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసిందని నివేదికలో ఉంది. మొత్తం 326.66 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు ఆయకట్టు 126 ఎకరాలని పేర్కొంది. పట్టణీకరణ ప్రభావంతో దీని ఆయకట్టు ఇండ్లు, ఇండ్లస్థలాలుగా మార్పిడి చెందిందని పేర్కొంది. కానీ బడాబాబులు ఈ చెరువు భూములను వందల ఎకరాల్లో ఆక్రమించిన విషయాన్ని మాత్రం స్పష్టం చేయలేదు. ఖానాపురం ఊరచెరువు సర్వేనంబర్ 13కు ఆనుకొని ప్రయివేటు పట్టా భూములున్నాయి. బల్లేపల్లి రెవెన్యూ సర్వే నెం.202 ఊరచెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న భూమికి నీటి పారుదల శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కన్వర్షన్, భవన నిర్మాణ అనుమతులు జారీ అయ్యాయి. వెలుగుమట్ల రెవెన్యూలోని పెద్దచెరువు సర్వే నెం.565లో ఓ రెండు ఎకరాల భూమిని ఓ జర్నలిస్టు ఆక్రమించారు. ఆ స్థలంలో బోరు కూడా వేశారు. వెలుగుమట్ల రెవెన్యూలో భద్రాచలానికి చెందిన ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మరో ...17లో

తాళం వేసిన ఇంటికి కన్నం

- 20 తులాల బంగారం, పది తులాల వెండి అపహరణ
- వికారాబాద్ జిల్లాలో భారీ చోరీ



నవతెలంగాణ-పెద్దేముల్

తాళం వేసిన ఇంటికి దొంగలు కన్నం వేసిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం రుద్రారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు 20 తులాల బంగారం, 10తులాల వెండిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఇంటి యజమాని దైవదర్శనానికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 28న ఉదయం యాదగిరిగుట్టకి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటం గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటి ప్రధాన ద్వారం చిలుకుని తొలగించేందుకు ప్రయత్నించగా.. సాధ్యం కాకపోవడంతో తాళాన్ని విరగొట్టారు. అనంతరం లోపలి నుంచి తలుపు పెట్టుకున్నారు. ఇంటి పై అంతస్తులో ఉండే గదిలోకి వెళ్లి బీరువా పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగలించారు. గురువారం రాత్రి 12 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన గోపాల్ రెడ్డి దంపతులు ప్రధాన ద్వారానికి తాళం లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. తలుపు తెరిచేందుకు ప్రయత్నం చేసినా తలుపు రాలేదు. దాంతో వారి కారు డ్రైవర్ నరసింహులును మెట్లపై నుంచి వెళ్లి చూడమని చెప్పడంతో అతడు పైకి వెళ్లి చూడగా తలుపులు తెరిచి పెట్టి ఉన్నాయి. దాంతో ఇది దొంగల పనేనని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ గిరి పోలీస్ సిబ్బందితో అదే రాత్రి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. ఉదయం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సీఐ అశోక్‌కుమార్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి విచారణ జరిపారు. బాధితుల నుంచి వివరాలను సేకరించారు. సుమారు 20 తులాల బంగారం, 10 తులాల వెండి చోరీ జరిగినట్టు గోపాల్‌రెడ్డి దంపతులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్ఐ తెలిపారు.



సమాజహితం కోసం పని చేసిన మహోన్నత వ్యక్తి

హనుమంతరావు శత జయంతి వేడుకల్లో వక్తలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి సీనియర్ జర్నలిస్టు వి. హనుమంతరావు అని వక్తలు కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో వయోధిక పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో హనుమంతరావు శత జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, వీక్షణం ఎడిటర్ కే. వేణుగోపాల్ హాజరయ్యారు. పత్రికా రంగం స్వర్ణ యుగంగా వెలుగొందటానికి హనుమంతరావు అలాంటి జర్నలిస్టులే కారణమన్నారు. ప్రజల పక్షాన అద్భుతమైన కథనాలు రాస్తూ పాలకులను ఆలోచించేలా చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆర్థిక విశ్లేషణలతో కూడిన కథనాలు తెలుగు పత్రికా రంగంలో ఆయన నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. ప్రతి ఏటా ప్రభుత్వాలు శాసనసభలో ప్రవేశ పెట్టే ఆర్థిక బడ్జెట్‌ను సాధారణ పాత్రికేయుడిగా కాకుండా ఆయన లోతుల్లోకి వెళ్లి విశ్లేషించి కథనాలు రాసే వారని గుర్తు చేశారు. 'బడ్జెట్‌లో ప్రభుత్వం ఏ ఏయే శాఖకు ఎంత నిధులు కేటాయించింది. ఏడాది చివరి నాటికి ఎంత ఖర్చు చేసింది' అనే గణాంకాలను సంపూర్ణంగా విశ్లేషించి కథనాలు రాయడంలో ఆయనకు ఆయనే దిట్ట అని తెలిపారు. ప్రస్తుతం పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న ఎంతో మందికి హనుమంతరావు ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు. వయోధిక పాత్రికే సంఘం అధ్యక్షులు దాసు కేశవరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణరావు, సతీష్‌బాబు తదితరులు హనుమంతరావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

మిగిలిన భాషాపండితులకు పదోన్నతులివ్వాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఆర్‌యూపీపీటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మిగిలిపోయిన భాషాపండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి భాషాపండితులకు పదోన్నతులను కల్పించాలని ఆర్‌యూపీపీటీఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్ నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని పది వేల మంది భాషాపండితులు, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులను కల్పించారని తెలిపారు. మిగిలిపోయిన సుమారు 800 మంది భాషాపండితులు, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి వాటిలో అర్హులైన భాషాపండితులు, పీఈటీలకు పదోన్నతులను కల్పించాలని కోరారు. ఆర్‌యూపీపీటీఎస్ ముద్రించిన భాషాపండితుల విజయం పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

1న పెన్షన్ విద్రోహ దినం : సీపీఎస్‌టీఈఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల ఒకటిన పెన్షన్ విద్రోహ దినం పాటించాలని సీపీఎస్‌టీఈఏ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని 2004, సెప్టెంబర్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారని తెలిపారు. ఆ రోజు నుంచి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మానసిక ప్రశాంతత లేదని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరారు. ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని సూచించారు. జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

ఆ పిల్లలను బడికి పంపొద్దు

- డాక్టర్ శివరంజని సంతోష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైరల్ ఫీవంతో బాధ పడుతున్న పిల్లలను బడికి పంపొద్దని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ డాక్టర్ శివరంజని సంతోష్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పిల్లల్లో వైరల్ ఫీవర్లు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. చాలా మట్టుకు ఆస్పత్రిలో కూడా చేరుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితిలో చికిత్స తీసుకుంటున్న పిల్లలను చాలా మంది తల్లిదండ్రులు పాఠశాలకు పంపిస్తున్నారని తెలిపారు. దీంతో ఇతర పిల్లలకు ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదముందని హెచ్చరించారు. వైరల్ ఫీవర్లు ఉన్న సమయంలో ఇంటి వద్దనే చికిత్స అందించడం ద్వారా ఇతరులకు ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉంటుందని సూచించారు.

ఓపీఎస్‌ను అమలు చేయాల్సిందే

ఎన్‌పీఎస్, యూపీఎస్ రెండింటితో ఉద్యోగులకు ఒరిగేదేమీ లేదు

- ఓపీఎస్ ఉద్యోగుల హక్కు.. దాని కోసం పోరాటం కొనసాగుతోంది
- సెంట్రల్ సెక్రెటేరియట్ ఉద్యోగుల సంఘం స్పష్టం
- ఓపీఎస్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని ఆపం : మంజీత్ సింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్), ఇటీవల కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) రెండింటితో ఉద్యోగుల ప్రయోజనాలకు ఒరిగేదేమీ లేదని సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ (సీఎస్ఎస్) అధికారుల సంఘం స్పష్టం చేసింది. పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)ను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేసింది. అదొక్కటే మార్గమని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం ప్రకటన విడుదల చేసింది. పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) ఉద్యోగుల హక్కు అని, దాని కోసం పోరాడుతూనే ఉంటామని సీఎస్ఎస్ ఫోరం తెలిపింది.

సీఎస్ఎస్ ఫోరం ఏకైక డిమాండ్ ఓపీఎస్ అని, తాము తమ చివరి శ్వాస వరకు ఓపీఎస్ కోసం పోరాడుతామని స్పష్టం చేసింది. ఓపీఎస్ ఉద్యోగుల హక్కు అని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్, యూపీఎస్ రెండూ మంచివి కావని, ఎన్‌పీఎస్‌లో పెన్షన్ హామీ నిబంధన లేదని, యూపీఎస్ 30 నుంచి 35 ఏండ్ల వరకు సర్వీస్ చేసిన తరువాత కూడా ఎటువంటి సహేతుకమైన కార్పస్ నిబంధన లేదని తెలిపింది. సీఎస్ఎస్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అశుతోష్ మిశ్రా మాట్లాడుతూ ఓపీఎస్‌కు ఎన్‌పీఎస్, యూపీఎస్ సరితూగవని అన్నారు. ఓపీఎస్‌ను పునరుద్ధరించాల్సిందేనని డిమాండ్ చేశారు.

ఓపీఎస్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని ఆపం :మంజీత్ సింగ్

ఆలిండియా ఎన్‌పీఎస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మంజీత్ సింగ్ పటేల్ మాట్లాడుతూ ఓపీఎస్‌ల వల్ల అనేక ప్రయోజనాలు యూపీఎస్, ఎన్‌పీఎస్‌లకు లేవని అన్నారు. ఓపీఎస్ కింద, ఉద్యోగులు తమ చివరిగా డ్రా చేసిన బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్‌లో 50 శాతం పెన్షన్‌గా పొందారని ఆయన అన్నారు. "ఓపీఎస్‌ని తిరిగి తీసుకురావాలని లేదా దాని నిబంధనలను పూర్తిగా యూపీఎస్, ఎన్‌పీఎస్ లేదా ఏదైనా ఇతర పథకంలో చేర్చాలి. అప్పటి వరకు మేము మా ఉద్యమాన్ని ఆపము" అని స్పష్టం చేశారు. నేషనల్ మిషన్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ భారత్ పేరుతో దేశవ్యాప్త ఉద్యమాన్ని నడుపుతున్నారు.

2003 డిసెంబర్ 22 నాటి ఎన్‌డీఏ ప్రభుత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎన్‌పీఎస్ ప్రవేశపెట్టారు.

2004 జనవరి 1 నుంచి (సాయుధ బలగాలు మినహా) కేంద్ర ప్రభుత్వ సర్వీసులో కొత్తగా రిక్రూట్ అయ్యే వారందరికీ ఎన్‌పిఎస్ తప్పనిసరి చేసినట్లు 2024 ఆగస్ట్ 7న లోక్‌సభలో కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. కోర్టు తీర్పులను అనుసరించి, పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ 2023 మార్చి 3న ఆదేశాలు జారీ చేసింది. ఎన్‌పీఎస్ నోటిఫికేషన్‌కి ముందు అంటే డిసెంబర్ 22న రిక్రూట్‌మెంట్/ అపాయింట్‌మెంటైన వారికి ఎన్‌పీఎస్‌లో వన్ టైమ్ ఆప్షన్ ఇచ్చింది. అయితే ఈ ఎన్‌పీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగులు రెండు దశాబ్దాలుగా ఉద్యమాలను కొనసాగిస్తోన్నారు. అయితే ఇటీవలి కేంద్ర మంత్రి వర్గం ఎన్‌పీఎస్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపీఎస్)ను ప్రకటించింది. అయితే దీన్ని కూడా ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. తమకు ఓపీఎస్‌నే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆగస్ట్ పెన్షన్ ఆలస్యం

- రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆగ్రహం

రిటైర్డ్ సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు ఆగస్ట్ నెలలో పెన్షన్లు ఆలస్యంగా అందాయి. వాస్తవానికి వారికి ప్రతి నెలా 26న పెన్షన్లు అందుతాయి. అయితే, అది ఈ సారి ఆలస్యమై 29న వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. పెన్షన్ల జాప్యంపై కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది సోషల్ మీడియా వేదికగా తమ ఆందోళనలను వెల్లడిస్తున్నారు. పెన్షన్ల ఆలస్యంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను సంప్రదించగా.. పెన్షన్లను తాము ట్రాన్స్‌ఫర్ చేశామన్న ప్రభుత్వం, ఆలస్యానికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యలేమి..

- నాణ్యమైన విద్య, ఇంటర్న్‌షిప్ అందించేందుకు చర్యలు
- త్వరలో తెలంగాణలో కాలేజీల ప్రిన్సిపాళ్లు, డీన్‌లతో సమావేశం
- యూజీసీ, ఏఐసీటీఈ చైర్మెన్లకు ఉన్నత విద్యామండలి వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైపుణ్యలేమి ఉందని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ చెప్పారు. ఇంజినీరింగ్ విద్యను చదువుతున్నా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం వారిలో ఉండడం లేదన్నారు. దాన్ని అధిగమించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) సహకారం అవసరమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఇంటర్న్‌షిప్ కల్పించాలని వివరించారు. గురువారం న్యూఢిల్లీలో యూజీసీ చైర్మెన్ జగదీశ్ కుమార్, ఏఐసీటీఈ చైర్మెన్ టిజి సీతారాంను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను సమర్పించారు. శుక్రవారం హైదరాబాద్‌లో లింబాద్రి, శ్రీరాం వెంకటేశ్ తమను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు త్వరలోనే కాలేజీల ప్రిన్సిపాళ్లు, డీన్‌లతో సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. దానికి ఏఐసీటీఈ నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు వాటి నమోదు వంటి పూర్తి వివరాలను వివరించామని చెప్పారు. దోస్త్ నుంచి పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియ వరకు ఉన్న అంశాలపై చర్చించామని అన్నారు. దూరవిద్య ప్రవేశాల్లో వచ్చిన మార్పులను వారి దృష్టికి తెచ్చామని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దూరవిద్య కేంద్రాలు, ఓపెన్ యూనివర్సిటీల స్టడీ కేంద్రాలను తెలంగాణలో ప్రారంభించి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నాయని అన్నారు. వాటికి గుర్తింపు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆమోదం రాకుండా పెండింగ్‌లో ఉన్న లా కాలేజీల గురించి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో సంబంధిత అధికారులను వివరించామన్నారు. త్వరలోనే ఆమోదిస్తామంటూ హామీ ఇచ్చారని అన్నారు. ఏఐసీటీఈ చీఫ్ కోర్డినేటింగ్ అధికారి బుద్ధా చంద్రశేఖర్‌తో పలు విషయాలను చర్చించామని చెప్పారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రవేశాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించడం, ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టుల గురించి వివరించామని అన్నారు. దేశంలో పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టులను కల్పించడానికి అవసరమైన ప్రణాళిక, మ్యాపింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ ఆయన ప్రకటించారని చెప్పారు. ఇంజినీరింగ్ విద్య, అభివృద్ధి, ఉపాధి అవకాశాల గురించి ఏర్పాటు చేసే సమావేశానికి రావాలంటూ ఏఐసీటీఈ చైర్మెన్, చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారిని ఆహ్వానించామని అన్నారు.

వచ్చే మూడ్రోజులూ భారీ వర్షాలే

- అక్కడక్కడా అతి భారీ వర్షం కురిసే అవకాశం
- నేడు, రేపు, ఎల్లుండి పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు
- శుక్రవారం రాష్ట్రంలో 326 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో శని, ఆది, సోమవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడింది. రానున్న రెండురోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముంది. అదే సమయంలో రాష్ట్రం మీదుగా నైరుతి పవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. వీటి ప్రభావం వల్ల రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే సూచనలున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షాలు, అక్కడక్కడా అతి భారీ వర్షాలు కూడా పడే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. వర్షాలు పడే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. అయితే, కొన్ని సార్లు తీవ్రమైన జల్లులతో పాటు ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. శుక్రవారం ఉదయం ఎనిమిదున్నర గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 326 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా మల్లంపల్లిలో అత్యధికంగా ఆరు సెంటీమీటర్ల వాన పడింది.

ఆరెంజ్ హెచ్చరిక జాబితా ఇలా(భారీ నుంచి అతి భారీ వర్షాలు)

31.8.24 : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

1.9.24 : ఆదిలాబాద్, కొమ్రం ఆసిఫాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం

2.9.24 : ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి

ఎల్లో హెచ్చరిక జాబితా ఇలా(భారీ వర్షాలు)

31.8.24 :నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, జోగులాంబ గద్వాల

1.9.24 : మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి

2.9.24 : కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్

సెప్టెంబర్ 1న సామ్రాజ్యవాద వ్యతిరేక నిరసనలు

- కార్మికులంతా జయప్రదం చేయండి : కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉక్రెయిన్, పాలస్తీనాపై అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష దమనకాండను, యుద్ధోన్మాద వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యాక్షన్ డేను నిర్వహిస్తున్నట్టు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. శుక్రవారం ఈ మేరకు ఈ మేరకు ఆర్‌డీ చంద్రశేఖర్(ఐఎన్‌టీయూసీ), ఎన్.బాలరాజు(ఏఐటీయూసీ), పాలడుగు భాస్కర్(సీఐటీయూ), రెబ్బారామారావు(హెచ్ఎంఎస్), కె.సూర్యం(ఐఎఫ్‌టీయూ), ఎంకే.బోస్(టీఎన్‌టీయూసీ),ఎం.శ్రీనివాస్(ఐఎఫ్‌టీయూ), జి.రాంబాబు యాదవ (బీఆర్‌టీయూ), భరత్(ఏఐయూటీయూసీ), ఆర్.జనార్ధన్(ఐఎఫ్‌టీయూ) సంయుక్త ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని నారాయణగూడ చౌరస్తా లో ఒకటో తేదీ ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపా రు. ఈ పిలుపులో కార్మికులు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 7 వరకు పొడిగింపు

- ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును వచ్చేనెల ఏడో తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 31 వరకు ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు గడువున్నది. దాన్ని వచ్చేనెల ఏడో తేదీ వరకు పొడిగించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఆ కాలేజీల జాబితాను acadt-gbie.cgg.gov.in , tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. గుర్తింపు లేని కాలేజీల్లో చేరొద్దని సూచించారు. విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో వచ్చేనెల ఏడో తేదీ వరకు ప్రవేశాలను కల్పించాలని కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆమె ఆదేశించారు.

వ్యవసాయ మహిళా డిగ్రీలో చేరేందుకు గడువు పొడిగింపు

- బీసీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి : సైదులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకునే గడువును వచ్చే నెల 15 వరకు పొడిగించి నట్టు మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సైదులు తెలి పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 31వ తేదీ వరకు ఫైన్ ఆర్ట్స్‌లో చేరొచ్చని తెలిపారు. వ్యవసాయ కోర్సులో చేరే వారు ఇఎపిసెట్-2024 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవా లని సూచిం చారు. ఇంటర్ పూర్తి చేసిన వారు బీ.ఏ (యానిమే షన్ అండ్ వీఎఫ్ఎక్స్) కోర్సును మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో అందుబాటు లో ఉందని తెలిపా రు.మరిన్ని వివరాలకు 9032644463, 9063242329 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

ప్రజాసేవలో తపాలాశాఖ

- విస్తరణలో ఉద్యోగులదే ప్రధానపాత్ర : ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ జనరల్ టీఎమ్ శ్రీలత



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తపాలాశాఖ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తూ, సంస్థ విస్తరణలో ప్రధాన పాత్ర పోషించింది ఉద్యోగులే అని ఆ శాఖ హెడ్‌క్వార్టర్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ టీఎమ్ శ్రీలత అన్నారు. శుక్రవారంనాడిక్కడి సీజీఓ టవర్స్‌లో 2023-24 మూడవ ప్రాంతీయస్థాయి ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 77 కేటగిరిల్లో ఉత్తమ సేవలు అందించిన తపాలాశాఖ ఉద్యోగులకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా తపాలాశాఖ అందిస్తున్న వివిధ రకాల పొదుపు, జీవితబీమా పథకాలను ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం మహిళలు, బాలికలు, వయోవృద్ధుల కోసం అందిస్తున్న స్కీంలను వివరించారు. తమ రీజియన్‌లో నూతన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంను 2022-23లో రూ.6 కోట్లు వసూలు చేస్తే, 2023-24లో రూ.20 కోట్లకు పెరిగిందని తెలిపారు. హైదరాబాద్ సహా 95 పిన్‌కోడ్‌లకు 19 పార్సిల్ డెలివరీ కేంద్రాల ద్వారా సర్వీసులు అందించామన్నారు. ప్రజలకు సమాచారంతోపాటు సరుకును చేరవేయడంలో తపాలాశాఖ ఉద్యోగులు చేస్తున్న కృషి ప్రసంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తపాలాశాఖ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరిటెండెంట్ జీ హైమవతి తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కో సీబీటీ ఫలితాలు వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీజీజెన్‌కో ఇటీవల నిర్వహించిన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) ఫలితాలను విడుదల చేసింది. ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్లకు సంబంధించి 339 పోస్టులు, 60 కెమిస్ట్ పోస్టులకు 2023 అక్టోబర్ 4వ తేదీ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి సంబంధించి 2024 జులై 14న సీబీటీ నిర్వహించారు. అభ్యర్థులు సంస్థ వెబ్‌సైట్ www.tggenco.com లో పరీక్షా ఫలితాలను చూసుకోవచ్చని ఆ సంస్థ శుక్రవారంనాడొక ప్రకటనలో తెలిపింది.

యూపీఎస్ వద్దు ఓపీఎస్ కావాలి

- ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి
- నేడు చిన్నారెడ్డికి వినతిపత్రం ఇస్తాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో యూపీఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకువస్తామని ప్రకటించడాన్ని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మెన్ వి లచ్చిరెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. సీపీఎస్, యూపీఎస్ రెండు పెన్షన్ విధానాలు వద్దేవద్దనీ, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) మాత్రమే తేవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల ఒకటి నుంచి ఐదు వరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని అన్ని శాఖల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సంఘాల నాయకులతో ప్రత్యక్షంగా కలుస్తామని చెప్పారు.



సెప్టెంబర్ 21,22 తేదీల్లో జీపీ కార్మికుల 48 గంటల దీక్ష

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ నాలుగు, ఐదు తేదీల్లో 48 గంటల దీక్షలు చేపట్టాలనీ, అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ 21,22 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద 48 గంటల దీక్ష చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నిర్ణయంచింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ఎం. పద్మశ్రీ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మలు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్త ఆందోళనా-పోరాటాలకు గ్రామ పంచాయితీ సిబ్బంది సిద్ధం కావాలని పాలడుగు భాస్కర్ సమావేశం పిలుపునిచ్చింది. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, పర్మినెంట్, వేతనాల పెంపు, బకాయి వేతనాల చెల్లింపు, రెండో పీఆర్సీ అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయాలని నిర్ణయించింది.

నిమ్స్‌లో మూవ్‌మెంట్ డిజార్డర్ క్లినిక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ పంజగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో మరో క్లినిక్‌ను ప్రారంభించారు. మూవ్‌మెంట్ డిజార్డర్‌తో బాధపడే వారి కోసం శుక్రవారం నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మూవ్ మెంట్ డిజార్డర్ క్లినిక్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినిక్‌లో న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, సైకియాట్రిస్ట్ ఆ విభాగధిపతి డాక్టర్ టి.సూర్యప్రకాశ్ నేతృత్వంలో రోగులకు సేవలందిస్తారని తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి ఉండి ఎప్పుడైనా ప్రజల్ని కలిశారా?

- మాజీ సీఎం కేసీఆర్‌కు జగ్గారెడ్డి ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్లు అధికారంలో ఉండి ఎప్పుడైనా ప్రజల్ని కలిశారా? అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. క్యాబినెట్ మంత్రులకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదేండ్ల కాలంలో కేసీఆర్ ఎన్ని రోజులు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారో, సీఎం రేవంత్‌రెడ్డి తొమ్మిది నెలల కాలంలో ఎన్ని రోజులు అందుబాటులో ఉన్నారో లెక్క తేల్చుదామా? అని సవాల్ విసిరారు. రైతు రుణమాఫీలో పలు సమస్యలకు కేసీఆరే కారణమన్నారు. రైతులకు మేలు చేసేందుకే ఇంటింటి సర్వే చేస్తున్నదని చెప్పారు. దాన్ని కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నదని విమర్శించారు.

ఛత్తీస్‌గడ్ ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శిగా సంపత్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ సంపత్‌కుమార్‌ను మరోసారి ఏఐసీసీ కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. ఆయన్ను చత్తీస్‌ఘడ్ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమిస్తూ ఏఐసీసీ శుక్రవారం ఈమేరకు ప్రకటన చేసింది. ప్రస్తుతం ఆయన ఏఐసీసీ కార్యదర్శి హోదాలో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన సంపత్...అంచలంచెలుగా ఏఐసీసీ నేతగా ఎదిగారు

అంధుల కాలనీ ఎందుకు కూల్చారు?

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహబూబ్‌నగర్‌లో అంధుల కాలనీ ఇండ్లను ఎందుకు కూల్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2007లో అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే పట్టాలిచ్చిందని గుర్తుచేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చిందని తెలిపారు. పేదలు తమ కష్టార్జితంతో ఇండ్లు కట్టుకున్నారని తెలిపారు. చెరువులు, కుంటలు లేని చోట కనీసం నోటీస్ ఇవ్వకుండా కూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాలిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. తనకు శత్రువులెవరూ లేరని ఆయన స్పష్టం చేశారు.

ఆస్పత్రుల్లో భద్రతకు చర్యలు

- ఎన్టీఎఫ్‌కు జూడా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆస్పత్రుల్లో సిబ్బంది భద్రతకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో నేషనల్ టాస్క్‌ఫోర్స్ సభ్యులు డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డికి జూడా నాయకులు వినతిపత్రం సమర్పించారు. కోల్‌కతా లైంగికదాడి ఘటన నేపథ్యంలో ఆస్పత్రుల భద్రతపై తగిన తగిన సిఫారసులు చేసేందుకు వీలుగా సుప్రీంకోర్టు నేషనల్ టాస్క్‌ఫోర్స్ (ఎన్టీఎఫ్) ఏర్పాటు చేసిన సంగతి తెలిసింది. ఇప్పటికే ఎన్టీఎఫ్‌కు తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం తదితర సంఘాల నుంచి పలు సూచనలతో కూడిన వినతిపత్రాలు అందిన సంగతి తెలిసిందే.

మరో ఏడు వ్యవసాయ మార్కెట్ కమిటీలు

- మొత్తం 39కి చేరిన నూతన పాలకవర్గాలు : మంత్రి తుమ్మల వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మరో ఏడు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో మార్కెట్ కమిటీలు 39కి చేరాయని పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన మార్కెట్ కమిటీలను కూడా నియమిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులకు మంత్రి అభినందనలు తెలియ చేశారు. మహబూబ్‌నగర్, వెలగటూరు, గాంధరి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, నేలకొండపల్లి, మద్దులపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్‌పర్సన్లు, వైస్‌చైర్‌పర్సన్లతోపాటు నూతన పాలకవర్గ సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు మంత్రి తెలిపారు.

ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి

- వసూళ్లపై వెనక్కి తగ్గకపోతే 1న చలో నాగోల్ మెట్రో స్టేషన్ చేపడతాం..: డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్
- మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైల్ ప్రయాణికులకు ఉచితంగా పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించాలని డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ డిమాండ్ చేశాయి. శుక్రవారం ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బేగంపేట్‌లోని మెట్రో రైలు కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఉపాధ్యక్షులు జావీద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ మాట్లాడారు. ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదేనన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. రవాణా చార్జీలతో సమానంగా అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమం ఉధతం చేస్తామని హెచ్చరించారు. పార్కింగ్ స్థలంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని, షెడ్లు, సీసీ కెమెరాలు, టాయిలెట్స్, సెక్యూరిటీ తదితర సౌకర్యాలు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

అయినా పార్కింగ్ చార్జీలపై వెనక్కి తగ్గకపోతే.. వచ్చే నెల 1న చలో నాగోల్ మెట్రో స్టేషన్‌కు పిలుపునిచ్చి.. ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నిర్వహణ సంస్థ ఎల్అండ్‌టీ యాజమాన్యంతో చర్చిస్తామని, ప్రయాణికుల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హష్మీబాబు(డీవైఎఫ్ఐ), కళ్యాణ్, అనిల్ కుమార్(ఏఐవైఎఫ్), ఎం.రవికుమార్, బిఎస్.కృష్ణ, మనోహర్ (పీవైఎల్) నాయకులు పాల్గొన్నారు.

ధార్మికసంస్థల భోజన విధానంవద్దు

బ్రహ్మకుమారి, అక్షయపాత్రలతో ఒప్పందం సరికాదు

ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అన్ని వర్గాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న గురుకులాల్లో దార్మిక సంస్థల భోజన విధానాన్ని అమలు చేయొద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బ్రహ్మకుమారి, అక్షయపాత్ర సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు మానుకోవాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులపై ప్రయోగాలు చేయొద్దనీ, ధార్మిక సంస్థల ఆలోచనలను విద్యార్థులపై బలవంతంగా రుద్దుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఖైదీల తిండి కోసం రూ.83 ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ సర్కారు విద్యార్థుల తిండి కోసం కేవలం రూ.37 ఖర్చు చేస్తుండటంతో గురుకుల విద్యార్థులు పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు యూనిఫామ్స్ , ఉలన్ రగ్గులు, బూట్లు ఇవ్వలేదని తెలిపారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు మెమోలు ఇవ్వడం లేదని తెలిపారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గెస్ట్ ఫ్యాకల్టీకి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించలేదని చెప్పారు. వెంటనే గురుకుల కాలేజీల గెస్ట్ ఫ్యాకల్టీతో పాటు స్పోర్ట్స్



స్కూళ్లలో అధ్యాపకులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హైడ్రా అందరికీ ఒక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. ధనవంతులకు నోటీసులిస్తూ, పేదల ఇండ్లను మాత్రం నేరుగా కూలుస్తున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో 400 మంది పోలీసులతో అంధుల కాలనీ కూల్చారనీ, అదే పోలీసులు దుర్గం చెరువులో తిరుపతి రెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. పేద ప్రజలపై ప్రతీకార పాలనలాగా రేవంత్ పాలన నడుస్తోందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు.

సహజ వనరుల పునరుద్ధరణ కోసమే హైడ్రా

మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సహజ వనరులను రక్షించుకోకపోతే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరించారు. నదులు, చెరువులు, వాగులు, అడవులు ప్రతిదీ మానవాళి మనుగడుకు అవసరమైనదే అని ఆయన అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో పర్యావరణ సంస్ నిర్వహించిన 'గృహ' సదస్సులో ఆయన ప్రసంగించారు. మనం సాధించిన అభివృద్ధితో పాటు జీవావరణానికి అపార నష్టం జరుగుతోందని ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ గుర్తించాయని శ్రీధర్ బాబు తెలిపారు. వేగంగా జరుగుతున్న పర్యావరణ మార్పులను నియంత్రించేందుకు వ్యక్తిగత స్థాయిలో, ప్రభుత్వ పరంగా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన సూచించారు. చెరువులు, వర్షపు నీటి నాలాలు, నదులను కాపాడేందుకే తమ ప్రభుత్వం 'హైడ్రా' విభాగాన్ని ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోందని వెల్లడించారు.

నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురికావడం వల్ల వరద నీటి ముంపు సమస్య తలెత్తుతోందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే ఈ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చి పరిస్థితి చేయిదాటి పోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. తమ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీ అత్యాధునిక టెక్నాలజీలతో కార్బన్ రహిత (జీరో కార్బన్) నగరంగా రూపొందుతుందని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సాంకేతిక సహకారం అందించాల్సిందిగా మహేంద్రా యూనివర్సిటీని కోరామని గృహ సంస్థ కూడా చేతులు కలిపి పర్యావరణహిత నగరానికి దోహదపడాలని శ్రీధర్ బాబు కోరారు. ఇదంతా కొత్త ఉద్యోగాల సృష్టికి, స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. నవోదయ విద్యాసమితి సంస్థలు రూపొందించిన సస్టెయినబుల్ ఇనీషియేటివ్స్ అనే సంకలనాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. బెంగళూరు మెట్రో రైల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ అవసరాలకు తగిన స్థాయిలో పునరుత్పాదన ఇందనాన్ని సోలార్ ఎనర్జీ రూపంలో తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గృహ సంస్థ ప్రతినిధులు సంజయ్ సేథ్, షబనా బస్సీ తదితరులు ప్రసంగించారు.

రాష్ట్రానికి అన్యాయం కాంగ్రెస్ సర్కార్‌కు పట్టదా?

పటోళ్ల కార్తీక్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు పట్టదా? అని బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.2,500 కోట్ల కన్సాలిడేటెడ్ ఫండ్ నిధులు తెలంగాణ నుంచి ఆంధ్రకు వెళ్లాయని తెలిపారు. గతంలో పొరపాటున తెలంగాణ నుంచి ఏపీకి బదిలీ అయిన రూ.450 కోట్లు తిరిగి రప్పించాలని డిమాండ్ చేశారు. హైడ్రాతో రాష్ట్రానికి ఒరిగేదేమి లేదని విమర్శించారు. ఒఆర్ఆర్ లోపలి పరిధి చెరువుల్లో గత కొన్నేండ్లుగా ఇండ్లు కట్టుకున్న వారి నుంచి ఎల్ఆర్ఎస్ కట్టించుకుంటున్న సర్కార్ వారి ఇండ్ల విషయంలో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.

మందులపై కానరాని బ్రెయిలీ లిపి

దృష్టి లోప బాధితుల ఇబ్బందులు | చికిత్సలో సమస్యలు | ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి

న్యూఢిల్లీ : 2011లో సేకరించిన జనగణన ప్రకారం దేశంలో 2.28 కోట్ల మంది వివిధ వైకల్యాలతో బాధపడుతున్నారు. వీరిలో 77 లక్షల మందికి దృష్టి లోపం ఉంది. వీరికి అవసరమైన మందుల ఉత్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యం తగ్గిపోతోంది. ముఖ్యంగా మందులపై బ్రెయిలీ లిపితో కూడిన అక్షరాలు లేకపోవడంతో దృష్టి లోపం కలిగిన వారు వైద్య సాయం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అంధులు, దృష్టి లోపం కలిగిన వారు బ్రెయిలీ లిపి సాయంతో చదవగలుగుతారు. మందుల ప్యాకేజీలపై ఆ లిపిని ముద్రించకపోవడంతో సరైన వైద్య చికిత్స పొందడం వారికి సవాలుగా మారింది.

దేశంలోని ఔషధ ఉత్పత్తి సంస్థలు ఇప్పటికీ మందులపై బ్రెయిలీ లిపిని ముద్రించడం లేదు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ బీఆర్. అలమేలు కనీసం 40 శాతం దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్నారు. మందులు కొనుగోలు చేయడం, వాటిని వాడడం తనకు చాలా సమస్యగా ఉన్నదని ఆమె వాపోయారు. మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆమె దుకాణం యజమాని చెప్పిన సమాచారం పైనే ఆధారపడాల్సి వస్తోంది. మందుల ప్యాకేజీపై బ్రెయిలీ లిపి లేకపోవడమే దీనికి కారణం.



ప్రత్యామ్నాయం లేదు

ప్రభుత్వ ఉద్యోగి అయిన ధీరూ రాజోసర 2008లో పూర్తిగా కంటి చూపు కోల్పోయారు. ఇతర విషయాలలో చురుకుగానే ఉంటున్నప్పటికీ తన మందుల కోసం ఆయన ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అమెరికా, యూరప్‌లో మందులపై బ్రెయిలీ లిపి ఉంటుందని, ఇక్కడ అది లేదని ఆయన వాపోయారు. బ్రెయిలీ ప్యాకేజింగ్‌పై ఔషధ కంపెనీలు పెద్దగా దృష్టి సారించడం లేదని ఫిర్యాదు చేశారు. అత్యవసర సందర్భాలలో సాయం చేసేందుకు పక్కన ఎవరూ ఉండరు. అలాంటప్పుడు సమస్యలు మరీ ఎక్కువగా ఉంటాయి.కోవిడ్ సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా చాలా ఇబ్బందులు పడ్డామని అలమేలు గుర్తు చేసుకున్నారు. మందులపై బ్రెయిలీ ప్యాకేజింగ్ అవసరమని అంటూ దృష్టి దోషంతో బాధపడే వారిలో అనేక మంది ఒంటరిగానే ఉంటారని, సమయానికి మందులు ఇస్తూ సాయం చేసే వారు ఎవరూ ఉండరని ఆవేదనతో చెప్పారు. ఎవరికైనా ఫోన్ చేద్దామని అనుకున్నా అది కూడా కష్టంగానే ఉంటుందని అన్నారు. బ్రెయిలీ లిపికి ప్రత్యామ్నాయమే లేదని ఆమె స్పష్టం చేశారు.

ఎగుమతులకే పరిమితం

కొన్ని కంపెనీలు విదేశాలకు మందులు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రిస్తున్నాయి. ఉదాహరణకు యామిర్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ మందులను ప్యాక్ చేస్తుంది. యూరప్‌లో మందులపై తప్పనిసరిగా బ్రెయిలీ లిపిని ముద్రించాలి కాబట్టి అక్కడికి పంపే మందులపై ఆ లిపిని ముద్రిస్తుంది. కానీ మన దేశంలో అలాంటి నిబంధనలేవీ లేవు. ముందుగా బ్రెయిలీ ముద్రణాలయాలను నెలకొల్పి, ఆ తర్వాత వాటిని ఔషధ కంపెనీలకు సరఫరా చేయా లని కేంద్రం భావించింది. అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. 1940వ సంవత్సరపు డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం దిగుమతులు, తయారీ, పంపిణీ, విక్రయానికి సంబంధించి నిబంధనలు నిర్దేశించింది. కానీ బ్రెయిలీ లిపి ముద్రణను తప్పనిసరి చేయలేదు.

న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చినా...

మందులపై బ్రెయిలీ లిపి ముద్రణకు సంబంధించి సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కూడా ప్రభుత్వం తరఫున న్యాయస్థానానికి తన స్పందనను తెలియజేయలేదు. సీసాలు సహా మందుల ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రించేలా సంబంధిత మంత్రిత్వ శాఖలు చర్యలు చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు న్యాయవాది పీయుష్ కుమార్ కోరారు. ఔషధ తయారీ కంపెనీల్లో తరచుగా తనిఖీలు చేయాలని, నిబంధనలు పాటించని సంస్థలపై జరిమానాలు విధించాలని సూచించారు.

టెక్నాలజీ సాయంతో...

జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్న జుహైబ్ ఖాన్ పూర్తి అంధుడు. మందుల ప్యాకేజీలపై బ్రెయిలీ లిపి లేకపోవడంతో టెక్నాలజీని ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన తెలిపారు. టెక్ ఫ్రీడమ్, టెక్ బ్యాక్ వంటి యాప్స్‌ను ఉపయోగిస్తూ మందుల పేర్లతో పాటు వాటి తయారీలో వాడిన రసాయనాలను గురించి కూడా తెలుసుకుం టున్నారు. అయితే బ్రెయిలీ ప్యాకేజింగ్‌కు కృత్రిమ మేథ ప్రత్యామ్నాయం కాబోదని, మందును స్కానింగ్ చేసి ఆడియో నోట్‌ను వినడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆయన చెప్పారు. పైగా టెక్నాలజీని ఉపయోగించడం అందరికీ తెలియదని, యాప్‌ల వాడకంలో ఇబ్బంది పడతాయని తెలిపారు. సిరప్ బాటిల్స్ అన్నీ ఒకేలా ఉంటాయని, అలాంటప్పుడు షాపులోని సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని ఓ హాస్టల్‌లో ఉంటున్న యువకుడు చెప్పాడు.



హైడ్రాను ఆహ్వానిస్తున్నాం

భావితరాల కోసం చెరువులు, నాలాల పరిరక్షణ అవసరమే

- ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇండ్లు కూల్చొద్దు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైడ్రా పేరుతో చెరువులు, నాలాలలో ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్న సందర్భంగా పేదలు, మధ్యతరగతి ప్రజానీకం దీనికి సమిధలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చెరువులు, నాలాలు, జలవనరుల సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా వ్యవస్థ ఆహ్వానించదగ్గదేనని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అయినప్పటికీ చెరువులు, నాలాల పక్కన ఏండ్లుగా నివసిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా వారి ఇండ్లను కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 12 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం 78 మంది వికలాంగులకు ఇండ్లపట్టాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ ఇండ్లను ఆక్రమణల పేరుతో గురువారం తెల్లవారుజామున బుల్డోజర్లతో కూల్చివేశారని తెలిపారు. ఏండ్ల తరబడి అక్కడే నివాసముంటూ కాయకష్టం చేసుకుంటూ బతుకుతున్న పేదలు బజారున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని తక్షణం ఆదుకోవాలని కోరారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లోని హస్మత్‌పేట్, అల్వాల్ తదితర బస్తీల్లో కూడా పేదల ఇండ్లను నేలమట్టం చేశారని పేర్కొన్నారు. చెరువులు, నాలాల పక్కన ఆక్రమణలు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల పేరుతో ప్రత్యామ్నాయం చూపకుండా పేదలు, మధ్యతరగతి వారిని బజారుపాలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

పర్యాటకంలో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో నూతన విధానాలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం చేయాలని ఆయన వారికి సూచించారు. ఆయా పాలసీల్లో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువుగా ఉన్న వాటిని అనుసరించాలని కోరారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై సమీక్షలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్... టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశమయ్యారు.

టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం అభివృద్ధి కోసం విడివిడిగా పాలసీలను రూపొందించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతోపాటు అటవీ ప్రాంతాలు, వైద్య సదుపాయాలన్నింటినీ పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. రవాణాతోపాటు వసతి, పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయలు ఉండేలా కొత్త టూరిజం ప్యాకేజీలను రూపొందించాలని సూచించారు. కవ్వాల్, అమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. రాత్రి విడిది చేసేందుకు వీలుగా కొన్ని చోట్ల కాటేజీలను నిర్మించాలని చెప్పారు. పర్యాటకానికి అనువైన ప్రాంతాలన్నింటినీ గుర్తించటంతోపాటు వాటిలో ఏయే ప్రాంతాలను ముందుగా అభివృద్ధి చేయాలనే విషయమై టూరిజం, దేవాదాయ, అటవీ శాఖ అధికారులు చర్చించి, నిర్ణయించాలని ఆదేశించారు.

కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి, హరిత హోటళ్లు, వసతి గృహాలను నిర్మించి వదిలేస్తే సరిపోదని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాటి నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి, మెరుగ్గా ఉండేట్టు చూడాలని అన్నారు. అప్పుడే అవి పర్యాటకులను ఆకర్షిస్తాయని తెలిపారు. అందుకే కొత్తగా చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో చేపట్టాలని సూచించారు. తద్వారా ఉద్యోగాల కల్పనతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడేలా టూరిజాన్ని అభివృద్ధి పరచాలని కోరారు.

హైదరాబాద్ బయట దాదాపు వెయ్యెకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకొచ్చి కొత్త జూ పార్క్‌లో ఉంచాలని సీఎం సూచించారు. దీంతోపాటు అర్బన్ ఫారెస్ట్‌ని అభివద్ధి చేయాలని ఆదేశించారు. జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు.

అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని సీఎం తెలిపారు. అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ఆయన నిర్ణయించారు. బెంగళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్‌స్టిట్యూట్ తరహాలో అనంతగిరిలో నేచర్ వెల్‌నెస్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్రదింపులు జరపాలని అన్నారు. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని అధికారులకు సూచించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. అచ్చంగా టీటీడీ అనుసరించిన తరహాలోనే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ రాజ గోపురానికి బంగారు తాపడం పనులను కూడా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆ ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు అర్ధంతరంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అవి అలా ఆగిపోవడానికి వీల్లేదన్నారు. ఇప్పటివరకు ఏయే పనులు జరిగాయి, ఇంకా ఏయే పనులు అసంపూర్తిగా ఉన్నాయనే వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను సమర్పించాలంటూ ఆదేశించారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు, విడిది చేసేందుకు కాటేజీలు, వాటి నిర్మాణాలకు దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతంగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రస్తుతం కీసర గుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని అద్భుతంగా పునర్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా.. అచ్చం అదే నమూనాతో కీసరగుట్ట ఆలయాన్ని నిర్మించాలని చెప్పారు. అక్కడ ఉపయోగించిన శ్యాండ్ బాక్స్ టెక్నాలజీ జోలికి పోవద్దనీ, ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీతో రామప్ప ఆలయ ఆకృతిలో యథాతథంగా కీసర ఆలయ పునర్ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు.

హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యెకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ తమ సెంటర్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు. వివిధ దేశాల నుంచి వచ్చే వారికి వైద్య సేవలందించే 'వన్ స్టాప్ సొల్యూషన్ ప్యాకేజీ'లను రూపొందించాలని చెప్పారు. ఆన్‌లైన్‌లోనే అన్ని సేవల వివరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా హాస్పిటల్‌కు వెళ్లి, డాక్టర్ల అపాయింట్‌మెంట్, ట్రీట్మెంట్ తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలని సూచించారు. దేశంలోనే అందరి దృష్టిని ఆకర్షించేలా హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని దిశా నిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ హనుమంతరావు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టియానా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్‌తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతీయుల్లో సూక్ష్మపోషకాల లోపం

స్త్రీ, పురుషులు.. ఇద్దరిలోనూ ఇదే పరిస్థితి

- మహిళలు అయొడిన్‌ను.. మగవారు జింక్, మెగ్నీషియంలను సరిపడా తీసుకోవటంలేదు
- లాన్సెట్ అధ్యయనం వెల్లడి



న్యూఢిల్లీ : భారతీయుల్లో సూక్ష్మపోషకాల లోపంపై లాన్సెట్ అధ్యయనం హెచ్చరిస్తున్నది. భారత్‌లోని స్త్రీ, పురుషుల్లో అన్ని వయసులవారు ఆరోగ్యానికి ముఖ్యమైన ఐరన్, కాల్షియం, ఫొలేట్ వంటి సూక్ష్మపోషకాలను సరిపడా తీసుకోవటంలేదని అంచనా వేసింది. 'ది లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్‌'లో ఈ అధ్యయనాన్ని ప్రచురించింది.

ఈ అధ్యయనం ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 70 శాతం(500 కోట్ల మందికి పైగా) మంది ప్రజలు సరిపడా అయొడిన్, విటమిన్ ఈ, కాల్షియంలను తీసుకోవటంలేదు. ముఖ్యంగా, ఒక దేశంలో, ఒకే వయసువారిలో మహిళలు అయొడిన్, విటమిన్ బీ12, ఐరన్‌ను మగవారితో పోలిస్తే తగినంతగా తీసుకోవటంలేదని పరిశోధకులు గుర్తించారు. ఇక పురుషులు.. మహిళలతో పోలిస్తే మెగ్నీషియం, విటమిన్ బీ6, జింక్, విటమిన్ సీ లను తగిన మొత్తంలో తీసుకోవటం లేదు. భారత్‌లోనూ చాలా మంది మహిళలు పురుషులతో పోలిస్తే తగినంత మొత్తంలో అయోడిన్‌ను పొందటంలేదు. ఇక మహిళలతో పోలిస్తే పురుషులు సరిపోని మొత్తంలో జింక్, మెగ్నీషియంలను తీసుకుంటున్నారు. 10 నుంచి 30 ఏండ్ల వయసు మధ్య ఉన్న పురుషులు, మహిళల్లో చాలా మంది తక్కువ స్థాయిలో కాల్షియం తీసుకుంటున్న అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా, దక్షిణాసియా, ఈశాన్య ఆసియా, ఉప సహారా ఆఫ్రికాలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని పరిశోధన బృందం తెలిపింది.

పాక్‌తో చర్చల శకం ముగిసినట్లే !

విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : పాకిస్తాన్‌తో చర్చలు జరిపే శకం ఇక ముగిసి పోయిందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. రాయబారి రాజీవ్ సిక్రి రాసిన కొత్త పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్‌తో భారత్ సంబంధాలపై ఆయన వివరంగా మాట్లాడారు. "పాక్‌తో నిరంతరంగా చర్చలు జరిపే శకం ముగిసినట్లేనని నేను భావిస్తున్నా. చర్యల వల్ల పర్యవసానాలు వుంటాయి. జమ్ము కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు, చేయాల్సింది 370వ అధికరణ చేసిందనుకుంటున్నాను. ఇక పాకిస్తాన్‌తో ఎటువంటి సంబంధాలు పెట్టుకోవాలని మనం ఆలోచిస్తాం. ప్రస్తుతమున్న సంబంధాలతో భారత్ సంతృప్తిగా వుండి వుంటుందని రాజీవ్ సిక్రి తన పుస్తకంలో పేర్కొన్నారు. అది నిజమో కాదో...మేం నిష్క్రియాపరులం కాదు, సానుకూల దిశలో లేదా ప్రతికూల దిశలో ఏ సంఘటనలు చోటు చేసుకున్నా కచ్చితంగా మేం స్పందిస్తాం." అని జై శంకర్ పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్, భారత్ ప్రజల మధ్య పటిష్టమైన సంబంధాలున్నాయని చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్ గురించి ఆందోళనలు వున్నా ప్రజల మధ్య సంబంధాలు బలంగా వున్నాయి. ఆఫ్ఘన్ సమాజంలో భారత్ పట్ల సుహృద్భావన వుంది. అమెరికా బలగాలు వున్న ఆఫ్ఘనిస్తాన్‌కు, అమెరికా ఉనికే లేని ఆఫ్ఘనిస్తాన్‌కు చాలా తేడా వుందని చెప్పారు. బంగ్లాదేశ్‌తో పరస్పర ప్రయోజనాలను కనుగొనాల్సి వుందని అన్నారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్‌తో సంబంధాలు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అయితే అది సహజమేనని అన్నారు. అక్కడ జరుగుతున్న రాజకీయ మార్పులను మనం గుర్తించాల్సి వుందని, పరస్పర ప్రయోజనాలను చూసుకోవాల్సి వుందని అన్నారు.

సంకట స్థితిలో కేంద్రం

ఎస్సీ-ఎస్టీ వర్గీకరణ విషయంలో అనిశ్చితి

- సుప్రీంతీర్పుపై ఎటూ తేల్చుకోలేక సతమతం
- రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టే విషయమై స్పందించని బీజేపీ
- కాషాయపార్టీలోనూ అంతర్గతంగా భిన్నాభిప్రాయాలు
- ఎన్డీఏ కూటమిలోనూ అదే తీరు.. ఒక్కోపార్టీది ఒక్కో వైఖరి
- టీడీపీ, జేడీ(యూ) సై.. ఎల్జేపీ(పాశ్వాన్) నై
- సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వ్యతిరేకిస్తున్న పలు దళిత సంఘాలు
- ఇటీవలే దేశవ్యాప్త ఆందోళనలు
- తీర్పును మోడీ సర్కారు వ్యతిరేకించాలంటూ డిమాండ్



న్యూఢిల్లీ : ఎస్సీ-ఎస్టీ ఉప వర్గీకరణ అధికారాన్ని రాష్ట్రాలకు కట్టబెడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు కేంద్రాన్ని, బీజేపీని సందిగ్ధంలో పడేసింది. ఈ తీర్పును సమర్థించాలా లేక వ్యతిరేకించాలా అన్న స్పష్టత లేని అయోమయ స్థితిలో ఇప్పుడు కాషాయ నేతృత్వంలోని సర్కారు ఉన్నది. కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ, దాని నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. అయితే, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ ఉప వర్గీకరణ విషయంలో రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టే విషయంలో ఆ పార్టీ ఇప్పటి వరకూ మాట్లాడలేదు.

దీంతో ఈ విషయంలో తొందరపడొద్దనీ, ఆచితూచి వ్యవహరించాలనే విధానంలో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం సంబంధిత వ్యక్తులు, సంస్థలతో మాట్లాడుతున్నదనీ, తగిన సమయంలో దీనిపై స్పందిస్తుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, దళిత నాయకుడు గురు ప్రకాశ్ పాశ్వాన్ అన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు చెందిన క్రిమీలేయర్‌ను గుర్తించి మినహాయించేందుకు రాష్ట్రాలు ఒక విధానాన్ని రూపొందించాలని సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పింది. అయితే, ఎన్డీఏలోని జేడీ(యూ), టీడీపీ వంటి పలు కీలక మిత్రపక్షాల నుంచి వచ్చిన ఒత్తిడితో క్రిమీలేయర్ విషయంలో కేంద్రం వెనకడుగు వేసింది. క్రిమీలేయర్‌ను అమలు చేయబోమని స్పష్టతనిచ్చింది.

ఎన్డీఏలోనే లేని ఏకాభిప్రాయం

ఎస్సీ, ఎస్టీల ఉపవర్గీకరణ విషయంలో రాష్ట్రాలకు అధికారాన్ని కట్టబెట్టే విషయంపై కేంద్రం ఇప్పటి వరకూ తన వైఖరిని తెలియజేయలేదు. అయితే, ఈ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిలోని పార్టీలు మాత్రం భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును టీడీపీ, జేడీ(యూ)లు సమర్థించగా.. ఎల్జేపీ(పాశ్వాన్) పార్టీ మాత్రం దానిని వ్యతిరేకిస్తున్నది. ఇటు మోడడీ 2.ఓ సర్కారు కూడా ఎస్సీలలో అసమానతల విషయమై క్యాబినెట్ సెక్రెటరీ నేతృత్వంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని ఈ ఏడాది జనవరిలో ఏర్పాటు చేసింది. అయితే, తెలంగాణతో పాటు ఏపీలో గణనీయమైన సంఖ్యలో ఉన్న మాదిగ ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోవటానికే బీజేపీ ఈ ఎత్తుగడను వేసిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఇటు బీజేపీలోనే ఏకాభిప్రాయం లేదనీ, పలువురు నేతలు భిన్నాభిప్రాయాలు వెల్లడిస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం

హర్యానా, జమ్మూకాశ్మీర్‌లలో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాదిలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరగాల్సి ఉన్నాయి. హర్యానా రాష్ట్ర జనాభాలో 20 శాతం దళిత జనాభానే ఉన్నది. ఇటు మహారాష్ట్ర, జార్ఖండ్‌లలోనూ గణనీయమైన సంఖ్యలో దళితులు, ఆదివాసీలు ఉన్నారు. దీంతో సుప్రీంతీర్పుపై ఎటూ తేల్చుకోలేని సంకట స్థితి బీజేపీకి నెలకొన్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

దళిత సంఘాల ఆగ్రహం

సుప్రీంకోర్టు తీర్పుపై దేశవ్యాప్తంగా పలు దళిత సంఘాలు ఆగ్రహంతో ఉన్నాయి. తీర్పును పున:పరిశీలించాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలనే ఆలోచనలు సదరు సంఘాలు చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును కేంద్రం తప్పక తిరస్కరించాలనీ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మెన్ డిమాండ్ అశోక్ భారతి డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. "హర్యానా, ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తగులుతాయి. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)కు మెమోరాండంను అందించాం. త్వరలోనే మేము సుప్రీంకోర్టును ఆశ్రయించి రివ్యూ పిటిషన్ వేస్తాం" అని ఆయన అన్నారు. కాగా, ఇటీవల దళిత, ఆదివాసీ సంస్థలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్, ఆర్జేడీ, బీఎస్పీ, ఎన్డీఏ మిత్రపక్షం ఎజేపీ(ఆర్‌వీ) వంటి ప్రతిపక్షాలు, పార్టీలు మద్దతునిచ్చాయి.

మరింత బలోపేతంగా 'హైడ్రా'

మరో 15రోజుల్లో పూర్తిస్థాయి సిబ్బంది

- ప్రత్యేక పోలీస్‌స్టేషన్..

రూ.200 కోట్ల నిధులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా గురించే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా జంట జలాశయాల పరిరక్షణ లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న ఆపరేషన్ అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపుతోంది. ఎవరే మనుకున్నా.. ఎవరు ఏ ఒత్తిడి చేసినా పట్టించుకోకుండా.. చర్యలు తీసుకోవడంతో హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. ముఖ్యంగా 'ఎన్'కన్వెన్షన్ కూల్చివేత హైడ్రాకు కావల్సినంత మద్దతును కూడగట్టింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించనుంది. దాంతోపాటు నిధులు కేటాయించనుంది.

అక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం

హైదరాబాద్‌లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని కేటాయించ నున్నారు. ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతోపాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తోంది. ఇప్పటి వరకు చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయతీరాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నాయి. ఈ క్రమం లో పలు శాఖల మధ్య సమన్వయం లోపిస్తోంది. ఈ లోపాలను నివారించేం దుకు.. ఓఆర్ఆర్ పరిధిలో అన్ని రకాల ఆక్రమణల తొలగింపులు, నోటీసుల జారీ హైడ్రా ద్వారానే చేప ట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని మరో 15రోజుల్లో ప్రభుత్వం నియమించనున్నట్టు తెలిసింది. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటు చేశారు. అయితే, దాదాపు 3800 మంది సిబ్బంది అవసరమని హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో హైడ్రాకు ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతోపాటు, ఏసీపీ స్థాయి అధికారి, ప్రతి ఏటా హైడ్రాకు రూ.200కోట్ల మేర నిధులు కేటాయించ నుంది.



అక్కడ స్థలాలు కొనుగోలు చేయవద్దు

కబ్జాలు లేని హైదరాబాద్‌ను తీర్చి దిద్దడమే లక్ష్యంగా హైడ్రా పని చేస్తోందని, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయొద్దని హైడ్రా కమిషనర్, ఐజీ రంగనాథ్ తెలిపారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉండేవన్నరు. వాటిని కబ్జాదారులు ఆక్రమణకు గురి చేశారన్నారు. ప్లాట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసే ముందు ప్రజలు అన్ని రకాల అనుమతులను పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు.

పొలిటికల్ నుంచి సామాన్యుల వరకు

పొలిటికల్‌గా, సామాన్యుల నుంచి హైడ్రాకు పెద్దఎత్తున మద్దతు వస్తోంది. నాలాలు, చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్ర మంతటా విస్తరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. కొందరు నాయకులు మాత్రం హైడ్రాను కట్టడి చేయాలని, కూల్చివేతలపై అభ్యంతరాలు తెలుపుతు న్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తున్నారు.

ఆగస్టు 13న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ‌పై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఎంఐఎం కార్పొరేటర్లు హైడ్రా తీరుపై మేయర్, కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. హైడ్రాను రద్దు చేయాలని కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని మజ్లిస్ కార్పొరేటర్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి కాటను కలిసి వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే. హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ మాత్రం ఎక్కడా 'ఒత్తిళ్లకు తలొగ్గకుండా' ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుండటం ప్రస్తుతం సంచలనంగా మారింది.

హైడ్రా ఆపరేషన్లలో వెలుగులోకి అక్రమాలు

హైడ్రా ఆపరేషన్‌తో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని చోట్ల భవన నిర్మాణం పూర్తి కాకముందే ఓసీ సర్టిఫికెట్లను జారీ చేయడం, బఫర్ జోన్‌లో ఇరిగేషన్ ఎన్‌వోసీ లేకుం డానే అనుమతులు ఇవ్వడం లాంటివి వెలుగు చూస్తున్నా యి. ఆక్రమణలకు పాల్పడిన వారితోపాటు అధికారులకు సైతం హైడ్రా నోటీసులు జారీ చేయడం, సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫారసు చేసింది.

సచివాలయంలో సీఎం బిజీ బిజీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి పలు సమీక్షలు, కార్యక్రమాలతో శుక్రవారం బిజీ బిజీగా గడిపారు. హైదరాబాద్‌లోని సచివాలయం లో ఆయన స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన ప్రాథమిక డిజైన్ల ను పరిశీలించారు. ఆ డిజైన్లకు ఆర్కిటెక్ట్‌లకు పలు సూచనలు చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ డిజైన్ల విషయంలోనూ సీఎం పలు సూచనలు చేశారు. సూచించిన మార్పులతో వీలైనంత త్వరగా పూర్తిస్థాయి డిజైన్స్ నమూనాను రూపొందించాలని ఆదేశించారు. స్పీడ్‌పై వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ప్రతిష్టాత్మక వరల్డ్ ఫుడ్ ఫౌండేషన్ టాప్-2024 అవార్డు గ్రహీత డాక్టర్ సమరేందు మొహంతి, ప్రొఫెసర్ జానయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మతి భానుమూర్తి రచించిన "జయ సేనాపతి" నవలను సచివా లయంలో సీఎం ఆవిష్క రించారు. వీటితో పాటు జానపద కళాకారుడు కుమారస్వామి రచించిన 5 వేల చరణాలతో కూడిన ప్రపంచంలోనే అతిపెద్ద జానపద గీతాన్ని ముఖ్యమంత్రి పుస్తకరూపంలో విడుదల చేశారు.

ఆలయ విస్తరణకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోండి

వేములవాడ ఆలయ విస్తరణకు పనులు ప్రారంభించాలనీ, దానికి సంబంధించి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని అర్చకులకు సీఎం ఎ. రేవంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను వేములవాడ అర్చకులు కలిశారు. ఆయన్ను ఆశీర్వదించారు. ఆలయ విస్తరణకు రూ.50 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులున్నారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని సీఎం దృష్టికి వారు తీసుకెళ్లారు. వెంటనే ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టాలని సీఎం ఆలయ అర్చకులకు సూచించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం

అగ్రిగోల్డ్ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి హామి ఇవ్వడం పట్ల తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ సునీత హర్షం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ సంస్థ ఎక్కువ లాభాలు ఇస్తామని ప్రజలను నమ్మించి డిపాజిట్లను సేకరించి మోసం చేసిందని తెలిపారు. వారికి న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి బాధితుల సంఘం ప్రతినిధుల బృందం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు ఐదు లక్షల మంది ఉన్నారనీ, వారి నుంచి ఆ సంస్థ రూ.500 కోట్లను సేకరించిందనీ, తిరిగి చెల్లించే సమయంలో ఆ సంస్థ చేతులెత్తేసిందని సీఎంకు బాలమల్లేష్ వివరించారు. రాష్ట్రంలో ఆ సంస్థకు దాదాపు రూ.1000 కోట్లకుపైగా ఆస్తులున్నాయనీ, వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని వేలం వేసి మోసపోయిన బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలనీ, అగ్రిగోల్డ్ కంపెనీ వ్యవస్థాపక డైరెక్టర్లు, వారి కుటుంబ సభ్యుల బినామీ పేర్ల మీద ఉన్న అన్ని ఆస్తులను తక్షణమే అటాచ్ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారని తెలిపారు.



శ్రీపతి ల్యాబ్ ఫార్మా కంపెనీలో గ్యాస్ లీకేజీ

- పెద్దఎత్తున మంటలు

నవతెలంగాణ-చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులో గల శ్రీపతి ల్యాబ్ ఫార్మా కంపెనీలో శుక్రవారం ఉదయం రియాక్టర్ నుంచి గ్యాస్ లీకేజీ జరిగి పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. వెంటనే అక్కడ పనిచేస్తున్న కార్మికులు బయటకు పరుగులు తీయడంతో ప్రాణనష్టం తప్పింది. ఘటనపై సకాలంలో స్పందించిన చిట్యాల పోలీసులు ప్రమాద తీవ్రత పెరగకుండా చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. గతంలో కూడా ఈ కంపెనీలో ప్రమాదాలు జరిగాయని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కంపెనీ నుంచి వెలువడే కాలుష్యం వల్ల పంట పొలాలకు నష్టం వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ లీకేజీతో వచ్చిన మంటలతో దట్టమైన పొగ కమ్ముకోవడంతో తాము భయాందోళన చెందామన్నారు. కంపెనీపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంఘటనా స్థలాన్ని నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు, చిట్యాల ఎస్ఐ ఎన్.ధర్మ, నార్కట్‌పల్లి ఎస్ఐ శివ పరిశీలించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు.. 'ఎయిర్ బస్ బెలుగా' విమానం

నవతెలంగాణ-శంషాబాద్



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం భారీ విమానం దిగింది. మస్కట్ అంతర్జా తీయ విమానా శ్రయం ఎయిర్ బస్ ఎ 300-608 ఎస్‌టీడీ వేల్ ఆఫ్ స్కై (ఆకాశయాన తిమింగలం) థాయిలాండ్‌లో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరి మధ్యరాత్రి 12.17 గంటలకు శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండయింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ఇంత పెద్ద భారీ విమానం రావడం ఇది మూడోసారి. డిసెంబర్ 2022, ఆగస్టు 2023లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చింది. మళ్లీ ఇప్పుడు మరో విమానం వచ్చింది. 56.16 మీటర్ల పొడవు, ఎత్తు 17.25 మీటర్లు, రెక్కల పొడవు 44.84 మీటర్లు, వెడల్పు 7.7 మీటర్లు, బరువు 40 టన్నులు, 1650 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయగలదని యాజమాన్యం తెలిపింది.

జూరాల 42 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి
- పెరుగుతున్న వరద ప్రవాహం



నవతెలంగాణ -ధరూరు

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఆల్మట్టి, నారాయణ పూర్ డ్యాంల భారీగా వరద వస్తోంది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో 3లక్షల 20 వేల క్యూసెక్కు లు వస్తుం డటంతో ప్రాజెక్టు 42 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. 3లక్షల 10 వేల 453 క్యూసెక్కుల నీటిని జలాశయంలోనికి వదులుతున్నట్టు పీజేపీ అధికారులు తెలిపారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ల నుంచి 19వేల 580 క్యూసెక్కులను వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750, కోయిలసాగర్ 613, బీమా2 లిఫ్టు 750, లెఫ్ట్ కెనాల్‌కు 820, కుడి కెనాల్‌కు 620 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు.

రెడ్కో బాధ్యతలు స్వీకరించిన వీ అనీల

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ రెనెవెబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీరెడ్కో) వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా (వీసీఎమ్‌డీ)గా వావిళ్ల అనీల శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లోని ప్రధాన కార్యాలయంలో పూర్వ వీసీఎమ్‌డీ కే జానయ్య ఆమెకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించగానే ఆమె మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన అనీలకు శుభాకాంక్షలు తెలిపారు. తన బాధ్యతల నిర్వహణకు డిస్కం నుంచి సహాయ సహకారాలు కావాలని ఈ సందర్భంగా ఆమె సీఎమ్‌డీని కోరారు. దానికాయన సానుకూలంగా స్పందించారు.

వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులా..?

అధికారాలపై డీఎంకే ప్రశ్నలు..

- జేపీసీ రెండో సమావేశంలో ఏం జరిగింది?



న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడంపై డీఎంకే సహా పలు పార్టీలు అభ్యంతరం తెలిపాయి. అలాగే జిల్లా మేజిస్ట్రేట్‌లకు ఇస్తున్న అధికారాలపై కూడా ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించాయి. వివాదాలపై జిల్లా మేజిస్ట్రేట్లు ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రతిపక్ష ఎంపీలు నిలదీశారు. ఇది "ప్రయోజనాల సంఘర్షణ"కు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు.

వక్ఫ్ బిల్లు సవరణ కోసం ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రెండో సమావేశం శు క్రవారం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ అధ్యక్షతన దాదాపు 8 గంటలపాటు కొనసాగింది. ఈ సందర్భం గా ముంబయికి చెందిన ఆల్ ఇండియా సున్నీ జమియతుల్ ఉలమా, ఢిల్లీకి చెందిన ఇండియన్ ముస్లింస్ ఫర్ సివిల్ రైట్స్ (ఐఎంసీఆర్), ఉత్తరప్రదేశ్ సున్నీ వక్ఫ్ బోర్డు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ బోర్డు సభ్యులు తమ అభిప్రాయాలు వినిపించారు. వక్ఫ్ ఆస్తులపై సర్వే చేసి నిర్ణయాలు తీసుకునే తుది అధికారంతో పాటు జిల్లా కలెక్టర్లకు అనేక అధికారా లు ఇస్తున్నారని సంబంధిత వర్గాలు సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది మాత్రమే కాదు, ప్రతి పాదిత సవరణ ఉద్దేశంపై కూడా వాటాదారులు ప్రశ్నలు లేవనెత్తారు. ముస్లిం సంస్థలు చేపట్టిన ఆం దోళనలకు ప్రతిపక్షాలు కూడా మద్దతు తెలిపాయి.

విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య వాడీవేడి చర్చ

పీటీఐ సమాచారం ప్రకారం, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్‌పై బీజేపీ ఎంపీ దిలీప్ సైకియా చేసిన వ్యాఖ్యలతో విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య తీవ్ర చర్చకు దారితీశాయి. పౌరహక్కుల కోసం భారతీయ ముస్లింలు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ తరపున న్యాయవాది హాజరుకావడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సమయంలో గందరగోళం నెలకొంది.

విపక్ష సభ్యుల వాకౌట్

మహ్మద్ జావేద్ , ఇమ్రాన్ మసూద్ (కాంగ్రెస్ నాయకులు),అరవింద్ సావంత్(శివసేన-యూబీటీ), సంజయ్ సింగ్ (ఆప్), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం,)సహా రెండు వేర్వేరు ప్రకటనల సమయం లో న్యాయవాది హాజరుకావాలనే అంశంపై ప్రతిపక్ష సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఎ రాజా, ఎం మహమ్మద్ అబ్దుల్లా (డీఎంకే) ,మొహిబుల్లా (ఎస్పీ) ఉన్నారు.

విపక్ష సభ్యుల ఆందోళన

వక్ఫ్ చట్టంలో వక్ఫ్ ద్వారా యూజర్ ప్రొవిజ నింగ్ తొలగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో యూజర్ ప్రొవిజన్ ప్రకారం వక్ఫ్ నోటిఫై చేసిన లక్షకు పైగా ఆస్తుల యాజమాన్యం అస్థిరంగా మారుతుందని ప్రతిపక్ష సభ్యులు వాదించారు. 'యూజర్ బై వక్ఫ్' అనే సాక్ష్యాధార నియమాన్ని చట్టబద్ధంగా గుర్తించడం ద్వారా, నిరంతరం వక్ఫ్‌లుగా ఉపయోగించబడుతున్న చారిత్రక ప్రదేశాలు రక్షించబడతాయని కూడా వివరించారు.

సరైన రక్షణ లేనట్లయితే, అలాంటి మతపరమైన ప్రదేశాలు చివరికి కోర్టులకెక్కుతున్నాయని సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సభ్యులు మేధా కులకర్ణి, అసదుద్దీన్ ఒవైసీల మధ్య వాగ్వాదం కూడా జరిగింది. జేపీసీ తదుపరి సమావేశం సెప్టెంబర్ 5, 6 తేదీల్లో జరగనుండగా, జేపీసీ తొలి సమావేశం ఆగస్టు 22న జరిగింది.

వక్ఫ్ సవరణ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టారు?

వక్ఫ్ (సవరణ) బిల్లును ఆగస్టు 8న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. చర్చ తర్వాత, ఇది పార్లమెంటు ఉమ్మడి కమిటీకి పంపబడింది. దీనిలో ప్రభుత్వం ప్రతిపాదిత చట్టం మసీదుల పనితీరులో జోక్యం చేసుకునే ఉద్దేశం లేదని, ప్రతిపక్షాలు ముస్లింలే లక్ష్యంగా చేసుకుని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నాయి.

హెచ్‌ఏఎల్‌లో బీఎంఎస్‌పై హెచ్‌ఏడబ్ల్యూ కూటమి గెలుపు

- అభినందనలు తెలిపిన సీఐటీయూ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హెచ్‌ఏఎల్(హిందూస్తాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్)లో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బీఎంఎస్‌పై హెచ్‌ఏడబ్ల్యూయూ కూటమి 17 ఓట్ల మెజారిటీతో గెలవడం పట్ల సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. కూటమి గెలుపునకు సహకరించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌ఏఎల్‌లో మూడేండ్లుగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేయడం, సంస్థ పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహించడం వల్లనే హెచ్‌ఏడబ్ల్యూయూ కూటమి విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. హెచ్‌ఎఎల్ కార్మికుల్ని ఏకతాటిపై నడిపించి హక్కుల సాధన కోసం యాజమాన్యంపై ఐక్యపోరాటాలు నిర్వహించాలని హెచ్‌ఏడబ్ల్యూయూకు సూచించారు.


బీజేపీకి జేడీయూ షాక్

కులగణన నిర్వహించాల్సిందేనంటూ పట్టు

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో ప్రతిపక్షానికి జేడీయూ మద్దతు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కుల గణనపై కేంద్రంలోని అధికార బీజేపీకి ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షం జేడీయూ షాక్ ఇచ్చింది. కుల గణన నిర్వహించాల్సిందేనని పట్టు బట్టింది. పార్ల మెంటరీ కమిటీ తొలి సమావేశంలో కుల గణనపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్‌కు జేడీయూ మద్దతు పలికింది. జనాభా గణనలో కుల గణనపై చర్చ జరగాలన్న డిమాండ్‌ను మొదట డీఎంకే ఎంపీఆర్ బాలు లేవనెత్తారని, ఆ తరువాత కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్, జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్ డిమాండ్ చేశారు. ఓబీసీ సంక్షేమానికి సంబంధించిన పార్ల మెంటరీ కమిటీ తన మొదటి సమావేశంలో రాబోయే సంవత్సరపు ఎజెండాను నిర్ణయించడంపై చర్చించింది. జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్ మద్దతు పొందిన అనేక మంది ప్రతిపక్ష సభ్యుల నుంచి డిమాండ్ చేసిన తరువాత, కమిటీ చర్చించబోయే సబ్జెక్ట్‌లలో ఒకటిగా "కుల గణన"ను ఎంచుకుంది. సమావేశంలో 30 సబ్జెక్టుల జాబితాను ప్యానెల్ ముందుంచారు. డీఎంకే ఎంపీ టీ.ఆర్ బాలు కుల గణనపై చర్చ అవసరమని లేవనెత్తారు. ఆయనకు కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ మద్దతు పలికారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న జనాభా



గణనకు సన్నాహకాల పరిస్థితిపై హోం మంత్రిత్వ శాఖ నుంచి కమిటీ తప్పనిసరిగా వివరణ కోరాలని ఠాగూర్ అన్నారు. ఆయనకు టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ మద్దతు పలికారు. విజయవంతమైన గణనను నిర్వహించి, ఫలితాలను ప్రచురించిన బీహార్‌ను ఉదాహరణగా చెబుతూ, దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేయాల్సిన అవసరం ఉందని జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్ అన్నారు. సమస్యను లోతుగా మూల్యాంకనం చేయాలని ప్యానెల్‌కు ఆయన తెలిపారు.

జనాభా గణనతో పాటు కుల గణన కూడా చేయాలా వద్దా అనే అంశంపై చర్చ జరగాలని కోరారు. జనాభా గణనను చర్చించే అంశాల జాబితాలో చేర్చడానికి కమిటీ అధ్యక్షుడైన గణేష్ సింగ్ అంగీకరించినట్లు తెలిసింది. పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కూడా ప్రతిపక్ష సభ్యులు ఓబీసీల కోసం జాతీయ కమిషన్‌ను కూడా చర్చా జాబితాలో సబ్జెక్ట్‌గా చేయాలని డిమాండ్ చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నెల ప్రారంభం లో పునర్నిర్మించిన ఈ కమిటీలో 30 మంది ఎంపీలు ఉన్నారు. బీజేపీ ఎంపీ గణేష్ సింగ్ నేతృత్వంలో 2024-25 మధ్యకాలంలో చర్చించే సబ్జెక్టుల ఎంపికపై చర్చించేందుకు మొదటి సమావేశాన్ని నిర్వహించారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) ప్రభుత్వంలో బీజేపీకి జేడీయూ కీలక మిత్రపక్షం. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్లు గెలుచుకోవడంతో సొంతంగా మెజారిటీకి దూరమైన తరువాత ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ తన మిత్రపక్షాలపై ఆధారపడింది. బీజేపీకి 12 మంది ఎంపీలతో జేడీయూ, 16 మంది ఎంపీలతో టీడీపీ కీలక కూటమి పార్టీలుగా ఉన్నాయి. 2021లో జరగాల్సిన దశాబ్ద జనాభా గణన ఆలస్యమైంది. ఎప్పుడు నిర్వహించాలనే దానిపై కేంద్ర ప్రభుత్వం ఇంకా ఒక స్పష్టతకు రాలేదు. కుల కాలమ్‌ను చేర్చడానికి డేటా సేకరణను విస్తరించడానికి చురుకైన చర్చలు జరుగుతున్నాయి. బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్‌తో పొత్తులో ఉన్న జేడీయూ రాష్ట్రంలో కులాల సర్వే నిర్వహించింది. ఎన్‌డీఏలో తిరిగి చేరినప్పటికీ సామాజిక న్యాయం అంశమైన దేశవ్యాప్త కుల గణన డిమాండ్ నుంచి వెనక్కి తగ్గబోమని జేడీయూ పునరుద్ఘాటించింది. తొలి నుంచి కుల గణనను ప్రతిపక్ష ఇండియా బ్లాక్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కూడా లేవనెత్తాయి. గత నెలలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

కరెంటు పోల్స్‌పై కేబుల్, నెట్ వైర్లు తొలగించండి



- లేకుంటే చర్యలు తప్పవ్...

:ఆపరేటర్లకు టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసుకున్న అనవసర కేబుల్స్, ఇతర వస్తువుల్ని తొలగించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ విజ్ఞప్తి చేశారు. లేకుంటే సంస్థ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలపై అడ్డదిడ్డంగా సాధారణ ప్రజలకు ప్రాణాంతకంగా మారిన కేబుల్స్‌ను తొలగించాలని జులై 27, ఆగస్టు 7, 28 తేదీల్లో సమావేశాలు నిర్వహించి కేబుల్ సంస్థలు, ఇంటర్నెట్ ప్రొవైడర్ల యాజమాన్యాలకు తెలిపామన్నారు. ఆగస్టు 7 న జరిగిన సమావేశంలో ప్రధాన రహదారుల్లో వారం లోగా, ఇతర ప్రధాన రహదారుల్లో రెండు వారాల్లోగా నిబంధనల ప్రకారం కేబుల్స్ అమర్చేలా చర్యలు తీసుకోవాలని ఆపరేటర్లకు చెప్పామన్నారు. సమావేశాల్లో అంగీకరించిన విధంగా కొంత మంది కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు కేబుల్స్‌ను తొలగిచట్లేదని శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కరెంటు పోల్స్ మీద కెపాసిటీకి మించి కేబుల్స్, కేబుల్ బండిల్స్, వివిధ ఆకారాల్లో వున్న టెలికాం పరికరాలు వేలాడదీయడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి ఫలితంగా షార్ట్ సర్క్యూట్‌లు జరిగి, విద్యుత్ ప్రమాదాలు సైతం జరిగాయని వివరించారు. కరెంటు పోల్స్‌పై అదనపు భారం పడి పోల్స్ వంగిపోతున్నాయనీ, కేబుల్స్ చిందరవందరగా ఫుట్‌పాత్‌లపై పడి బాటసారులకు ఇబ్బందికరంగా, ప్రమాదంగా ఉంటున్నాయని తెలిపారు. పోల్ మొత్తం కేబుల్స్‌తో చుట్టి ఉండటంతో విద్యుత్ సిబ్బంది పోల్స్ మీద మరమ్మతులు చేపట్టడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేబుల్, ఇంటర్నెట్ వినియోగదారులకు ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశ్యంతో ఆయా సంస్థలకు తగినంత సమయం ఇచ్చామనీ, ఇక ప్రత్యక్ష కార్యాచరణకు తామే దిగి, కేబుల్స్ తొలగిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా కరెంటు స్థంభాలకు కట్టిఉన్న కేబుల్స్‌ను విద్యుత్‌శాఖ సిబ్బంది తొలగించారు.

పరిమితికి మించి రాష్ట్రాలు రుణాలు తీసుకోవచ్చా..లేదా ?

ఐదుగురు సభ్యులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు సుప్రీంలో కేరళ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితికి మించి రుణాలను తీసుకోవడానికి రాష్ట్రానికి హక్కు వుందా లేదా అని పరిశీలించేందుకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ కేరళ ప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఎదుట కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ ప్రస్తావన చేశారు. కేరళ ప్రభుత్వం తొలుత దాఖలు చేసిన దావా ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్‌లో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కె.వి.విశ్వనాథ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు గురించి ప్రస్తావించింది. దాన్ని పరిశీలించేందుకు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అంగీకరించారు. అయితే ఈ ప్రస్తావ-నతో కొన్ని ప్రాథమిక ప్రశ్నలు తలెత్తాయి. ఆర్థిక వికేంద్రీకరణ అనేది భారత సమాఖ్యవాదంలో ఒక అంశమా, రాష్ట్రాలపై నికర రుణ పరిమితులను విధిస్తూ కేంద్రం నియంత్రణలు తీసుకువచ్చినట్టైతే అది సమాఖ్యవాదం సూత్రాలను ఉల్లంఘిస్తుందా అనే ప్రశ్నలను ఈ ప్రస్తావన లేవనెత్తింది. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ ఆర్థిక ఆంక్షలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ పట్ల భిన్న వైఖరిని ప్రదర్శిస్తున్నాయా లేదా అనేది కూడా పరిశీలించాల్సిందిగా కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. కేంద్రం విధించిన రుణ ఆంక్షలు, ఆర్‌బిఐ నిర్వహించే పాత్ర, విధులతో ఘర్షణపడుతున్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగ బెంచ్‌ను కోరింది. తమ రుణ పరిమితులను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నియంత్రిస్తోందంటూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన కేసుపై ఈ వాదనలు సాగుతున్నాయి. ఈ ఆంక్షల వల్ల రాష్ట్రం ఆర్థిక అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ సర్కార్ చెబుతోంది. వేతనాలు చెల్లించలేకపోతున్నామని, పెన్షన్లు ఇవ్వలేకపోతున్నామని, ఇతర ముఖ్య అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నామని తెలిపింది.

బిజినెస్

కోటి పాలసీల జారీ లక్ష్యం

- తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు వ్యాపారం : పిబి పార్ట్‌నర్స్ వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఒక్క కోటి పాలసీలు జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పాలసీ బజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ బ్రాండ్ పిబి పార్ట్‌నర్స్ మోటార్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ అభిమన్యు శర్మ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన ఆ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ అమిత్ భడోరియాతో కలిసి మీడియాతో మాట్లాడారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 65 లక్షల పాలసీలను విక్రయించామన్నారు. కాగా.. తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు పాలసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమకు దేశంలో 1.3 కోట్ల బిజినెస్ పార్ట్‌నర్లు ఉన్నారన్నారు. 2027-28 నాటికి వైజాగ్, తిరుపతి, కోయంబత్తూర్ నగరాలతో సహా దక్షిణ భారతదేశంలో దాదాపు 17-18 కార్యాలయాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్‌లో 25 మంది ఉద్యోగులతో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఫిన్‌టెక్ రంగానికి మద్దతు

- ప్రధాని మోడీ వెల్లడి

ముంబయి : ఫిన్‌టెక్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఏంజిల్ ట్యాక్స్‌ను రద్దు ద్వారా గత పదేళ్లలో ఈ రంగం 31 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. శుక్రవారం ముంబయిలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2024' కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయటంలో ఫిన్‌టెక్ రంగం కీలకపాత్ర పోషించిందన్నారు. ఫిన్‌టెక్ సంస్థలతో ఆర్థిక సేవల విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు మధ్యనున్న అంతరాన్ని తగ్గించిందన్నారు. ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేయడంలో డిజిటల్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు.

రియల్‌మీ 13 సిరీస్ 5జి విడుదల



న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీదారు రియల్‌మీ భారత్‌లో కొత్తగా రియల్‌మీ 13 సిరీస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. 5జితో మద్దతుతో దీన్ని అందిస్తుంది. 6.67 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో ఆవిష్కరించింది. 50ఎంపి సోనీ ఎల్‌వైటి600 మెయిన్ కెమెరా, 2ఎంపి మోనోక్రోమ్ సెన్సార్, 16ఎంపి సెల్ఫీ కెమెరా ఫీచర్లుగా ఉంది. రియల్‌మీ13 ప్లస్5జి ప్రారంభ వేరియంట్ 8జిబి, 128జిబి ధరను రూ.17,999గా ప్రకటించింది. ప్రస్తుతం ప్రీబుకింగ్స్ తెరిచినట్లు.. సెప్టెంబర్ 6 నుంచి డెలివరీలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొంది.

విటమిన్ డి లోపంతో వెన్ను, మెడ నొప్పి

- డాక్టర్ భక్తియార్ చౌదరి

హైదరాబాద్ : ప్రపంచంలో లక్షలాది మంది తమ జీవితంలో ఏదో ఒక సమయంలో వెన్ను, మెడ నొప్పితో బాధపడుతూ ఉంటారని, దీనికి 'విటమిన్ డీ' లోపమే కారణమని ప్రముఖ స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ మేజర్ డాక్టర్ ఎస్ భక్తియార్ చౌదరి తెలిపారు. పాఠశాల పిల్లలు, గృహిణులు, సాయుధ దళాల సిబ్బంది, వివిధ వృత్తులలో ఉన్న రోగులకు నలభై ఏళ్ల చికిత్స అందించిన అనుభవంతో పది వేల మందిని అనవసర శస్త్రచికిత్సల నుంచి రక్షించానని ఆయన మీడియాతో తెలిపారు. నివారణ వ్యూహాల ద్వారా శస్త్రచికిత్సలను నిరోధించవచ్చని చెప్పారు.

ఎడెల్‌వీస్ లైఫ్ 99.23 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 లో 99.23 శాతం అత్యధిక క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని నమోదు చేసినట్లు ఎడెల్‌వీస్ లైఫ్ వెల్లడించింది. ఇది కంపెనీ 13 ఏళ్ల చరిత్రలోనే రికార్డ్ అని ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సుమిత్ రాయ్ పేర్కొన్నారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో అనేది ఖాతాదారులకు సేవలందించడంలో ముఖ్యమైన మార్క్ అని తెలిపారు. పాలసీదారుడికి అవసరమైన సమయంలో వారితో కంపెనీ నిలబడుతుందా లేదా అనే దాన్ని ఇది సూచిస్తుందన్నారు.

మోగ్లిక్స్ తదుపరి రోజు డెలివరీ సేవలు

హైదరాబాద్ : బి2బి ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అయిన మోగ్లిక్స్ తమ నెక్ట్-డే డెలివరీ సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది బి2బి విభాగంలో ఒక గొప్ప పురోగతిగా నిలుస్తుందని పేర్కొంది. హైదరాబాద్ సహా దేశంలోని 12 ప్రధాన నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. రాబోయే ఆరు నుండి పన్నెండు నెలల్లో 40 నగరాలకు విస్తరించనున్నామని మోగ్లిక్స్ వ్యవస్థాపకుడు, సిఇఒ రాహుల్ గార్గ్ తెలిపారు.

వోల్టా-వార్కస్ భాగస్వామ్యం



హైదరాబాద్ : హెయిలింగ్ యాప్ వోల్టా, ఇవి స్కూటర్ తయారీదారి సంస్థ వార్కస్‌తో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థలు వచ్చే ఐదేళ్లలో వోల్టా ఫ్లీట్‌లోకి లక్ష విద్యుత్ స్కూటర్లను ప్రవేశ పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. రైడ్ హెయిలింగ్ మార్కెట్‌లో వోల్టా ఒక ఇవి ఎకోసిస్టమ్ రూపొందిస్తూ పర్యావరణానికి మరింత ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తుందని వోల్టా సిఇఒ రాజా విక్రమ్ పేర్కొన్నారు. పట్టణ ప్రయాణాన్ని పరిశుభ్రంగా, మరింత సమర్థవంతంగా చేయడానికి ఇది ఒక తొలి అడుగు అని వార్కస్ వ్యవస్థాపకులు రామ్ వేమిరెడ్డి అన్నారు.

ఆర్థిక ఇబ్బందుల్లో స్పైస్‌జెట్..!

న్యూఢిల్లీ : చౌక ధరల విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి జారుకుంది. కొంతమంది క్యాబిన్ క్రూ సిబ్బందిని మూడు నెలల పాటు సెలవులపై పంపాలని నిర్ణయించుకుంది. ఈ కాలంలో వారికి ఎలాంటి జీతాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన వచ్చిందని స్పైస్‌జెట్ ప్రతినిధి పేర్కొన్నారు. 150 మంది క్యాబిన్ సిబ్బందిని తాత్కాలికంగా మూడు నెలల పాటు సెలవులో వెళ్లాలని కోరినట్లు తెలిపారు. ప్రయాణికుల నుంచి డిమాండ్ లేమి, విమానాల సంఖ్య తగ్గడం తదితర కారణాలతో పాటు సంస్థ దీర్ఘకాలిక స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

యూనియన్ బ్యాంక్‌తో టికెఎం భాగస్వామ్యం

బెంగళూరు : ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్‌తో ప్రముఖ ప్రీమియం కార్ల కంపెనీ టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. తమ వాహన కొనుగోలుదారులకు సులభ, ఆకర్షణీయ రుణాలు అందించేలా ఒప్పందం చేసుకున్నట్లు టికెఎం వెల్లడించింది. ఆన్‌రోడ్ ధరలో తమ వినియోగదారులు 90 శాతం వరకు రుణాలు పొందవచ్చని టికెఎం సేల్స్ అండ్ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్ సబరి మనోహర్ పేర్కొన్నారు. టికెఎంతో భాగస్వామ్యం సంతోషంగా ఉందని యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు.

ఈడీకి ఉద్యోగ విరమణ అభినందనలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీజీఎస్‌ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ చేశారు. శుక్రవారం రాణిగంజ్ డిపోలో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు దంపతులను సంస్థ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఆయన సేవల్ని కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీజీఎస్‌ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ అండ్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మహ్మద్ హిదయత్ అలీ, మహ్మద్ ఆరిఫ్, దుబ్బాక యాదయ్య, పీ సుభాష్, టీడీ రావు, ఎస్ సురేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



'దేవాదుల'కు 60 టీఎంసీల కేటాయింపు

2026 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి

సోనియా చేతుల మీదుగా ప్రారంభోత్సవం

- కాలువల మెయింటెనెన్స్‌కు రూ.1,100 కోట్ల నిధులు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- తుపాకులగూడెం వద్ద మంత్రులు పొంగులేటి, సీతక్కతో కలిసి పనుల పరిశీలన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేవాదుల ప్రాజెక్టుకు 60టీఎంసీల నీటి కేటాయింపులకు కృషి చేస్తామని, 300 రోజులపాటు ఎత్తిపోతలు నడిచేలా చర్యలు తీసుకోనున్నట్టు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్‌హౌజ్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదుల ప్రాజెక్టు పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును 2026 మార్చిలోపు పూర్తి చేసి సోనియాగాంధీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు చెప్పారు. పదేండ్లుగా మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు నీటిపారుదల శాఖను నాశనం చేశారన్నారు. కమిషన్‌లకు కక్కుర్తి పడి ప్రాజెక్టులను నిర్మించి, దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను తాకట్టుపెట్టి జేబులు నింపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు.. ప్రాజెక్టు కూలిపోయిందని, ఇంతకంటే సిగ్గు చేటు మరొకటి లేదన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుండి తొలుత 170 రోజులపాటు ఎత్తిపోతలు చేసి 39 టీఎంసీల నీటిని వినియోగించుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు. సమ్మక్క బ్యారేజీ నిర్మాణం నేపథ్యంలో గోదావరి జలాలు అందుబాటులో ఉంటున్నాయని, 300 రోజులపాటు ఎత్తిపోతలు చేసి 60 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చని, ఇందుకు ప్రయత్నాలు చేయడం ప్రారంభించామని, పొరుగు రాష్ట్రం చత్తీస్‌గఢ్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆ పనిపై ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్‌ఓసీ తీసుకొని దేవాదుల ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీటిని కేటాయిస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టులో పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులను వారం రోజుల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఆదేశించారు. నీటిపారుదల శాఖలో 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను నియమిస్తున్నామని, త్వరలోనే వారందరూ విధుల్లో చేరుతారని చెప్పారు. 1,800 మంది లస్కర్లను నీటిపారుదలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడానికి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తున్నట్టు తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాలువల్లో పూడిక చేరి, చెట్లు మొలిచి సాగునీరు చివరి ఆయకట్టుకు పోయే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించి కాలువల మెయింటెనెన్స్‌కు రూ.1,100 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. భూ సేకరణతో తీవ్ర జాప్యం జరుగుతున్నందున ఆ సమస్యల పరిష్కారానికి ఒక ఐఏఎస్ అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులున్నా 'దేవాదుల'కు ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సమ్మక్క బ్యారేజీ నిర్మాణం తర్వాత మరో 5-6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేనాటికి రూ.14,000 కోట్ల పెండింగ్ బిల్లులున్నాయని, ఇప్పటికే రూ.6-7 వేల కోట్ల బకాయిలకు చెల్లింపులు చేసినట్టు చెప్పారు. దేవాదుల మూడో దశలోని టన్నెల్ నిర్మాణపు పనులను నవంబర్ 15లోపు పూర్తి చేయాలన్నారు.

రామప్ప-లక్నవరం లింకు కాలువను సత్వరమే పూర్తి చేయాలి : మంత్రి సీతక్క

దేవాదుల ప్రాజెక్టులో భాగంగా రామప్ప-లక్నవరం లింకు కాలువకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేసి కాలువల పనులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కోరారు. రామప్ప నుంచి ఇంచెర్ల, జాకారం చెరువులను నీళ్ల నింపాలన్నారు. ఏటూర్‌నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల్లో లిఫ్టులు ఏర్పాటు చేయాలన్నారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టు కింద కన్నాయిగూడెం, తుపాకుల గూడెం రైతులు భూములు కోల్పోయారని, వారిని నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు.

సమ్మక్క బ్యారేజీ నుంచి ఈ మూడు మండలాలకు కాలువల ద్వారా సాగునీరందించేలా ప్రణాళిక రూపొందించి రైతులకు ప్రయోజనం కలిగించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి వైస్‌చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, యశస్వినీరెడ్డి, కెఆర్ నాగరాజు, డాక్టర్ మురళీనాయక్, నీటిపారుదల శాఖ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్సీ అనిల్‌కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, నీటిపారుదల శాఖ ములుగు, వరంగల్ సీఈలు విజయభాస్కర్, అశోక్‌కుమార్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పురుగుల అన్నం పెడుతుండ్రు

- జాతీయ రహదారిపై పాలమాకుల కేజీబీవీ విద్యార్థినుల ఆందోళన
- సీఎం స్పందించి పరిష్కరించాలని నినాదాలు
- వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తాం : డీఈఓ
- వెంటనే పరిష్కారించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్



నవతెలంగాణ- శంషాబాద్

పురుగుల అన్నం పెడుతున్నారని, తాగునీటి సౌకర్యం కల్పించడం లేదని ఆరోపిస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల కేజీబీవీ విద్యార్థినులు జాతీయ రహదారిపై బైటాయించి ధర్నా నిర్వహించారు. 'సీఎం రావాలి-న్యాయం చేయాలి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హాస్టల్‌లో నిర్వహణ లేక దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. పురుగుల అన్నం పెడుతున్నారని, అడిగిన వారిపై కారంతో దాడి చేస్తున్నారని, టీచర్ల వేధింపులు తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. మినరల్ వాటర్‌కు బదులు బోరు వాటర్ ఇస్తున్నారన్నారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా డీఈఓ సుషీందర్ రావు, శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ ఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులను సముదాయించే ప్రయత్నం చేశారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో సమస్యలు తీరుస్తామని డీఈవో సుశింధర్ రావు హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్

కేజీబీవీలో విద్యార్థుల ధర్నా గురించి తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు కేవై ప్రణయ్.. అక్కడికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న పరిస్థితుల గురించి విద్యార్థులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్తూర్బా బాలికల వసతి గృహంలో విద్యార్థినులు సమస్యలతో సతమతమవుతున్నారని, ఉద్దేశపూర్వకంగానే టీచర్లు విద్యార్థినులను వేధిస్తున్నారని అన్నారు. కేజీబీవీలో టీచర్ల మధ్య ఆధిపత్య పోరు సమస్యలకు కారణమని, పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో సమస్య ముదిరి విద్యార్థుల ప్రాణాల మీదికి వస్తున్నదన్నారు. కుల వివక్ష పాటిస్తున్నట్టు విద్యార్థినులు తమతో చెప్పారని, సమస్యలు అడిగితే బూతులు తిడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులను, కుటుంబాన్ని వదిలి టీచర్లే తల్లిదండ్రులుగా భావించి ఉంటున్న విద్యార్థినులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అనుమానాస్పద స్థితిలో నర్సు మృతి

సెవెన్‌హిల్స్ ఆస్పత్రి, పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

- ఆస్పత్రి యాజమాని అదుపులోకి.. మరో వ్యక్తిపై కుటుంబీకుల ఫిర్యాదు




నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ప్రయివేటు ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న నర్సు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం జరిగింది. కాగా నర్సు మృతిపట్ల కుటుంబీకులు, బంధువులు సదరు ప్రయివేటు ఆస్పత్రి ఎదుట, పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. దాంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామానికి చెందిన మమత (23) బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీలో అద్దెకుంటూ బాన్సువాడ సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తుంది. శుక్రవారం సాయంత్రం ఆమె అద్దె ఇంటికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఆమెను భుజంపై వేసుకొని ప్రభుత్వ ఆస్పత్రిలో వదిలేసి వెళ్లిపోయాడు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు పరీక్షలు చేయగా అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మమతను ఎవరో హత్య చేసి ఆస్పత్రిలో పడేశారంటూ హత్య చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని బరంగెడ్గి గ్రామస్తులు భారీ ఎత్తున పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి రాత్రి 8 గంటల వరకు ఆందోళన చేపట్టారు.

నర్సు హత్య వెనుక సెవెన్ హిల్స్ ఆస్పత్రి యాజమాన్యమే బాధ్యత వహించాలంటూ వీరి కనుసైగల్లోనే హత్య జరిగిందని, ఆస్పత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్లారెడ్డి బోధన్ వెళ్లే రహదారిపై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా సెవెన్ హిల్స్ ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. విషయం తెలుసుకొని రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మెన్ కాసుల బాలరాజు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి ఆరా తీశారు. పోలీసు ఉన్నత అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తానంటూ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని బాన్సువాడ టౌన్ సీఐ కృష్ణ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా, ఆస్పత్రి యజమాని ప్రవీణ్‌రెడ్డిని ముందస్తు చర్యగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ప్రశాంత్ అనే యువకునిపై కుటుంబ సభ్యులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

రోజుకు వెయ్యి చెల్లించండి

కౌంటర్ వేసే వరకు చెల్లించాలి : హైకోర్టు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన 3.7 ఎకరాలను ఐఏఎంసీ ప్రభుత్వం కేటాయించడాన్ని సవాలు చేసిన కేసుల్లో ప్రభుత్వం కౌంటర్లు దాఖలు చేయకపోవడంతో హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. భూకేటాయింపుతోపాటు ఏటా రూ. 3 కోట్లు నిర్వహణ నిమిత్తం నిధుల కేటాయింపు, ప్రభుత్వ కేసులను ఐఏఎంసీకి ఇవ్వాలన్న ప్రభుత్వం 2021లో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఇద్దరు న్యాయవాదులు పిల్స్ వేశారు. ఈ కేసుల్లో ప్రభుత్వం కౌంటర్ వేయలేదు. గడువు కావాలని కోరడంతో జస్టిస్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలోని బెంచ్ అభ్యంతరం చెప్పింది. కౌంటర్ వేయకుండా కాలయాపన చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. విచారణను వచ్చే నెల 20కి వాయిదా వేస్తున్నామనీ, ఈలోగా కౌంటర్ వేయాలనీ, కౌంటర్ వేసే వరకు రోజుకు రూ.1000 చొప్పున స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఫిరాయింపుదారులపై కేఏ పాల్ పిల్

చట్టసభల సభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడటంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ వ్యక్తిగత హోదాలో పిల్ దాఖలు చేయడంపై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పింది. ఈ అభ్యంతరాన్ని కొట్టేయాలని శుక్రవారం పాల్ వ్యక్తిగత హోదాలో చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌ను కోరారు. ఈ వ్యవహారంపై ఎలక్షన్ పిటిషన్లు ఉండగా పిల్ వేయడమేంటని హైకోర్టు పాల్‌ను ప్రశ్నించింది. అవి పొలిటికల్ పిటిషన్లనీ, ఇది ప్రజాప్రయోజన పిటిషన్ అని పాల్ జవాబు చెప్పారు. విచారణను సెప్టెంబరు ఒకటి నాటికి వాయిదా పడింది

కోర్టు ధిక్కార కేసు విచారణకు రండి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ సొసైటీ అక్రమాలపై నివేదిక ఇవ్వాలన్న గత ఉత్తర్వులను అమలు చేయని స్టేట్ కోపరేటివ్ సంఘాల రిజిస్ట్రార్ కె.హరిత వచ్చే నెల 27న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. జూబ్లీహిల్స్ హౌసింగ్ సహకార సంఘం మాజీ కార్యదర్శి ఎ.మురళీముకుంద్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ భాస్కర్‌రెడ్డి పై ఉత్తర్వులు జారీ చేశారు.

న్యాయవాది చైతన్యపై దాడి ఖండించిన బార్ కౌన్సిల్

సంగారెడ్డి కోర్టులో ఓ కేసులో తన వాదనలు వినిపించిన లాయర్ చైతన్యపై వ్యతిరేక వర్గానికి చెందిన వారు దాడి చేయడాన్ని స్టేట్ బార్ కౌన్సిల్ ఖండించింది. దాడికి బాధ్యులైన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలనీ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చేయాలని సమావేశం తీర్మానించినట్టు కౌన్సిల్ వైస్ చైర్మెన్ సునీల్ గౌడ్, ఆలిండియా బార్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

సీపీఎస్, యూపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

- 1న పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాలకు టాప్ర మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్), ఏకీకృత పెన్షన్ స్కీం (యూపీఎస్)ను రద్దు చేయాలనీ, పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల సంఘం (టాప్ర) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీపీఎస్‌లో కొన్ని మార్పులు చేసిందనీ, దానివల్ల ఉద్యోగులకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు. వచ్చేనెల ఒకటిన తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో తాము పాల్గొంటామనీ, హైదరాబాద్‌లోని అమర వీరుల స్థూపం వద్ద నిరసనలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు.

ప్రజావాణికి 680 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 680 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు 215, విద్యుత్ శాఖకు98, రెవెన్యూ శాఖకు 94, మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి 90, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 64, ఇతర శాఖలకు 119 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

వాష్‌రూములో రహస్య కెమెరాలు

- ఏపీలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహంలో కలకలం



అమరావతి : కృష్ణా జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు అర్ధరాత్రి సమయంలో ఆందోళనకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మహిళా కమిషన్ సుమోటోగా కేసు తీసుకుంది. విద్యార్థి సంఘాలు ఉద్యమించాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ ఘటనను తీసుకెళతామని విద్యార్థులు తెలిపారు. పోలీసులు మాత్రం రహస్య కెమెరాలు ఏవీ దొరకలేదని చెప్తున్నారు. గుడివాడ మండలం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్‌రూమ్‌లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు. ఓ విద్యార్థిని సాయంతో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై వారం రోజుల క్రితమే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సాక్ష్యాలు కావాలంటూ చర్యలు తీసుకోకపోవడంతో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము మూడు గంటల వరకూ సెల్‌ఫోన్ టార్చ్ లైట్లు వేస్తూ వసతి గృహం వద్దే నిరసనకు దిగారు. వర్షంలోనూ ఆందోళన కొనసాగిం చారు. 'ఉయ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనకు కారణమైన విజయ్‌పై విద్యార్థులు దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు మాట్లాడు తూ, 'వాష్‌రూమ్‌లో కెమెరాలు అమర్చి వీడియోలు తీశారు. ఆ వీడియోలను అమ్ముకుంటున్నారు' అని వాపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విజయ్‌ను విచారించి కేసు నమోదు చేసి అతడి ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆందో ళన చేస్తున్న విద్యార్థులను అదుపు చేశారు. బాలికల వసతి గృహంలో హిడెన్ కెమెరా గుర్తించార ంటూ 'ఎక్స్' వేదికగా కొందరు విద్యార్థులు పోస్టులు పెట్టారు. విద్యార్థినులకు సంబంధించి దాదాపు 300 వీడియోలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సెప్టెంబర్ మూడో తేదీ వరకూ కళాశాలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది.

విద్యార్థి సంఘాల ఆందోళన

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వసతి గృహంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, విద్యార్థి సంఘాల నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

సూరారం విలేజ్ ఫీడర్లో కొత్త సర్వీస్ కనెక్షన్లు మెయింటెనెన్స్ పనుల కోసం ఉదయం 10.30 నుంచి 11.00 గం వరకు 60 గజాలు, సూరారం కాలనీ, ఆర్జీకె బ్లాక్స్,మరాఠీ బస్తీలలో ఉదయం 11.00 నుంచి 11.30 గంటల వరకు బహదూర్‌పల్లి గ్రామం, రాత్రి 11.30 నుంచి 2.00 గంటల వరకు 60గజాలు, సాయి పూజా కాలనీ, పోలీస్ స్టేషన్, చంద్రశేఖర్ రెడ్డి కాలనీలలో రాత్రి 12.00గం నుంచి 12.30ఏం వరకు గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్, జగన్ వెంచర్, మోడీ బిల్డర్స్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని డిపి పల్లి విద్యుత్ శాఖ ఏ.ఈ.ఎస్ సురేందర్ రెడ్డి తెలిపారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలో, పద్మావతి నగర్‌లో గల సున్నం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఇండ్లను నిర్మించిన నిర్మాణదారులకు కూకట్‌పల్లి రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి కోర్టు ఉత్తర్వుల మేరకు శుక్రవారం నాడు నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండల రెవిన్యూ అధికారి ఆర్.ఐ. మాట్లాడుతూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి ఇరిగేషన్ అధికారులతో, స్థానిక పోలీసులు కలిసి సున్నం చెరువు పరివాహక ప్రాంతాలలో నిర్మించిన ఇండ్ల యజమానులకు ఈ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. మొత్తం జాబితాలో 89 మంది పేర్లు ఉండగా అందులో శుక్రవారం నాడు కొంతమందికి అందజేశామన్నారు. మిగతా నోటీసులు కూడా రెండు మూడు రోజుల్లో అందజేస్తామని తెలిపారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రిజిస్ట్రేషన్ ఇండ్లకు నోటీసులు జారీ చేయడం బాధాకరం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్‌తో కలిసి హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా నివాసాలు ఉంటూ.. జీవనం గడుపుకుంటున్న తమ కడుపును కొట్టి ఇండ్లను కూల్చి వేస్తున్నారని అన్నారు. అనంతరం ఆయన స్పందించి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాజీవ్ గాంధీ నగర్ కాలనీ ఏర్పాటు జరిగిందన్నారు. 40 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్న పేద ప్రజల జోలికొస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్దర్ నగర్, పద్మావతి నగర్ ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసాలు ఉండేవారని తెలిపారు. అప్పటి నుంచి కూలీలకు వెళ్లి కష్టం చేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు జీవనం గడిపే ప్రాంతాలైన ఈ కాలనీలలో కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమన్నారు. హైడ్రాధికారులకు, బడా బాబులు చెరువులు, కుంటలు, కబ్జాలు చేసి భవంతులు నిర్మించు కుంటే వాటిని కూలగొట్టడం మర్చిపోయి పేదవారు నివసించే ప్రాంతాలలో కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు నాయకులు, పార్టీ లీడర్లతో ఫోటోలు దిగి స్థానికంగా బిల్డింగ్ల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని ఇలాంటి చర్యలకు పాల్పడితే పేద ప్రజలు తిరగబడతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఓరియెంటేషన్ డే..



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియెంటేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ గీత రచయిత, కవి శాసన మండలి సభ్యులు గోరేటి వెంకన్న, గౌరవ అతిథిగా వక్త డి.జి.రామ మూర్తి హాజరై... ఈ కార్యక్రమంని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని పెంచుకోవాలని, జ్ఞానమే తరగని సంపద అని, కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని అనుసరించి విద్యార్థులు ఎల్లప్పుడూ కష్టపడుతూ తమ పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ, ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. మౌనంగా ఉంటే ఎన్నో అడ్డంకులు వాటంతట అవే సర్దుకుంటాయని, మౌనం యొక్క విశిష్టతను తెలిపారు.అనంతరం గౌరవ అతిథి రామ మూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుండి నేటి వరకు వారికి బోధించిన గురువులనందరిని గుర్తుంచుకోవాలని, ముఖ్యంగా తమకోసం కష్టపడే తల్లి దండ్రులను ఎప్పటికి మరవద్దని తెలిపారు. అలాగే అమ్మ పై కవిత చెప్పి అందరికి తల్లి యొక్క విలువను గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.లోకనాథం మాట్లాడుతూ తమ కళాశాలను ఎంచుకున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు. శక్తివంచన లేకుండా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ విద్యార్థులకు అందచేస్తామని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డా. మోహన్ బాబు మాట్లాడుతూ తమ కళాశాల పై నమ్మకంతో తల్లిదండ్రులు తమ కళాశాలను ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివితే తర్వాత 40 సంవత్సరాలపాటు జీవితంలో సంతోషంగాగా తమ జీవనాన్ని కొనసాగించచ్చని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా.వెంకట్రావు మాట్లాడుతూ.. కళాశాలలో తగిన సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని తమ ప్రతిభను పెంపొందించు కోవాలని, విద్యార్థులు అందరూ తప్పక క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్నింటా వెన్నుదన్నుగా ఉంటామని, విద్యార్థులు అందుకు తగ్గ కృషి చేయాలని అన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీత రచయిత, కవి శ్రీ గోరేటి వెంకన్న లని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి. త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, ఎస్ఏ సి కన్వీనర్ శ్రీమతి శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



- బీఆర్ఎస్ యూత్ నాయకులు

కొలుకుల జైహింద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాస ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ,దాతలు,స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పొలాల బస్తీలో ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో.. నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఓ వ్యక్తికి డెంగ్యూ వ్యాధి సోకినట్లు గుర్తించారు. అనంతరం జైహింద్ మాట్లాడుతూ వర్షాకాల సమయంలో పలు అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ముఖ్యంగా దోమలు విజృంభిస్తుండడంతో పలు విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు.ప్రజలు డాక్టర్ల సలహాలు సూచనలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సుమారు 200 మంది పైగా పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్,సిస్టర్ లలిత, ఆశా వర్కర్లు కళ్యాణి, మౌనిక, శ్రీలత, గాయత్రి, రత్నమ్మ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చింతల్ సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి.భగత్ సింగ్ నగర్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, చంద్రనగర్, దుర్గయ్య నగర్, స్ఫూర్తినగర్ కాలనీ, ప్రాంతాలలో శనివారం ఉదయం 11 గం॥ నుంచి మధ్యాహ్నం 2 గం॥ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రాగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ.శంకర్ నాయక్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులను కోరారు.

వినాయక నిమజ్జనం పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వినాయక నిమజ్జనం పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికా గుప్తా, రాచకొండ డీసీపీ కరుణాకర్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 17 చెరువులు ఉన్నాయనీ, వాటిలో వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లును పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవటంతోపాటు నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను సైతం సిద్ధం చేసుకుని అందుకు అవసరమైన రూట్లలో రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలన్నారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఏర్పాట్లు చూడాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, కింది స్థాయి సిబ్బందితో మెడికల్ బందాలను ఏర్పాటు చేసి 24 గంటలు షిఫ్టుల వారీగా విధులు నిర్వహించేలా చూడాలనీ, అంబులెన్సులు అందుబాటులో ఉండేలా, అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లే దారి క్లియర్‌గా ఉండేలా చూడాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాలు ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎమర్జెన్సీ సందర్భంలో దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్‌లో ఉచితంగా ఫస్ట్ ఎయిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి సూచించారు. నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలనీ, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్తు శాఖ అధికారులు ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలనీ, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్తగా అందుబాటులో ఉంచడంతో పాటు నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిక్ డిపార్ట్‌మెంట్ అవసరమైన మేరకు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తూ, ప్రతి చెరువు దగ్గర లైన్ మెన్ ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి వారు చెరువుల వద్ద పొల్యూషన్ లెవెల్స్ చెక్ చేస్తూ ఉండాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలుకుని నిమజ్జనం పూర్తయే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనీ, మండపాల్లో అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగితే ఏవిధమైన నివారణా చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ప్రతి నిమజ్జన చెరువులకు ఒక నోడల్ ఆఫీసర్‌తో పాటు సంబంధిత శాఖల సిబ్బందితో కూడిన బందాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడంతోపాటు అదనంగా కొన్ని క్రేన్లను సన్నద్ధం చేయాలన్నారు. శామీర్‌పేట చెరువు దగ్గర అవసరమైన మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీసు, ట్రాఫిక్, మత్స్య వైద్య అగ్నిమాపక, అర్అండ్‌బీ, పొల్యూషన్, విద్యుత్, జలమండలి శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



- కార్పొరేటర్ బి.విజయశేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయశేఖర్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధి ఏపీహెచ్‌బీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులను స్థానిక కాలనీవాసులు బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ పనులు తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్యతోపాటు ప్రాంతాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు




నవతెలంగాణ-సిటీబ్యూరో

హాకీ లెండర్ మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఘనంగా క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని ఉద్యోగులకు 50 మీటర్స్, వాకింగ్, 100 మీటర్స్ వాకింగ్, 50 మీటర్స్ రన్, 100 మీటర్స్ రన్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, షార్ట్ పుట్, చెస్, వాలీబాల్, క్రికెట్ క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన ఉద్యోగులకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, నాలా కల్వర్టు పనులు పరిశీలన







- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా శాంతియుక్త వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు ఆదేశించారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి శుక్రవారం కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎన్నా చెరువును, సూరారం లింగం చెరువు ప్రాంతాలలో గణేష్ నిమజ్జన ప్రదేశాలను ఆమె పరిశీలించారు. నిమజ్జన ప్రదేశాలలో లైటింగ్, భారీ గేట్లు, క్రేన్లు ప్రత్యామ్నాయ విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై రూపొందించిన ప్రత్యేక మ్యాప్‌ను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జన ప్రదేశానికి వినాయక విగ్రహాలు నిర్దేశించిన రూట్ ద్వారా చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ ఉండాలని నిమజ్జనా ప్రాంతాలలో అనుభవజ్ఞులైన గజ ఈతగాళ్లను ఉంచాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగునీటితో పాటు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నాలా కల్వర్టు పనులు పరిశీలన..

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్‌లో నిర్మిస్తున్న నాలా కల్వర్టును నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి పరిశీలించారు. గత వర్షాకాలంలో వరదలు వచ్చి నాలా పరివాహక ప్రాంతాలు నీట మునిగి ఇండ్లల్లోకి నీళ్లు చేరాయని ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి తాను పరిశీలించామని అన్నారు. అప్పుడు మోకాళ్ళ లోతు వరద నీరు వచ్చి కాలనీలో చేరడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేస్తూ మేయర్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా నాలా కల్వర్టు పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్న అధికారుల పని తీరును అభినందించారు. మిగిలి ఉన్న కల్వర్ట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. త్వరలోనే గణేష్ నగర్, రామ్ రెడ్డి నగర్ మధ్య ఉన్న నాలా కల్వర్టు పనులను కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. నాలా పనులను పూర్తిచేసేలా సహకరించిన మేయర్‌ను స్థానికులు శాలువా కప్పి పూలదండతో సన్మానించారు.

ఈ కార్యక్రమాలలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ జి సురేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఎస్.ఈ చిన్నారెడ్డి, కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ వి.నరసింహ, ఏఎంసి ఉదయ్ కుమార్, ఈ.ఈ.లక్ష్మీ గణేష్, ఏ.ఎం.ఓ.హెచ్ కవిత, ఏ.ఈ మల్లారెడ్డి, టీపీఓ ప్రభావతి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకోవాలి మేయర్ గద్వాల విజయలక్ష్మి..

వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు, బేబీ పాండ్ ను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, జీహెచ్ఎంసీ పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి కొలను వెంటనే శుభ్రపరిచి కొత్తనీటితో నింపాలన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యం వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, పారిశుధ్య నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దన్నారు. శోభ యాత్ర జరిగే ప్రాంతాల్లో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్లు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, పారిశుధ్యం, ఎంటమాలజీ విభాగం, మెడికల్ అధికారులు, జీహెచ్ఎంసీ అన్ని శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ దృశ్య మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలి...

పర్యావరణ దృశ్య మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూకట్‌పల్లి బాలాజీ నగర్ డివిజన్‌లోని శ్రీ రంగధముని చెరువులో జరిగే నిమజ్జన కార్యక్రమ నిర్వహణ పనులను స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావుతో కలిసి జోనల్ కమిషనర్ ఆపూర్వ చౌహాన్, అన్ని శాఖల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి రమేష్, ఏఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ డిజీఎం శిరీష, మేనేజర్ సలోని, డిఈ స్వప్న, ఏంటోమాలజీ మహేందర్, ఎలక్ట్రికల్ ఎఈ, పోలీసు అధికారులు సీఐ ముత్తు, ఎస్.ఐ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్, రాంకీ సంస్థ మేనేజర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హయత్‌నగర్

ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. 2007బ్యాచ్‌కు చెందిన వెంకటేశ్వర్లు వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్‌గా పని చేశారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్‌గా పనిచేసిన జగదీష్ మాడ్గుల స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్‌గా వినోద్ కుమార్



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీ నగర్ నూతన ఇన్స్ స్పెక్టర్‌గా వినోద్ కుమార్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. 2009బ్యాచ్‌కు చెందిన ఇతను హైదరాబాద్ సిటీ నుంచి ఎల్బీ బి నగర్‌కు బదిలీ పై వచ్చారు. గతంలో ఇన్ స్పెక్టర్‌గా పనిచేసిన రామాంజనేయులు సైబర్ క్రైమ్‌కు బదిలీపై వెళ్లారు. నూతన ఇన్ స్పెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎల్బీ నగర్‌లో శాంతి భద్రత కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి సమాచారం ఉంటే 8712662304 తెలియజేయండి అని ఆయన చెప్పారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం

- ప్రతి ఉద్యోగికీ పదవి విరమణ తప్పదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని,ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన అర్జున్ ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సమతా ఇంద్రారెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసిన కోరని అర్జున్ ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదన్నారు.చిన్నారి విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్ది దేశానికి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,దేశానికి సేవ చేయటానికి విద్యార్థులను తీర్చి దిద్ది ఉత్తమ పౌరులుగా మార్చే ఉపాధ్యాయులేనన్నారు. దేశం అభివృద్ధి సంక్షేమ కోసం పనిచేయటం కోసం ఎంతో మంది సైనిట్సులను, సైనికులను, డాక్టర్లు, ఇంజనీర్లను తయారు చేసిన ఘనత ఉపాధ్యాయులకు దక్కుతుందని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని,తాను పదవిలో ఉన్న సమయంలో ప్రజలకు నిస్వార్థంగా చేసిన సేవ ఘనత ఉపాధ్యాయులకు దక్కుతుందని తెలిపారు. పదవి విరమణ సందర్భంగా బంధు మిత్రులు,స్నేహితులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్లు సూర్ణగంటి అర్జున్, వంగేటి ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,ఏనుగు రాంరెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు, పి.ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, గట్టుబమహిపాల్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెంగాణ-బడంగ్‌పేట్

కాంట్రాక్టర్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 19వ డివిజన్ గాయత్రి హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారీతో కలసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి, ఏ.ఈ. సాయిరాం, కాలనీ వాసులు మనోహర్, భాను ప్రకాష్, సత్యనారాయణ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యూవర్ డీఎం

నవతెలంగాణ-హయత్ నగర్

నేడు డయల్ యూవర్ డీ.ఎం కార్యక్రమం వుంటుందని హయత్ నగర్ 1,2 డిపో మేనేజర్‌లు విజయ్, శ్రీనివాస్ రావులు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు తమ తమ సమస్యల కోసం, సలహాల, సూచనల కోసం 9959226138,9959226419 కు సంప్రదించగలరు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మలక్ పేట్

మలక్ పేట్ లోని ఆజంపుర దూద్ ఖాన లో శనివారం అర్బన్ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఏ బలాల అన్నారు. ఈ మెడికల్ క్యాంప్‌లో వివిధ రకాల వ్యాధులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. పట్టణ వాసులు ఈ ఉచిత వైద్య శిబిరం సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బలాల, అజమ్ పుర మాజీ కార్పొరేటర్ అబ్రార్, వైద్యసిబ్బంది పాల్గొంటారు.

న్యూట్రిషన్ క్లబ్ ప్రారంభం



నవతెంగాణ-బడంగ్‌పేట్

కే.ఎల్.ఆర్.. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ గ్రామంలో శైలేజా శివకుమార్ నూటిషన్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కిచ్చిన‌గారి లక్ష్మరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శైలేజా శివకుమార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో కలుషిత ఆహారం తీసుకోవటం వలన ప్రజలు అనారోగ్యాల, రోగాల బారిన పడుతున్నారన్నారు. అలా కాకుండా డా.సూచనల మేరకు నాణ్యమైన ఆహారంను తీసుకొని ఆరోగ్యంగా ఉండాల ని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యము అందుకోసం ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు గుడ్ల శ్రీనివాస్, వల్లబ్ యాదవ్, శ్రీధర్, జ్యోతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాతో అక్రమార్కుల్లో హైరానా



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో పెట్టుకొని నగరంలో గత 10సంవత్సరం కాలంలో కబ్జాలకు గురైన చెరువులు, కుంటలను కాపాడే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైడ్రా ను చూసి నగర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేస్తున్నారని, దీనికి ప్రతి పక్ష ఎమ్మెల్యేలు సైతం మద్దతు పలకడం గొప్ప విషయమని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగు వెంకటేష్ అన్నారు. కేసీఆర్ హయాంలో విచ్చల విడిగా సర్కారు భూములను అమ్మడంతో పాటుగా ప్రభుత్వ అధికారులకు భయం లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఏసీబీ కి అవినీతి అధికారులు పట్టుబడడం నిజాయితీ కి నిదర్శనం అన్నారు. హైడ్రా కు రాజకీయ సంబంధం లేకుండా స్వయం ప్రతిపత్తి గా పనిచేయడం దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి పాలన లేదని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉందన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు..

నవతెలంగాణ-హయత్ నగర్

మైనర్ బాలికను ప్రేమ పేరుతో దగ్గరై లైంగిక దాడి చేసి, మభ్యపెట్టి వివాహం చేసుకున్న ఘటన 2017 లో మహేశ్వరం జోన్ పరిధిలోని కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసులో నిందితుడు వనపర్తి జిల్లా, కొత్త కోటకు చెందిన ఇరగదిండ్ల శివాజీ, పోక్సో చట్టం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కోర్ట్ జీవిత ఖైదు శిక్ష విధించారు. లైంగికదాడి, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి తగిన ఆధారాలతో నిందితుడిని దోషిగా నిర్ధారించారు. ఈ నిందితుడికి జీవిత ఖైదు శిక్ష, రూ.25,000 జరిమానా విధించారు. బాధితురాలికి నష్టపరిహారం రూ. 5,00,000 ప్రభుత్వం అందించింది.

దేశాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

- అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం పీఎం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకు పల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో.. తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీజేపీ భిన్నమైన పార్టీ అని, ఒక నాయకుడు కోసమో ఒక కుటుంబం కోసమో పనిచేయదని, దేశం కోసం పనిచేస్తుందన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. ఒక సామాన్య కార్యకర్తను రాష్ట్ర అధ్యక్షుడుగా, జాతీయ అధ్యక్షుడుగా, ప్రధానమంత్రిని చేసే పార్టీని, దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి, ఎంతో మంది మహానేతలు ఒక సాధారణ కార్యకర్తగానే పార్టీ ప్రాస్థానాన్ని మొదలు పెట్టారని అన్నారు. నాయకులను తయారు చేయాలంటే కార్యకర్తలు కావాలి పార్టీ కార్యకర్తలను తయారు చేయాలంటే సభ్యత్వం కీలకము అందుకే బీజేపీ క్రమం తప్పకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయడానికి మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్, కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన,అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



నవతెలంగాణ- నాగోల్

కుటుంబ పాలన అవినీతిలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని ఆ రెండు పార్టీలు విలీనం కావడం తథ్యమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024 కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం నాగోల్ శుభం కన్వెన్షన్‌లో మాజీ ఎంఎల్‌సీ రామచందర్ రావు అధ్యక్షతన, బీజేపీ మోర్చాల సేల్స్ సంయుక్త కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గడీలను బద్దలు కొట్టిన చరిత్ర బీజేపీదేనని బీజేపీ కుటుంబ, అవినీతి పాలనకు వ్యతిరేకం... కలలో కూడా బీఆర్ఎస్‌తో కలిసే ప్రసక్తే లేదన్నారు. కుటుంబ పాలన, అవినీతికి మారుపేరైన బీఆర్ఎస్‌ను బీజేపీలో ఎందుకు చేర్చుకుంటామని కుటుంబ పాలన, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే అని ఆ రెండు పార్టీలు విలీనం కావడం తథ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ పెద్ద డ్రామా కంపెనీఅని రుణమాఫీ సర్వే పేరుతో మళ్లీ కాంగ్రెస్ డ్రామాలు ప్రారంభించిందన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్ల మందిని బీజేపీ సభ్యులుగా మార్చడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వమున్న ఏకైక పార్టీ బీజేపేనని తెలంగాణలో అత్యధిక మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించాలని 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ చేయండి... బీజేపీ సభ్యులుగా చేరాలని ఆయన సూచించారు. తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి 77 లక్షల ఓట్లు వచ్చాయని 77 లక్షల మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించేందుకు ప్రయత్నించాలని ఆయన వివిధ విభాగాల మోర్చాల నాయకులకు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పని చేసే బీజేపీకి అండగా ఉండేందుకు సభ్యత్వాన్ని స్వీకరించి, పార్టీకి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరడం ప్రతి బీజేపీ నాయకుల, కార్యకర్తల బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాల అధ్యక్షులు, మహిళ నాయకులు బీజేపీ కార్యకర్తలు, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్, బీజేపీ నాయకులు ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

శివాలయ ముఖ ద్వారం ప్రారంభం



నవతెలంగాణ-చైతన్యపురి

శ్రీ ప్రసన్న ఆంజనేయ సహిత శివాలయం దేవస్థానం ముఖ ద్వారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ రాజేష్ శర్మ అనిల్ శర్మ వేద పండితుల జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాజేష్ శర్మ మాట్లాడుతూ 25 సంవత్సరాల కల నెరవేరిందని చెప్పారు. ఈ ముఖద్వారం ఆలయానికి చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రంగా నరసింహ గుప్తా, దేవాలయ కమిటీ పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సిద్దేశ్వర కార్యనిర్వహణ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు. ఆలయంలో ప్రతిరోజు అభిషేకంలు నిద్ర పూజలు యాగాలు యజ్ఞాలు జరిపించడం విశేషం అని వారు తెలిపారు. ఈ ముఖ ద్వారం ద్వారా కాలనీకి ఎంతో మేలు జరుగుతుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యోగంలో పదవీ విరమణ తప్పదు



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ వ్యాయామ విద్య విభాగ అధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొప్పుల సురేష్‌రెడ్డి శుక్రవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు సురేష్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత సురేష్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలం హైదరాబాద్ వివేకవర్ధిని కళాశాలలో పనిచేయడం, చివరి మూడు సంవత్సరాలు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసి పదవి విరమణ చేయడం తనకెంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కె.జ్యోత్స్నప్రభ, అధ్యాపకులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అతిథులు ఆహ్వానితులు అందరూ క్రీడారంగానికి సురేష్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.యాదగిరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వ్యాయామ విద్య విభాగ అధిపతి, అనేక వ్యాయామ విద్య అధ్యాపకులు, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలన



నవతెంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ గణేష్ ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు హెచ్ ఎండిఏ రూ.1కోటి 25లక్షల నిధులతో నిర్మాణం చేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ఎంఏయూడీ, అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు.. బాలాపూర్ గణేష్ చౌక్ నుండి జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బలగార్డెన్ మీదుగా గుర్రం చెరువు వరకు జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను చార్మినార్ జోనల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,ఎస్.ఈ.మహేశ్వర్ రెడ్డి, ఏసీపీలు లక్ష్మీకాంత్ రెడ్డి,నవీన్ రెడ్డి, ఈఈ సనవద్దీన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్లు రఘు, వాణిరెడ్డిలు పరిశీలిం చారు. అనంతరం నిమజ్జనం ఏర్పాట్లను అల్మాస్ గూడా, నాదర్ గుల్ చెరువుల వద్ద పరిశీలించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు బాలాపూర్‌లో జరుగుతాయని, ఆ ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, బాలాపూర్ సిఐ భూపతి, జల్ పల్లి మున్సిపల్ డిఈఈ వెంకన్న, ఏఈ అయేషా,డేవిడ్, కమిషనర్లు, బాలాపూర్, మీర్ పేట్, ఆదిబాట్ల సిఐలు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

'శ్రీ మణి ద్విపవర్ణన'లో ఉప్పల



నవతెలంగాణ-నాగోల్

కొత్త పేట కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఓం శ్రీ మాత్రే నమః మహిళ సంఘం అధ్యక్షురాలు లెంకల పల్లి మంజుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మణి ద్వీప వర్ధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులు అందరి మీద వుండాలని ఆయన అన్నారు. సమూహక ఓం శ్రీమాత్రే నమః మహిళా సంఘం పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో.. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. సామూహికంగా మణిద్వీప వర్ణన పూజ మరియు 108 డజన్ల గాజులతో చీరలలో అష్టోత్తరాలు జరిపిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు లెంకల పల్లి మంజుల రాజు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలుపాల్గొన్నారు.

కామర్స్ డీన్‌గా ప్రో.దాసరి చెన్నప్ప



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ కామర్స్ ఫ్యాకల్టీ డీన్‌గా సీనియర్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప నియమితులయ్యారు. ప్రొఫెసర్ ఎం.గంగాధర్ పదవీ కాలం ముగియటంతో ప్రొఫెసర్ చెన్నప్ప ఆయన నుంచి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ప్రొఫెసర్ చెన్నప్ప వాణిజ్య విభాగాధిపతిగా పనిచేశారు. మూడు దశాబ్దాలకు పైగా బోధనానుభవంతో పాటు ఎన్నో పరిశోధనలకు నాయకత్వం వహించారు. విశిష్ట రచయితగా విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ప్రధాన పరిశోధనా ప్రాజెక్టులను విజయ వంతంగా పూర్తి చేశారు. సికింద్రాబాద్ పీజీ కళాశాల, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్‌గా, ఓయూ చీఫ్ వార్డెన్‌గా పనిచేశారు. అయిన పలు విదేశాల్లో సెమినర్స్, సదస్సులో పాల్గొని పేపర్స్ సమర్పించి ప్రసంగించారు. పలు పుస్తకాలు రాశారు. ప్రస్తుతం దేశంలో ఉన్న కామర్స్ నిపుణుల్లో అయిన ఒకరు. ప్రొఫెసర్ చెన్నప్ప డీన్‌గా పదవీబాధ్యతలు చేపట్టడం పట్ల కామర్స్ ఫ్యాకల్టీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రిని, వైస్ చైర్మెన్ మహమూద్ అలీ, సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌ని కలిసి పార్ట్ టైం టీచర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల జానకిరెడ్డి, తెలంగాణ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ కర్ణాకర్, చీకట్లో శ్రీనివాస్, డాక్టర్ సురేష్ డాక్టర్ జీవన్, డాక్టర్ డాక్టర్ వై ప్రశాంత్, డాక్టర్ ఎం వేణు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు కలుగకుండా అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. మైలారగడ్డ నుంచి నామాల గుండు వరకు రూ.53 లక్షల ఖర్చుతో కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలోని ఐదు మునిసిపల్ డివిజన్ల పరిధులలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటికీ నిధులు మంజూరు చేశామని తెలిపారు. వినాయక చవితిని దృష్టిలో ఉంచుకొని రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు జరపాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

కుంభాభిషేకంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

ఎన్‌జీఆర్‌ఐ, ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది డిప్యూటీ మేయర్‌కి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శ్రీ రామాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కార్పొరేటర్ బనాల గీతా ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకుడు బనాల ప్రవీణ్ ప్రవీణ్ ముదిరాజ్, అభయాంజనేయ స్వామి దేవాలయం ఎండోమెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి వేణుగోపాల్ రెడ్డి, నాగయ్య అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఇండియన్ బ్యాంక్ ఎసెట్స్ ఫెయిర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మొండి బకాయిదారుల ఆస్తులను వేలం నిర్వహించేందుకు ఈనెల 31, సెప్టెంబర్ 1వ తేదీలలో ఇండియన్ బ్యాంక్ ఎసెట్స్ ఫెయిర్‌ను సోమాజిగూడలోని జయ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు బ్యాంకు జీఎం.రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఫెయిర్‌కు సంబంధించిన కరపత్రాన్ని డీజీఎం సభ్య సాచి రాయి, ఏజీఎం యువి సుబ్బారావు, డిజెడ్ఎం అభిషేక్ రంజన్లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వివిధ అవసరాల నిమిత్తం ఆస్తులు తకట్టు పెట్టి రుణాలు పొందిన వ్యక్తులు, సంస్థలు వాటిని చెల్లించకపోవడంతో సదరు ఆస్తులను వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలం వేయనున్న ఆస్తుల వివరాలను తెలియజేసేందుకు ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 238 ఎసెట్స్‌ను వేలం వేస్తామని చెప్పారు. ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకోవాలని అనంతరం ప్రత్యేక బిడ్డింగ్ ధర ఆస్తుల వేలంలో పాల్గొనవచ్చునని చెప్పారు.


ఎమ్మెల్యేతో సమావేశమైన అధికారులు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళికాధికారి శ్రీనివాస్‌రావు, మారేడుపల్లి తహశీల్దార్ భూపతి గౌడ్ తదితరులు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుతో సమావేశమయ్యారు. పట్టణ ప్రణాళికా విభాగం కార్యకలాపాలను ప్రజలకు అందుబాటులో నిలపాలని, కొత్త భవనాల నిర్మాణాల అనుమతుల్లో పారదర్శకతను పాటించాలని, దళారీల ప్రమేయం లేకుండా ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా దరఖాస్తుదారులు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితిని నివారించాలని సూచించారు.

అలకుంట నరసింహులు డిప్యూటీ మేయర్ నివాళి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్ స్థానిక సీనియర్ నాయకుడు అలకుంట నరసింహులు మరణించగా వారి నివాసానికి వెళ్లి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్ ,లింగయ్య, శివ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఇబ్బందులుండొద్దు

- బోయిని చెరువు సందర్శించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి





నవతెలంగాణ-కంటోన్మెంట్

రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ బోయిని చెరువును కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, డీసీ కృష్ణయ్య, డివిజన్ కార్పొరేటర్ ముదం నరసింహ యాదవ్‌తో కలసి సందర్శించారు. గణపతి నిమజ్జనం చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా చూడాలని ఆమె సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మేయర్‌ని కలిసిన బాధితులు

అస్మాత్‌పేట బోయిన చెరువు ఎఫ్ఎల్‌టీలో నిర్మాణం చేసుకున్న బాధితులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి వారి మొర వినిపించారు. కొన్ని ఏండ్ల నుండి ఇండ్లు నిర్మించుకున్నామని నోటీసులు అందుకున్న బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు

బాధితుల తరపున కార్పొరేటర్ మేయర్‌కు వినతి

కార్పొరేటర్ నరసింహా యాదవ్ మాట్లాడుతూ నోటీసులు అందుకున్న వారి సమస్యను మేయర్ దృష్టికి తీసుకుపోయారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి విషయాన్ని జిల్లా కలెక్టర్ ఇంకా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, డివిజన్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

వెంగల్ రావు నగర్ డివిజన్‌లో పర్యటించిన జీహెచ్ఎంసీ సర్కిల్-19 అధికారులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్‌లోని కృష్ణకాంత్ పార్కులో సర్కిల్-19 జీహెచ్ఎంసీ అధికారులు పర్యటించి పరిశీలించారు. డెంగ్యూ జ్వరాలకు కారణమైన దోమల నివారణకు పార్కులో గల చిన్న నీటి కుంటలలో, డ్రయినేజీ కాలువలో (దోమలు వ్యాప్తి చెందకుండా వాటిని తిని వేసే చేపలు) ఆయిల్ బంతులను నీటిలో వదిలివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియ సుల్తానా, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ, ఏఎమ్ఓహెచ్ సాల్మన్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ వారి సిబ్బందితో కలిసి పర్యటించారు. అనంతరం వెంగళరావునగర్ డివిజన్‌లోని బస్తీ దవాఖానాను అధికారులు పరిశీలించి, అక్కడ పేదలకు అందిస్తున్న వైద్యంపై, మందులపై రోజు ఎంతమంది రోగులు వస్తున్నారనే వివరణ అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ బేగంపేట్

పేద, ధనిక తేడా లేకుండా అనేక రకాల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని, సకాలంలో మెరుగైన వైద్యం పొందాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద 28 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.10.11 లక్షల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం చేయించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. తాను నిత్యం ప్రజల మధ్యనే అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మీ, టి. మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, వెంకటేషన్ రాజు, హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వోల్టా-వార్కస్ భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ



నవతెలంగాణ-బంజారా హిల్స్

స్థాపించిన వినూత్న రైడ్-హెయిలింగ్ యాప్ వోల్టా, కనపర్తి శశికాంత్, ఈవీ స్కూటర్ తయారీదారి సంస్థ సీఈఓ రాజా విక్రమ్ వర్కస్‌తో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నట్లు శుక్రవారం నగరంలోని హోటల్లో ఏర్పర్చిన సమావేశంలో ఒప్పందం చేసుకుని వీరు వచ్చే ఐదేళ్లలో వోల్టా ఫ్లీట్‌లోకి లక్ష ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రవేశ పెట్టనున్నట్లు వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైడ్-హెయిలింగ్ మార్కెట్‌లో వోల్టా ఒక ఈవీ ఎకోసిస్టమ్ రూపొందిస్తూ ఈవీ ప్రయోజనాలను వినియోగదారులకు పర్యావరణానికి మరింత ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. ఈ పర్యావరణ అనుకూల వాహనాలు వోల్టా యొక్క రైడ్-హెయిలింగ్ కస్టమర్‌లు పార్సల్ సేవలకు ఉపయోగించనున్నట్లు పట్టణ ప్రయాణాన్ని మరింత పరిశుభ్రంగా మరింత సమర్థవంతంగా చేయడానికి ఇది ఒక తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ సహకారం పర్యావరణంపై దృష్టి పెట్టుకొని ప్రయాణికుల జీవితాలను, కాలుష్యాన్ని మెరుగు పరచడంలో వోల్టా యొక్క మిషన్‌కి ఈ భాగస్వామ్యం సంపూర్ణం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్కాస్ సంస్థ ఎల్ ఎన్ రావు, రామ్ వేమీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలు మృత్యు వలయాలుగా మారుతున్నాయి

- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

గురుకుల పాఠశాలలు మృత్యు వలయాలుగా మారుతున్నాయని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో గురుకులాల సమస్య పరిష్కారం పెండింగ్ రియంబర్స్మెంట్ విడుదలకై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి మధు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు గురుకుల పాఠశాలలో చనిపోయిన విద్యార్థులకు నివాళి అర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత విద్యను ప్రధానమైన అంశంగా తీసుకుని రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చెప్పుకుంటూ గురుకుల పాఠశాలను తీసుకురావడం జరిగిందన్నారు. గురుకుల విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా కాలయాపన చేస్తుందన్నారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ విష జరాల బారిన పడి మరణాలకు గురవుతున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయినప్పటికీ గత ప్రభుత్వం అవలంబించిన విద్యా వ్యతిరేక విధానాలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుంది జిల్లా కేంద్రాలలో ఉన్న గురుకుల పాఠశాలలో కనీస వసతులైన మరుగుదొడ్లు, మూత్రశాలలు, నాణ్యమైనటువంటి భోజనాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల యొక్క మెస్ చార్జీలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ప్రణయ్, మంద నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి రాష్ట్ర కోశాధికారి మామిడాల మహేష్, రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్, మాదారపు నాగరాజు, మామిడాల ప్రవీణ్, సందీప్, యశ్వంత్, ఝాన్సీ, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ బాధిత పిల్లలకు న్యూట్రిషన్ ఆహారం అందజేత



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఉమెన్స్ కమ్యూనిటీ నిర్వహిస్తున్న చేయూత (డబ్ల్యూసీబీఓ) ఆర్గనైజేషన్ సంరక్షణలో ఉన్న 65 మంది హెచ్‌ఐవీ సోకిన పిల్లలకు భారత్ కిసాన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఒక నెలకు సరిపడే రూ.లక్ష 50 వేల న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. అనంతరం భారత్ కిసాన్ ఫౌండేషన్ చైర్మెన్ కుమారస్వామి మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుండి ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. హెచ్‌ఐవీ బారీన పడిన పిల్లలకు నాణ్యమైన పోషక విలువలతో కూడిన న్యూట్రిషన్ ఆహారం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలలో తమ ఫౌండేషన్ ద్వారా చేయూతనందిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయంకు చెందిన వయోవృద్ధులు, పిల్లల ఆశ్రమానికి పండ్లు, ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశామని అంతేకాకుండా వారి యొక్క రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ భరత్,ఎండి కమ్మర చంద్రమౌళి, చీఫ్ అడ్వైజర్లు కాసాల నరసింహారాజు,కప్పి యాదగిరి,సభ్యులు కమ్మర సౌమ్యఠాకూర్ దివ్య, చేయూత (డబ్ల్యూసీబీఓ) డైరెక్టర్ లక్ష్మి ప్రియ, చైర్మెన్ స్వరూపాలు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- కొనుగోలు చేస్తున్న ఇద్దరు అరెస్ట్
- రూ.2 లక్షల 13 వేల విలువగల తొమ్మిది ల్యాప్‌టాప్ స్వాధీనం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తూ, బాయ్స్ హాస్టల్స్, పీజీ హాస్టల్స్‌లలో ల్యాప్‌టాప్ దొంగతనం చేస్తూ తిరుగుతున్న నేరస్తుడిని, దొంగతనం చేసిన ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి పలు రకాల కంపెనీలకు చెందిన రెండు లక్షల 13వేల విలువచేసే తొమ్మిది ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని ముగ్గురుని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో హైదరాబాద్‌లో ఉండి ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసిన బండ్లమూడి చిన్న అవులయ్య(30), కోవిడ్ సమయంలో తన స్వగ్రామమైన పాత ముళ్లపురం, బెస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లాకు తిరిగి వెళ్ళిపోయాడు. మరలా 2023లో హైదరాబాద్‌కు వచ్చి గచ్చిబౌలి, కొండాపూర్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ ఎస్ఆర్ నగర్ పరిసర ప్రాంతాలలో ల్యాప్‌టాప్‌లను దొంగిలించి, అతని స్వగ్రామం నుండి వచ్చి నేరేడ్మెట్ లో నివసిస్తూ, ల్యాప్‌టాప్ రిపేర్ షాప్ పెట్టుకుని ఉంటున్న వెంకటకృష్ణకు (33), అంబర్‌పేటలో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్న మేకల వెంకటేశ్వర్లు(30)కు దొంగిలించిన ల్యాప్‌టాప్‌లను అమ్ముతున్నాడు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఆర్ నగర్ ఏసీపీ వెంకట రమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌రాజు, సిబ్బందితో కలిసి పలుచోట్ల ప్రత్యేక నిఘా ఉంచి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దొంగలను చాకచక్యంగా అరెస్టు చేసి వారి వద్ద నుండి తొమ్మిది ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్న ఎస్ఆర్ నగర్ డిటెక్టివ్ పోలీస్ అధికారులను, సిబ్బందిని డీసీపీ, ఏసీపీ అభినందించారు.

'ఔటా' ఆధ్వర్యంలో ప్రో.కోదండరాంకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం (ఔటా) సభ్యులు శుక్రవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్‌ని సన్మానించి, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై చర్చించారు. ఉద్యోగ నియామకాలు, విశ్వవిద్యాలయాల బలోపేతం, చేయాలని విశ్వవిద్యాలయాల ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును (60-65) సంవత్సరాలకు పెంచే అభ్యర్థనను పరిశీలించవలసిందిగా అభ్యర్థించారు. మునుపటి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉద్యోగుల, విశ్వవిద్యాలయాల అనుబంధ సిబ్బందుల పదవీ విరమణ వయస్సును (3సం.) పెంచినప్పటికీ, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిన విషయాన్ని కూడా సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సీపీఎస్ సమస్యను పరిష్కరించవలసిందిగా ఆయనను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా కోరారు.

హెచ్‌సిఏ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయండి



నవతెలంగాణ-బంజారాహిల్స్

తీవ్ర అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) బీసీసీఐకి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడలో ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీసీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎండాల లక్ష్మీనారాయణ, గురువారెడ్డి మాట్లాడారు. హెచ్సీఏలో గత 10 ఏండ్లలోనే కోట్లాది రూపాయలు అవినీతి జరిగినట్లు ఆరోపించారు. తీవ్ర విమర్శలు ఆరోపణ నేపథ్యంలో హెచ్సీఏపై సిట్టింగ్ జడ్జి విచారణ జరిగిన విష యాన్ని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ క్రీడను అభివృద్ధి చేసేందుకు టీసీఏతో కలిసి పని చేయాలని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించిన పట్టించుకోవడంలేదన్నారు. ఈ నేపథ్యంలో హెచ్సీఏ అభ్యర్థిత్వాన్ని పూర్తిగా రద్దు చేసి గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ క్రీడలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి హెచ్సీఏ లోని అక్రమాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీసీఏ సభ్యులు మహేందర్ రెడ్డి, జీకే ప్రేమ్ కుమార్, నవరసన్ గౌరవ్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ బీమా రంగంలో గణనీయమైన మార్పు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మోటార్ ఇన్సూరెన్స్ కంపెనీ రాబడికి అతిపెద్ద కంట్రిబ్యూటర్‌గా, రాబడి మొత్తంలో 75శాతం వాటాను కలిగి ఉందనీ పీబీ పార్ట్‌నర్స్ 5500 ఏజెంట్ భాగస్వాములతో ఆకట్టుకునే బేస్‌తో తెలంగాణలో మార్కెట్‌లో నాయకునిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లు భీమా రంగంలో ఇదో గణనీయమైన మార్పుగా భావిస్తూ రాబోయే కాలంలో దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేలా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని సంస్థ అసోసియేట్ డైరెక్టర్ మోటార్ భీమా సేల్స్ హెడ్ అమిత్ భడోరియా తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ మెర్క్యూరీ హోటల్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్ల ఆధ్వర్యంలోని బ్రాండ్ పీబీ పార్ట్‌నర్స్, తన విలక్షణమైన పాయింట్స్ ఆఫ్ సేల్ పర్సన్ (పీఓఎస్‌పీ) మోడల్‌తో బీమా పరిశ్రమలో కొత్త కొలమానాలను, మైలు రాళ్లను నెలకొల్పుతోందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తాజా మోటారు బీమా కొనుగోలు పోకడలను, ఈ విభాగం లో సాధించిన అద్భుతమైన వృద్ధిని ప్రత్యేకంగా వివరించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రజలలో మాడ్యులర్ మోటార్ ఇన్సూరెన్స్ రక్షణ, యాడ్-ఆన్‌లకు సంబంధించిన అవగాహన గణనీయంగా పెరిగిందని అత్యాధునిక సాంకేతికత సరైన మిశ్రమం ఏజెంట్ భాగస్వాముల వ్యక్తిగత సేవలు అందుబాటులో ఉండడంతో ఈ ప్రాంతంలో బ్రాండ్ విజయానికి గణనీయంగా దోహదపడిందన్నారు. "హైదరాబాద్ ప్రజలలో పీబీ పార్ట్‌నర్స్ ప్రతిచోటా అందుబాటులో ఉండేలా చూసుకోవడం ద్వారా అత్యంత మారుమూల గ్రామాలకు కూడా చేరుకోవడమే మా లక్ష్యమని తెలిపారు. అనుజ్ అగర్వాల్, ఏవీపీ - మోటార్ బిజినెస్, సౌత్ ఇండియా మాట్లాడుతూ.. మా ఆన్-డిమాండ్ పేఅవుట్ ఫీచర్‌తో, పీబీ పార్ట్‌నర్స్ గర్వంగా 70శాతం ఏజెంట్ భాగస్వాములు తమ పేఅవుట్‌లను ఒకే రోజు సమయంలో స్వీకరిస్తారని ధీమాగా చెప్పారు. పీబీ పార్ట్‌నర్స్ 7-ఏండ్ల ప్రణాళిక 90-95శాతం ఏడాది నుంచి ఏడాదికి (వైఓవై) వ్యాపార వృద్ధిని సాధించిందని తెలిపారు.

ఆకట్టుకుంటున్న గ్రాండ్ నర్సరీమేళా..

● మరో మూడురోజుల పాటు నర్సరీ మేళా



నవతెలంగాణ-అంబర్‌పేట

మరో మూడు రోజుల పాటు నర్సరీ మేళా అందుబాటులో ఉంటుందని ఆల్ ఇడియ హార్టీకల్చర్ మేళా ఇన్‌చార్జి ఖాలీద్ అహ్మద్ తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకూ ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఈ షో ప్రకృతి, మొక్కల ప్రేమికులకు అందు బాటులో ఉంటుందని తెలిపారు. నెక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో ఆలిండి యా హార్టీకల్చర్, అగ్రికల్చర్‌షో షురూ అయింది. ఈ ప్రదర్శన లో వర్టీకల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్, టెర్రస్ గార్డెనింగ్, వంటి నూతన టెక్నాలజీ ఈ ప్రదర్శన లో ప్రత్యేకంగా నిలిచాయి. కిచెన్, అవుట్ డోర్, ఎక్ సోటిక్ టిక్, బల్బ్స్, సీడ్, సీడ్ లింక్స్ ,ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శిస్తున్నారు. దేశవ్యాప్తంగా డార్జిలింగ్, కోల్కతా, ఢిల్లీ, హర్యానా, ముంబయి, బెంగుళూరు, పూణే, షిర్డీ, కడియం, చెన్నై తెలంగాణ, ఆంధ్రా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 150స్టాల్స్ ప్రదర్శిస్తున్నారు.

'మెట్రో ప్రయాణికులకు పార్కింగ్‌ను ఉచితంగా కల్పించాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాం త్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మెట్రో రైలు కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డికి యువజన సంఘ బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదేన న్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

భాష, సంస్కృతులను భావితరాలకు అందించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

భాషా సంస్కృతులు, సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పూర్వ ఐఎఎస్ అధికారి డా.కె.వి. రమణాచారి అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కవి డా. మాదిరాజు బ్రహ్మానందరావు రచించిన 'వింటూ ఉంటే చెబుతూ ఉంటా', సాహితీవేత్త డా. ఆచార్య ఫణీంద్ర రచించిన 'శ్రీ సీతారామ కథోత్సాహ తారావళి' గ్రంథాలను ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకులు జి. వసుంధర, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, కవి, పుస్తక శిల్పి తాళ్లపల్లి మురళీధర్ గౌడ్, ధర్మపురి లక్ష్మీనరసింహ కళాశాల పూర్వ ప్రచార్యులు డా. సంగనభట్ల నరసయ్య, సాహితీవేత్త మరుమాముల దత్తాత్రేయశర్మ, నవ్య సాహితీ సమితి ఉపాధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మీమానస, సమన్వయకర్త నిష్ఠల సుధామాల పాల్గొన్నారు.

టైక్వాండో పోటీలలో అత్యుత్తమ విజయాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

● ఆర్గనైజింగ్ సెక్రటరీ కేపీ హనుమంతు



నవతెలంగాణ-ముషీరాబాద్

టైక్వాండో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చాటి విజయాలు సాధించిన మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు అని ఆర్గనైజింగ్ సెక్రటరీ కేపీ హనుమంతు అన్నారు. టైక్వాండో పోటీలో విజయం సాధించిన విద్యార్థులను సన్మానించారు. పోటీలో విజయం సాధించిన విద్యార్థుల కు మగ్నస్ ద స్కూల్ ఆఫ్ బ్రిలియంట్ మియాపూర్, మయూరినగర్ డైరెక్టర్ నలిని చేతుల మీదగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ శిక్షణలో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

'సీనియర్ సిటిజన్ల పట్ల ప్రభుత్వ ఉదాసీనత'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సీనియర్ సిటిజన్ల సమస్యల పట్ల ప్రభుత్వ ఉదాసీనత శోచనీయమని, దేశంలోని సీనియర్ సిటిజన్లను మెరుగుపరచడానికి కేంద్రంలోని ప్రభుత్వాలు గణనీయంగా ఏమి చేయడం లేదని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐఐపీఏ) ఉపాధ్యక్షులు జె.గురుమూర్తి నిలదీశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు ఈ నెల 31 నేటి నుండి సెప్టెంబర్-1 రెండు రోజుల పాటు హైదర్‌గూడలోని సెంట్రల్ పార్క్ హెూటల్‌లో "బీమా పెన్షనర్ల జాతీయ స్థాయి సమ్మేళనం" నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మేళనానికి దేశ వ్యాప్తంగా పెన్షనర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. వైద్య బీమా ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ విధించడం సరైన పద్ధతి కాదన్నారు. దీన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని సంస్థలను ఓకే తాటిపైకి తీసుకొచ్చి ఎల్ఐసీ మాదిరిగా కొనసాగించాలని, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి పి.వి.సుబ్బారావు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎ.సంజీవ నారాయణ్, ప్రధాన కార్యదర్శి కె.విజయ భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

'నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలి'

● సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రజలు నిత్యం ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ప్రథమ వ్యవస్థాపక దినోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, కావున రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, వానాకాలం రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్టోబర్ 17, 18వ తేదీన రెండు రోజుల పాటు వందలాది మందితో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బస్ భవన్ మీదుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు భారీ ర్యాలీ, మహా సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, ఏఐడబ్ల్యూటీయు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.ఝాన్సీ, ఏఐడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పి.భానుప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు బి.సుజా త, మహిళా సంఘం అధ్యక్షురాలు వి.నాగేంద్రమ్మ, పి.సంధ్యా రాణి, పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'బేసిక్ పే' నిర్ణయించి, వేతనాలు పెంచాలి

'కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగులపై లింగ వివక్ష మానుకోవాలి'

● రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలి
● ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ
● అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేజీబీవీలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, సిబ్బందిపై లింగ వివక్షత మానుకోవాల ని ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ డిమాండ్ చేశారు. అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు, డిమాం డ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 485 మంది కేజీబీవీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎల్.పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు, వర్కర్స్ 'బేసిక్ పే' ను నిర్ణయించి, జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రధానంగా రాష్ట్రంలోని కేజీబీవీలు స్కీంతో నడుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షను చూపిస్తున్నాయని ఆరోపించారు. కేజీబీవీలపై తీవ్ర వివక్ష కొనసాగుతుందని, కేజీబీవీ సంస్థలన్నీ మహిళా ఉద్యోగులతో నడుస్తున్న పాఠశాలలు, కళా శాలలు, ఈ విద్యా సంస్థల్లో లింగ వివక్ష కొనసాగు తుందని అనడానికి పై అంశమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 2006 నుండి నడుస్తున్న కేజీబీవీలో పని చేస్తున్న సిబ్బందికి పని భారం పెరిగిందని, తగినంత మంది సిబ్బందిని నియమించడం లేదన్నారు. దేశంలో లింగ వివక్ష రూపుమాపడానికి ఏర్పాటు చేసిన కేజీబీవీలలో పని చేస్తున్న ఉద్యోగులకు, ఇతర సంస్థల మాదిరిగా సమాన వేతనం ఇవ్వకపోవడం లింగ వివక్ష కిందకే వస్తుందన్నారు. అంగన్వాడి ఉద్యోగుల మాదిరిగా రిటైర్మెంట్ వయస్సు 65 చేయాలని, వీక్లీ ఆఫ్ అమలు చేయాలని, తగినన్ని వంట పాత్రలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ కు బేసిక్ వేతనాన్ని నిర్ణయించి, జీతాలు పెంచాలని, ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కేజీబీవీలకు వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్, ఐఎఫ్ టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, రాష్ట్ర నాయ కులు అశోక్, సుధాకర్, సాంబశివుడు, వెంకటేష్, షాహిదా, వీరమణి, అరుణ, మౌనిక, మధుర, సుశీ ల, ఈశ్వరి, హేమలత, రాధా, కాంతమ్మ, అరుణ, సుహాసిని, లలిత, సైదమ్మ రాజేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిస్వార్థ సేవలు అభినందనీయం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విధి నిర్వహణలో నిస్వార్థంగా మృదు స్వభావంతో విధులు నిర్వర్తిస్తూ ఇటు సంఘానికి అటు కుటుంబానికి సమన్యాయం చేస్తూ పదవీ విరమణ పొందడం ఎంతో అదృష్టమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస రావు అన్నారు. కోఠి డిఎం ఈ ఆడిటోరియంలో నిర్వహించిన తెలంగాణ వైద్య ఆరోగ్య గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలీమోద్దీన్ అహ్మద్ పదవి విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కలీమోద్దీన్‌ను శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 43 ఏండ్ల పాటు సేవలందించి పదవీ విరమణ పొందడం ఎంతో అదృష్టమన్నారు. ప్రస్తుత సమాజంలో 33 ఏండ్ల సర్వీసులోనే ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని విధులు నిర్వర్తించడం కత్తి మీద సాము వంటిదన్నారు. మెడికల్ అండ్ హెల్త్‌లో 25 క్యాడర్‌లోని ఉద్యోగులను కలుపుకుంటూ ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానని భరోసా కల్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ గన్‌పార్కులో ఉద్యోగ సంఘాల జాక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జెడి శశి శ్రీ,అసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్, కోశాధికారి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ నగరశాఖ అధ్యక్షులు గండూరి వెంకట్, హెచ్‌వస్ యూనియన్ అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి, డిఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ టిజిఓ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడు రామాంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు, సభ్యులు విజయనిర్మల, నామాల శ్రీనివాసు లు, ఎస్ మురళీధర్ రెడ్డి, సునీల్, సిరాజ్, చిట్టి బాబు, చంద్ర ప్రకాష్,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, శ్రీ మహంకాళి ఆలయ ప్రధాన అర్చకుడు వేణు మాధవ శర్మ అన్నారు. ఉజ్వల సంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో లష్క ర్ బోనాల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం తెలంగాణ సరస్వతి పరిషత్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుమాధవ్ శర్మ పాల్గొని బెస్ట్ బోనం, పోతరాజు, ఫలహారం బండి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల జాతరలో ప్రతి ఘటం అద్భుతమైదన్నారు. బోనాల జాతరలో వివిధ అంశాలకు చెందిన వారిని ఎంపిక చేసి గౌరవించుకోవడం అభినందనీయమన్నారు. అధ్యక్షత వహించిన దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.. ఉజ్వల సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి రంగంలో రాణిస్తున్న వారిని ఎంపిక చేసి అవార్డులను అందజేస్తుందన్నారు. అనంతరం ప్రముఖ కేరళ జ్యోతిష్యా నిపుణుడు శివ నరసింహన్ స్వామి జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలతో పాటు గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ బాల్ రాజ్ ముదిరాజ్, గౌతమ్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, మాతాజీ సుభాషిని, సంస్థ అధ్యక్షురాలు ఎం .లక్ష్మి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న గిరిజన సింహ గర్జన

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి భూక్యా సంజీవనాయక్



నవతెలంగాణ-ముషీరాబాద్

సేవాలాల్ సేనా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న గిరిజన సింహ గర్జనను విజయవంతం చేయాలని సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సేవాలాల్ సేనా కేంద్ర కార్యాలయంలో సింహ గర్జనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంజీవనాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం జీవో నెంబర్ 33 ద్వారా అమలు అవుతున్న పది శాతం రిజర్వేషన్‌ను కాపాడాలని ప్రత్యేక ఎస్టీ కమిషనర్ నియమించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రివర్గంలో లంబాడీలకు అవకాశం కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 3 స్థానంలో మరో జీవోను తీసుకువచ్చి వంద శాతం ఉద్యోగాలను ఏజెన్సీ గిరిజనులకు ఇవ్వాలని, ఏజెన్సీలో మెగా డీఎస్సీని ప్రకటించాలని కోరారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజనులకు నామినేషన్ పదవుల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రయవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. గుడిసెలు వేసుకున్న లంబాడీలకు ఇళు నిర్మించి ఇవ్వాలని, పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనా రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్, రమేష్ మహరాజ్, నగర అధ్యక్షులు కళ్యాణ్నాయక్, శంకర్, గణపతి, నవీన్, గోవర్ధన్, హంతిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సేవరేజి వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

● కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

సేవరేజి వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని టిఆర్టీ, జవహర్ నగర్ పరిసరాలలో సేవరేజి సమస్య తీవ్రంగా ఉందని తరచి డ్రయినేజీ ఓవర్ ఫ్లో ద్వారా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ జలమండలి అధికారులు బీజేపీ నాయకులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సురేష్, నవీన్ కుమార్, దొనేటి సత్యం,సాయి కుమార్, ఆనంద్ రావు,శివ కుమార్,స్థానికులు కృష్ణ ,ప్రకాష్, మనోజ్, సేవరేజి సూపర్వైజర్లు సిబ్బంది, శంకర్ మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తమ ప్లాట్ లోకి రాకుండా అడ్డుగా రోడ్డుపై గుణంగారి రమణారెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారని, ఈ విషయంలో అతనికి సహకరిస్తున్న బీజేపీ హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని బాధితుడు కొంతం మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితుడు కొంతం మల్లారెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం, హుడా సాయినగర్ లోని తమ ఫ్లాట్ లైన్ లో హుడా లేఅవుట్ ప్రకారం 30 ఫీట్ల రోడ్డు ఉందని, దాదాపు 200 గజాలకు పైగా ఉన్న ఈ రోడ్డు స్థలాన్ని గుణంగారి రమణారెడ్డి అక్రమంగా ఆక్రమించి దారికి అడ్డంగా ప్రహరీ గోడ నిర్మిం చారని ఆరోపించారు. ఈ స్థలం అక్రమణపై పలుమార్లు ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ మున్సిపల్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో హైకోర్టును ఆశ్రయించడంతో అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి నాలుగు వారాల్లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగిస్తామని ఆర్డర్ కాపీ ఇచ్చారని, అయినప్పటికీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ పావని, అధికారులు ఆఆర్డర్ కాపీని బేకాతర్ చేశారని, ఏడాది పాటు టౌన్ ప్లానింగ్ అధికారుల చుట్టూ తిరిగిన తనను పట్టించుకో పోగా అవమానపరుస్తూ మాట్లాడారని వాపోయారు. ఈ అక్రమణపై ఫిర్యాదు చేసినప్పటి నుండి గుణంగారి రమణారెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు తనను చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆయన సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి పాల్గొన్నారు.

'తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు'

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి. నరసింహ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఏర్పాటు చేసిన సాయుధ పోరాట ప్రచార కటౌట్‌ను శుక్రవారం హిమాయత్ నగర్ లోని సీపీఐ నగర కార్యాలయం ఎదుట ఈ.టి నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా, నిరంకుశ పరిపాలన చేస్తున్న నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాటం చేసి రాచరికాన్ని రద్దు చేసుకొని ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం అనేక త్యాగాలు చేశారన్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణలో జరిగిన పోరాటాన్ని ఇది హిందూ, ముస్లింలకు మధ్య జరిగిన ఘర్షణగా, పోరాటంగా బీజేపీ చిత్రీకరించి, రాజకీయ లబ్ధి పొందడానికి అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల భావోద్వే గాలను సొమ్ము చేసుకోవడానికి కల్పిత కథలను, అసత్యాలను చెబుతూ రజాకార్ అనే సినిమా చేశారని గుర్తు చేశారు. ఈ విద్వేష రాజకీయాలను ఓడించడానికి తెలంగాణ సమాజం ముందుకు వచ్చి లౌకిక సమాజాన్ని నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, సీపీఐ నాయకులు నెర్లకంటి శ్రీకాంత్, బొడ్డుపల్లి కిషన్, సబ్బు రాజమౌళి, కళ్యాణ్, అనిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య ప్రణాళికపైనే దేశాభివృద్ధి

● ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య లింబాద్రి



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాఠ్య ప్రణాళిక పైనే దేశాభివృద్ధి ఆధారపడి వుంటుందని, ఉపాధి కేంద్రకమైన పాఠ్య ప్రణాళికను సామాజిక శాస్త్రాల్లో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఆచార్య లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులకు నిర్వహి స్తున్న 6 రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచమంతా వేగంగా మారుతున్నపుడు విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలకు అనుగుణంగా మన పాఠ్యప్రణాళికలు మార్చుకోవాలన్నారు. అందుకే రాష్ట్రంలో అనేక కొత్త డిగ్రీ కోర్సులను పరిచయం చేశామన్నారు. అదే తరహాలో ఈ సంవత్సరం బీఏ పబ్లిక్ పాలసీ గవర్నెన్స్ అనే డిగ్రీని కొన్ని ప్రభుత్వ కాలేజీలలో ప్రవేశపెట్టామన్నారు. ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్‌పై అధ్యాపకులకు ఆరు రోజులపాటు అవగాహన కార్యక్రమాన్ని సిటీ కళాశాల నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ప్రజా పాలనా విధానం గురించి ప్రాచీన కాలంలో కౌటిల్యుడు దార్శనిక దృష్టితో ఆలోచించాడని, ఆధునిక కాలంలో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం కేంద్రంగా ప్రజా పాలన జరగాలని విశ్లేషించాడని అన్నారు. ఆచార్య పార్థ సారథి మాట్లాడుతూ.. సివిల్ సర్వీస్ పరీక్షల్లో విద్యార్థులు ఎక్కువ మంది పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌ని ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకుంటున్నారని తెలిపారు. పబ్లిక్ పాలసీ గవర్నెన్స్ కోర్సును ప్రయోగా త్మకంగా సిటీ కళాశాలతో పాటు మరికొన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టడం గొప్ప విషయమన్నారు. ఈ కొత్త కోర్సు తీరు తెన్నులు గురించి, బోధనా పద్ధతుల గురించి అధ్యాపకులకు తొలిసారిగా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న సిటీ కళాశాల ప్రిన్సిపల్ బాల భాస్కర్, కన్వీనర్ డాక్టర్. శంకర్ కుమార్‌లను ఆయన అభినందించారు. సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థుల అభిరుచి, మార్కెట్ అవసరాలను అనుసరించి సమకాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పాఠ్యప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించే అవకాశం కల్పించిన ఉన్నత విద్యామండలికి కన్వీనర్ డాక్టర్.శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.విప్లవ దత్ శుక్లా, డాక్టర్.యాదయ్య, డాక్టర్. రవి కుమార్, డాక్టర్.కృష్ణవేణి, డాక్టర్.మల్లిక, డాక్టర్.ఆది రమేశ్, డా.రవీంద్ర బాబు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి 40 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన విశ్రాంత రెవెన్యూ అధికారుల సంఘం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ రాష్ట్ర విశ్రాంత రెవెన్యూ అధికారుల ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ యూనియన్ చైర్మెన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన గౌరవ రెవెన్యూ శాఖామంత్రి శ్రీనివాస్ రెడ్డి రెడ్డిని కలసి ఆర్.ఓ.ఆర్. 2024 ముసాయిదాలోని నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం- 2024 డ్రాఫ్ట్ బిల్లుపై తగు సూచనలను అందజేయడం జరిగింది. అందులో కొత్త చట్టానికి ఆర్.ఓ.ఆర్.-2020లోని (ధరణి పోర్టల్)లలో తయారుచేసిన రికార్డ్‌ను బేస్ రికార్డ్స్ పరిగణనలోకి తీసుకుంటే గత ధరణిలో జరిగిన అవకతవకలు, అక్రమాలకు చట్టభద్రత కలిగించినట్లు అవుతుంది. 2018 (ఎల్ఆర్‌పి) రికార్డును, ప్రస్తుత ధరణి పోర్టల్లోని రికార్డును గ్రామసభలో మాన్యువల్‌గా, ఎలక్ట్రానిక్స్ రూపంలో చదివి వినిపించాలని, డ్రాఫ్ట్ బిల్లోని రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పీపీబీ జారీ చేసే పద్ధతిని పునఃపరిశీలించాలని మంత్రిని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం | ఆగస్టు 31, 2024 | www.navatelangana.com

అగ్ని ప్రమాదాలకు తక్షణ నివారణ అవసరం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక శాఖ హైదరాబాద్‌లో కొన్నేండ్లుగా అగ్ని ప్రమాదాలు బాగా పెరిగిపోతున్నాయని నివేదించిందని తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సామ కొండల్ రెడ్డి తెలిపారు. 2019 నుంచి 2023 వరకు నగరంలో 6,525 అగ్నిమాపక, రెస్క్యూ కాల్‌లు నమోదయ్యాయనీ, 2024లోనే 2,550 కాల్‌లు వచ్చాయని తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌లు, నాణ్యతలేని విద్యుత్ కేబుల్స్ కారణంగా అనేక ఘటనలు జరిగాయనీ, రాష్ట్రంలోని కర్మాగారాల్లో ప్రతి రెండు రోజులకో అగ్నిప్రమాదం జరుగుతుందని తెలిపారు. 2021, 2023 మధ్యకాలంలో ఫ్యాక్టరీలు, పరిశ్రమలలో 600కు పైగా ప్రమాదాలు నమోదయ్యాయి అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ పరికరాల లోపాల వల్ల అగ్ని ప్రమాదాలు పెరిగిపోవడం అన్నది అందరికీ ఒక మేలుకొలుపు కావాలన్నారు. నాసిరకం విద్యుత్ పరికరాల వాడకం, జనసాంద్రత, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రజల భద్రతకు ముప్పును కలిగిస్తుందన్నారు. ఈటీపీ గ్రేడ్ రాగి కండక్టర్ల వంటి అధిక-నాణ్యత విద్యుత్ భాగాలను ఉపయోగించటానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయడం మరింత ప్రాణనష్టాన్ని నివారించడంలో కీలకం అని తెలిపారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు ఎంపీ ఈటల క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోషల్, డిజిటల్ మీడియాను అవహేళన చేస్తూ ప్రొఫెసర్ నాగేశ్వర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమకాలీన రాజకీయ సామాజిక ఇతరత్రా అంశాలపై లోతైన విశ్లేషణ ద్వారా సమాజ హితం కోసం నికార్సన పాత్రికేయులుగా కొనసాగుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను కించపరిచేలా మాట్లాడం సరికాదన్నారు. సమాజ హితం కోసం పని చేసే నాగేశ్వర్‌ను సూడో మేధావి అనడం ఈటల నీతిమాలిన తనానికి నిదర్శనమన్నారు. 40 ఏండ్ల నుంచి పాత్రికేయులుగా ప్రజల పక్షాన తన గళాన్ని వినిపిస్తూ జర్నలిజం వ్యవస్థకు వన్నె తెచ్చిన వ్యక్తి నాగేశ్వర్ అన్నారు. తన వ్యక్తిగత మనుగడకు ఈటల మాదిరి పార్టీలు మారే వ్యక్తి కాదని, సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈటల సూడో పొలిటీషియన్ అని అభివర్ణించారు.

కార్పొరేట్ హంగులతో ఉస్మానియా ఆస్పత్రి

- 32 ఎకరాల్లో నూతన భవన నిర్మాణం
- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ కనెక్టివిటీ: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరం నడిబొడ్డున నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణం కార్పొరేట్‌కి ధీటుగా తెలంగాణకే ఒక రోల్ మోడల్‌గా అన్ని హంగులతో ప్రభుత్వం చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గోషామహల్ పోలీస్ స్టేడియంను కలెక్టర్ సందర్శించి పలు భవనాలు, ప్రాంతాలు, రోడ్లు, నాలా, స్టేడియం ప్రాంతాన్ని మోటర్ సైకిల్‌పై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ఉస్మానియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణం కొసం స్థల పరిశీలన చేశామన్నారు. గోషామహల్ పోలీస్ అకాడమీ స్టేడియంలో గల 31ఎకరాల 39గుంటల స్థలంతోపాటు గూగుల్ మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్ నడిబొడ్డున చేపట్టనున్న ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనాన్ని అన్ని సదుపాయాలతో కార్పొరేట్‌కు ధీటుగా వంద ఏండ్లకు ఉపయోగపడేలా హైదరాబాద్‌కే కాకుండా యావత్ తెలంగాణ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఇక్కడి పోలీస్ అకాడమీ, అనుబంధ శాఖలను బహదూర్‌పూర పేట్ల బుర్జ్‌లోని పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ కేంద్రానికి మార్చుతామని, అక్కడ పోలీస్ శాఖకు అన్ని హంగులతో ట్రైనింగ్ కేంద్రంతో పాటు పలు అనుబంధ కార్యాలయాలకు భవన నిర్మాణాలు చేపడుతామన్నారు. జిల్లా కలెక్టర్ గోషామహల్ చుట్టూ ప్రాంతాలను ఆయన బైక్‌పై వెళ్లి అప్రోచ్ రోడ్లు, నాలాలు, స్టేడియం, అలాగే చుట్టూ పలు ప్రాంతాలను పరిశీలించారు. హైదరాబాద్ ప్రాంత వాసులకే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆస్పత్రికి చేరుకునేలా కనెక్టివిటీ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్డీవో జ్యోతి, పోలీస్ ఏసీపీ ఉదయ్ కృష్ణ, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సయ్యద్ సైదుద్దీన్, సర్వేయర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

భాగ్య నగరం ఉత్సవ కమిటీ కో-కన్వీనర్ నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన భాగ్యనగర్ ఉత్సవ కమిటీ మీటింగ్‌లో భాగ్యనగర ఉత్సవ కమిటీ కార్యదర్శి డాక్టర్ రావినూతుల శశిధర్, నూనె ముందల రవీందర్‌గౌడ్ మేడ్చల్ అసెంబ్లీ కో-కన్వీనర్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో మురహరిగౌడ్, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ రామతీర్థ, సెంట్రల్ కమిటీ మెంబర్ రమేష్ చెల్లా, ప్రభాకర్ దాసంజి, ఉడత నవీన్, జిల్లా, సెంట్రల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

జీపీఎస్ కాలడేరా ప్రభుత్వ టీచర్ హృదయమేరికి ఘన వీడ్కోలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరా ఉపాధ్యా యురాలు హృదయమేరి పదవి విరమణ పొందారు. శుక్రవారం ఆమెను డిప్యూటీ ఈవోలు, ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసి న డిప్యూటీ ఈవోలు రాధాకృష్ణ, నెహ్రూ బాబు, డిప్యూటీ ఐవోఎస్ వరప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయురాలు హృదయ మేరి సేవలను కొనియాడారు. హృదయమేరి 23 ఏండ్ల సర్వీస్‌లో పేద విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పించిం దని, పిల్లల అభివృద్ధికి ఎంతో తోడ్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్థానిక హెచ్‌ఎం ఆంజనేశ్వర్, ప్రధానోపాధ్యాయులు మందడి వెంకటరెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్మల, సుజాత, అమరావతి, సమతా, అమ్మాజి, జయలక్ష్మి, రేష్మా విజయలక్ష్మి, బిల్కిస్, స్వప్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల సమస్యలపై ప్రభుత్వ ఉదాసీనత

- బీమా పెన్షనర్ల రెండు రోజుల జాతీయ సమేళనం ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

సీనియర్ సిటిజన్ల సమస్యలపట్ల ప్రభుత్వ ఉదాసీనత ప్రదర్శిస్తోందని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐఐపీఏ) ఉపాధ్యక్షులు జే.గురుమూర్తి తెలిపారు. నగరంలో రెండురోజులపాటు జరగనున్న సాధారణ బీమా పెన్షనర్ల జాతీయ సమ్మేళనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల కోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ డబ్బులతో జీవిస్తున్న మాకు, పెన్షన్ ఆదాయంపై పన్ను విధిచడం ఏంటన్నారు. వైద్య బీమా ప్రిమియంపై 18శాతం జీఎస్టీ విధించడం, రైల్వే ఛార్జీలలో రాయితీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలకు చెందిన 16000ల మందికిపైగా వితంతు పింఛనుదారులు 15శాతం తక్కు కుటుంబ పెన్షన్‌తో బాధపడుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులు, ఎల్ఐసీ బీమా సంస్థలలో 30శాతం పెంచారని, పీఎస్‌యూల సిఫార్సులను పట్టించుకోవడం లేదన్నారు. నాలుగు ప్రభుత్వరంగా సాధారణ బీమా కంపెనీలను ఒక సంస్థగా విలీనం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్, సెంట్రల్ కమిటీ సభ్యులు ఏం.సంజీవ నారాయణ్, జనరల్ సెక్రెటరీ కే.విజబాస్కర రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం, పరిశుభ్రతపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దాన కిషోర్
- జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాల గార్డెన్ ఫంక్షన్ హాల్ నుంచి గుర్రం చెరువు వరకు నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పరిశీలన
- త్వరితగతిన పూర్తికి ముఖ్య కార్యదర్శి ఆదేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పారిశుధ్యం, పరిశుభ్రతపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్‌ఎండీఏ నిధులు రూ. కోటి 25 లక్షలతో బాల గార్డెన్ ఫంక్షన్ హాల్ నుంచి గుర్రం చెరువు వరకూ 800 మీటర్ల మేర నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ వాణి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకన్న లకు సూచించారు. అనంతరం చాంద్రాయణ గుట్ట జోనల్ పరిధి గుర్రం చెరువు రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఇక్కడ ఇష్టారీతిగా పడి ఉన్న ఇరిగేషన్ శాఖకు చెందిన నీటి పైప్ లు, నిరుపయోగ మరుగుదొడ్లను వెంటనే తొలగించాలని సౌత్ జోన్ కమిషనర్ వెంకన్న, చాంద్రాయణ గుట్ట డిప్యూటి కమిషనర్ సురేందర్ లను ఆదేశించారు. రోడ్డు ఇరువైపులా చెత్త చేదారం, వ్యర్థాలు ఉండడంతో ముఖ్య కార్యదర్శి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాట్ ఈజ్ హ్యాపెనింగ్ అంటూ... సానిటేషన్ హారిబుల్‌గా ఉందంటూ జీహెచ్ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే రోడ్డు గుండా ఎంతో ప్రాముఖ్యత ఉన్న బాలాపూర్ గణేష్ డి నిమజ్జన ఊరేగింపు జరగనుండగా పారిశుధ్యం, పరిశుభ్రత పై అలక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. రెండు రోజుల్లోగా బాలాపూర్ ఎక్స్ రోడ్డు నుండి డీఆర్‌డీవో వెళ్లే రోడ్డు మార్గంతో పాటు బాలాపూర్ గణేష్ డి నిమజ్జన ఊరేగింపు మార్గంలో పారిశుధ్యం, పరిశుభ్రత నెలకొనేలా చూడాలన్నారు. ఈ మార్గంలో పెండింగ్ సీసీ, బిటి రోడ్డు నిర్మాణ పనులను మిషన్ మోడ్ లో చేపట్టి పూర్తి చేయాలన్నారు. శాశ్వత వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించాలని డిసిపి సునీత కు సూచించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S. NO: 148 OF 2022

Between: Vipin Kumar Ranka & another ... Plaintiffs

AND

Samala Chandra Reddy and Others .... Defendants

NOTICE

1. Chinthamalla Madhukar S/o not Known aged 58 Years
2. Chinthamalla Jayalaxmi W/o Mahukar age 53 Years.

Both are R/o Plot No. 109 H.No. 37-93/20/1/A Road No.2 Madhura Nagar Colony: Neredmet cross Road, Sainikpuri, Secunderabad. ..... Defendant No.3 and 4.

Please Take Notice that above named Plaintiff filed the above Suit for perpetual injunction in respect of the suit schedule property against the defendants and case in posted for appearence of defendants No.3 and 4 on 05-09-2024. Inspite of this notice if you above named defendants No.3 and 4 fails to appear before the above Mentioned Court on 5-9-2024 at 10-30AM either in person or through an advocate you will be set-exparte and the Hon'ble court will be passed appropriate orders.

(BY ORDER OF THE COURT)

CH. Narendraprasad
P.Sreedhar
I. Kistaiah
N. Mahender
K. Kishan
Advocates
BHONGIR.
9247121003.

IN THE COURT OF THE HON'BLE JUDGE II - ADDL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S NO.194 OF 2023

Between:

Veludandi Niranjani @ Bathula Ramya, D/o. Late: Thirupathaiah, Age:52 Yrs, Occ: House hold, Presently residing at USA na local address H.No.2-10-161/1, Teachers colony, Phase-1, Subedari, Hanumakonda. ...Plaintiff

And

1. Veludandi Venkatamma, W/o. Late Thirupathaiah, Age 74 Years, Occ: Household.
2. Veludandi Prasad, S/o. Late Thirupathaiah, Age 49 Years, Occ: Agriculture
3. Veludandi Sudheer Kumar, S/o. Late Thirupathaiah, Age 46 Years Occ : Agriculture
4. Veludandi Laven kumar, S/o. Late Thirupathaiah, Age 42 Years, Occ: Accounting.

1&4 Residing at R/o. H.No.29-3-116 Chinthagattu, Hasanparthy (M) Hanumakonda Dist.

5. Veludandi Satyanarayana, S/o. Late Lasumaiah, Age78 years, R/o. Plot No.30 Sarvaskhi Colony, Near Padmashali Kalyan mandapam, West maredupalli, Secunderabad, Hyderabad-500026.
6. Veludandi Narsaiah@Naresh, S/o. Late Lasumaiah,Age72 years, Occ: Doctor, R/o H.No.6-1-132/61, Padmarao Nagar, Secunderabad, Hyderabad-506061. ...Defendants

NOTICE

Please take notice that the Plaintiff filed the suit for Partition and separate possession against you the Defendants No.5 & 6. You are hereby direct to appear before the II-Addl Junior Civil Judge at Hanumkonda, on 20-09-2024, at 10:30.A.M, through your legal counsel or party in person. Failing which the matter will be decided ex-party.

// By the order of the court //

P. REVATHI DEVI
B.SC.,BED.,MA.LLM.ADR.
ADVOCATE
Date: 16-08-2024 HANUMKONDA

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R. DISTRICT;
AT :: HAYATHNAGAR
O.S. NO. 481 OF 2024

Between:-
MANGU PADMAJA DEVI & 2 OTHERS ...PLAINTIFFS

AND

THE TAHASILDAR, HAYATHNAGAR MANDAL & OTHERS ...DEFENDANTS

TO ALL CONCERNED ...DEFENDANTS

NOTICE

Please take notice that the above named Plaintiffs filed suit for declaration to declare that the Plaintiffs are the sole legal heirs of the deceased Late Ramkiran Mangu S/o Mangu Seetha Rama Rao. He died on 14.10.2017.

The above suit is posted to **04.09.2024** for appearance. Any persons intend to oppose the claim of the Plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defence. If any at **10.30 AM** on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard & decided exparte.

// By Order Of Hon'ble Courts //

Sd/-
P. VIJAYA LAKSHMI
ADVOCATE
H.No. 4-4-83/5, Flat No. G-2, Sri Naina Villa, Veera Reddy Colony, R.No. 2, Nacharam, Hyderabad 500076.
Ph. +91 9959643795
// COUNSEL FOR THE PLAINTIFFS //

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S. NO: 6 OF 2021

Between: Bovilla Bhaskar Reddy ... Plaintiff

AND

Jogi Venkateshwara Rao .... Defendant

To

Jogi Venkateshwara Rao, S/o Adinarayana, aged about 47 Years, Occ:Business, R/o. D-No. 2-3-675/2, Opp: Lane to DCP Office, New Thirumala Nagar, Police Lines, Amberpet, Hyderabad.

Take Notice that above named Plaintiff filed a Suit against you for Specific Performance of Agreement of Sale in respect of the Suit schedule property, So for as numbers of times Summons were sent through court and Registered Post to your addresses, but one reason or the other it is not served upon you, the above case is posted on 23-10-2024 for your appearance. You will be present before the above said Court by 10-30a.m, on the said date by person or your advocate other wise the court will pass appropriate orders against you all.

(BY ORDER OF THE COURT)

CH. RAJANI
ADVOCATE
BHONGIR.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XII ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R. DISTRICT
AT : RAJENDRANAGAR
O.S.No. 418 OF 2024

Between:

Mungi Navaneetha & Others ..PLAINTIFFS

AND

The Tahsildar & Another ..DEFENDANTS

NOTICE

To,
All Concerned.

Take Notice that the above named plaintiffs have filed the above suit for Declaration, that they are the Legal Heirs of Late Mungi Jaipal Reddy. The above suit is posted on 09-09-2024, at 10.30 am, before the above said court. If anyone has got any objections for the above declaration they can appear before the said court, failing which the matter will be heard and decided as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

P. VIJAYA BHASKER REDDY
RAMAKRISHNA
ADVOCATES
3-4-729, Lingampally, Barkatpura, HYDERABAD – 27

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 30/2019
O.S. No. 561/2013

Between:

Teki Venkateswarlu, S/o. Anjaneyulu, Employee, D.No. 13-2-17, Kotilingala pela, Rajamahendravaram, E.G.Dt. (AP) ...DHr

AND

Satyavada Tulasi Lakshmi (died)
Satyavada Lakshmi and Others ...J.Drs 2 to 5

Satyavada Suguna, W/o. Reddy, Hindu, aged 61 years, Alwal, Near Santhoshi Matha Temple, Secundarabad, Telangana State. ...5th J.Dr

పై నెంబరు Execution Petition E.P. 30/2019 వారంటు గ్రంధం 5వ JDr కు Or 21, R 34 CPC Notice నిమిత్తం ది.వి. 23-9-2024నకు పై కోర్టులో వాయిదా అయియున్నది. సదరు విషయమై JDr కు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల వారు ది.వి. **23-9-2024వ తేదీ ఉదయం గం॥ 10.30** ని॥లకు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై శ్రీకోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేనిఎడల శ్రీ కోర్టు వారిచే Expaerty Orders Pass కాబడును.

CH.PRABHAKAR RAO
రాజమహేంద్రవరం Advocate for DHr
23-8-2024 Rajamahendravaram

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT.
AT: HAYATHNAGAR.
O.S.NO. 984 OF 2023.

Between:

Kotha Ravinder Reddy &others ..... Plaintiffs

AND

Etikala Bal Reddy &others .....Defendants

To,

1. Etikala Ram Reddy s/o Late E. Venkat Reddy,Aged about 81 years, Occ: Agriculture, .. Defendant No.2
2. Etikala Lachi Reddy s/o Late E. Venkat Reddy,Aged about 75 years, Occ: Agriculture, .. Defendant No.4
3. Etikala Pulla Reddy s/o Late E. Ram Reddy,Aged about 90 years, Occ: Agriculture, .. Defendant No.8
4. Etikala Venkat Reddy s/o E. Pulla Reddy, Aged about 35 years, Occ: Agriculture, .. Defendant No.9
5. Muthedi Narayana Reddy s/o Late M. Gopi Reddy, Aged about 70 years, Occ: Agriculture, .. Defendant No.10
6. Muthedi Narasimha Reddy s/o Late M. Chandra Reddy, Aged about 62 years, Occ: Agriculture .. Defendant No.11

All are R/o Pedda Amberpet village, Abdullapurmet Mandal, Ranga Reddy District

Please take notice that the Plaintiffs have filed the above suit against you and others, to declare the Regd. Sale Deed bearing Doct. No.6455/1986, Dt:16-05-1986, regd. In S.R.O.Hyderabad East as null and void and not binding on the Plaintiffs. The above suit is posted to 20.09.2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 20.09.2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Open Plot bearing Plot No.44, admeasuring 222 sq. yards or 185.61 sq. meters in Sy.No.393 Part, situated at Pasumamla village, Abdulla purmet (Previously Hayath nagar) Mandal, Ranga Reddy District Telangana State and bounded by: **NORTH :** 25' wide Road. **SOUTH :** Plot No.53. **EAST :** Plot no.43 WEST : Plot No.45

(BY ORDER OF THE COURT)

M.SHANKARAIAH
Advocate
Brundavan Colony, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE R, R, DIST AT: HAYATHNAGAR
O.S. No. 643 OF 2024

Between:

1, Samala Bal Reddy, S/o Late Samala Buchi Reddy, aged about 58 years, Occupation: Agriculture, R/o H. No. 8-185, Koheda Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District-501 511, T.S. & others. ...Plaintiffs

AND

1. The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All concerned. ...Defendants

To,
All concerned

Know all men by these presents that the plaintiffs Samala Bal Reddy & other had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and All Concerned for Declaring them as Legal Heirs of deceased Late Samala Lakshmamma, Vide O.S. No. 643 of 2024 on the file of the Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted to 12-09-2024. So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.

AKKI SHEKAR,
A. NAGI REDDY,
Advocates

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE R, R, DIST AT: HAYATHNAGAR
O.S. No. 628 OF 2024

Between:

1, Patelgudem Parijatha, S/o Late Patelgudem Sambaiah, aged about 51 years, Occupation: Labour, R/o H. No. 7-48, Koheda Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District-501 511, T.S. & others ....Plaintiffs

AND

1. The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All concerned. ...Defendants

To,
All concerned

Know all men by these presents that the plaintiffs Patelgudem Parijatha & other had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and All Concerned for Declaring them as Legal Heirs of deceased Late Patelgudem Sambaiah, Vide O.S. No. 628 of 2024 on the file of the Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted to 09-09-2024. So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.

AKKI SHEKAR,
A. NAGI REDDY,
Advocates

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE , RANGA REDDY DISTRICT :
AT : HAYATHNAGAR
O.S. No. 669 of 2024

Between:

Shams Shabana and others ...Plaintiffs

AND

All concerned ..Defendants

To,
All Concerned

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late NASREEN SULTANA W/O KHAJA MISBAH UDDIN who died on 23-02-2010 in respect of Suit Schedule Property and the same has been posted on 01-10-2024. If any person(s) having any objection or claims, they may appear on 01-10-2024 at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that plot No. 209 North Part, admeasuring 200 Sq.Yds or equivalent to 167.22 Sq.Mtrs, in Survey Nos. 51, 51/ , 51(A), 51/A, 51/1, 51/5, 51/7, 6 & 51/5, Situated at Piglipur Village, Hayathnagar, Ranga Reddy District, and bounded by :North : Plot No. 210
South : Plot No. 209 South Part
East : 60' ft wide Road
West : Open Space

\\ By order of the court \\

M/s. K. Surender Reddy
Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

IN THE COURT OF HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE , RANGA REDDY DISTRICT :
AT : HAYATHNAGAR
O.S. No. 66 of 2020

Between:

Gudala Mallesh ...Plaintiff

AND

K. Manoj Reddy and others ...Defendants

To,

1) K. Manoj Reddy S/o K. Sai Reddy R/o. Dwarakamai Colony, Vanasthalipuram,Hyderabad
2) C. Sunitha Devi W/o C. Anantha Reddy R/o. Plot No. 152, Venture –II,SBH Colony, L.B.Nagar, Hyd.
3) Syeda Mehar Sultana W/o Md. Habeej Khan R/o. H No. 1-2-234/46/C, Aravindanagar Colony, Domalguda,Hyderabad
(Defendants No. 1 to 3)

Please take notice that, the Plaintiff has filed the above SUIT for declaration of title and perpetual injunction and declare Registered sale deeds vide document bearing No. 253/2000 dated 13-01-2000, 6657/2003 dated 06-06-2003 and 2610/2005 dated 25-04-2005 as null vide in respect of suit schedule property against you. And the same has been posted on 17-09-2024 at 10:30 AM for your appearance. Hence, you are advised to appear before the Hon'ble Court on the said date and time, otherwise the matter will be decided against you.

SCHEDULE OF PROPERTY

All that the plot No. 279, admeasuring 200 Sq.Yds, in Survey No. 196, Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District, under Wared No. 4, Blcok No. 9 of GHMC, L.B.Nagar circle, and bounded by :
North : Plot No. 280
South : Plot No. 278
East : 25' wide Raod
West : Plot No. 239

\\ By order of the court \\

M/s. Akkinapally Ramgopal Rao
Advocate
H No. 11-8-92/11, Kranthinagar Saroornagar, Hyderabad
Cell 9966921100

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT
AT : RAJENDERNAGAR.
O.S. NO. 401 of 2024

Between:-

Smt. Modepu Anitha & two others ...Plaintiffs.

AND

1. The Tahsildar
2. All concerned ....Defendants

NOTICE

To,
All Concerned,

Please take notice that the plaintiffs herein filed the above suit against All the concerned, for declaring the plaintiff s are the legal heirs of late Sri Modepu Ashok, the above suit is posted on 20-09-2024 for your appearance and objections if any.

Therefore, you are hereby requested to appear before the above said court on 20-09-2024 at 10.30 a.m., either in person or through an Advocate duly instructed and file your counter and objections if any, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

P. RAMALAKSHMA REDDY
Advocate
3-4-174/15, Radha Krishna Nagar, Hyderguda, R.R. District.
Counsel for the Plaintiffs.
Cell:9848061590.

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT & SESSIONS JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.No. 414 OF 2019
IN
O.S.No. 547 OF 2019

Between:

Smt.Mulagashi Bharathamma ...Petitioner/Plaintiff

AND

Kanchameedi Srihari & others ...Respondents/Defendants

To,

Venkata Rama Reddy, Aged about 40 years, Occ: Business, R/o H.No.8-1-363/117, Aditya Nagar Colony, Hyderabad-500008.

...Respondent/Defendant No.20

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Partition & Separate Possession, Perpetual Injunction and declaration of the impugned documents as null and void and not binding on the plaintiff and IAfor adinterim injunction in respect of suit schedule property against you and others the said case is posted on 12-09-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 12-09-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //

M.BABITHAM.ROHIT
Advocates.
Flat No.101, Annapurna Arcade, Near Khila Maisamma Temple, Kothapet, Hyderabad
Cell: 9652737340.

బహిరంగ ప్రకటన

ప్రజానీకానికి మరియు సంస్థలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి. డా॥ ప్రీతి గోనపాటి, భర్త : కె.పి. రాఘవేంద్ర ఇక్కడ వివరిస్తున్న ఆస్తిని విక్రయించాలని భావిస్తున్నారు. ప్లాట్ నెం. 66 యొక్క పశ్చిమ భాగం, సర్వే నెం. 16లో, విస్తీర్ణం : 150.00 చ.గజాలు, ప్రశాంత్‌నగర్ కాలనీ వద్ద ఉన్నది, కొత్తగూడ గ్రామం, జి.హెచ్.ఎం.సి. క్రింద, శేరిలింగంపల్లి సర్కిల్ మరియు మండలం, ఆర్.ఆర్.జిల్లా, పాలుగుళ్ల రమణారెడ్డి నుంచి మరియు ప్లాట్ నెం. 66 యొక్క తూర్పు భాగం, సర్వే నెం. 16లో, విస్తీర్ణం : 150.00 చ.గజాలు, ప్రశాంత్‌నగర్ కాలనీ వద్ద ఉన్నది, కొత్తగూడ గ్రామం, జి.హెచ్.ఎం.సి. క్రింద, శేరిలింగంపల్లి సర్కిల్ మరియు మండలం, ఆర్.ఆర్.జిల్లా, కర్రా రమణారెడ్డి నుంచి మరియు భాగం అమ్మకానికి పైన చెప్పబడిన యజమానులు పరిగణనలోకి తీసుకోగల మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.

చెప్పబడిన ఆస్తి విషయంలో ఏదైనా అభ్యంతరాలు/క్లయిమ్‌లు ఉన్నచో సంబంధిత పత్రాలతో క్రింద సంతకం చేసినవారిని ఇక్కడ పేర్కొన్న చిరునామాలో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఉదయం 10:00 గం. నుంచి సాయంత్రం 6:00 వరకు ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 15 రోజుల్లోగా కలువగలరు. ఈ విషయంలో విఫలమైనచో, చెప్పబడిన ఆస్తికి సంబంధించి అభ్యంతరాలు లేదా క్లయిమ్‌లు లేవని భావించబడును మరియు చెప్పబడిన ఆస్తికి సంబంధించి లావాదేవీలు నిర్వహించుటకు నా క్లయింట్ స్వేచ్ఛ కలిగి ఉంటారు.

సం/-
(జి.వెంకటసుబ్బయ్య)
అడ్వొకేట్,
ఆఫీసు నెం: 221, 2వ అంతస్తు, కుబేరా టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29,
సెల్ : 9866573130

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT & SESSIONS JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 547 OF 2019

Between:

Smt.Mulagashi Bharathamma ...Plaintiff

AND

Kanchameedi Srihari & others ...Defendants

To,

20) Sri.G.Raghavendra Reddy S/o Venkata Rama Reddy, Aged about 40 years, Occ: Business, R/o H.No.8-1-363/117, Aditya Nagar Colony, Hyderabad-500008. ...Defendant No.20

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Partition & Separate Possession, Perpetual Injunction and declaration of the impugned documents as null and void and not binding on the plaintiff in respect of suit schedule property against you and others the said case is posted on 12-09-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 12-09-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //

M.BABITHAM.ROHIT
Advocates.
Flat No.101, Annapurna Arcade, Near Khila Maisamma Temple, Kothapet, Hyderabad
Cell: 9652737340

IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT & SESSIONS JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.No. 413 OF 2019
IN
O.S.No. 547 OF 2019

Between:

Smt.Mulagashi Bharathamma ...Petitioner/Plaintiff

AND

Kanchameedi Srihari & others ...Respondents/Defendants

To,

20) Sri.G.Raghavendra Reddy S/o Venkata Rama Reddy, Aged about 40 years, Occ: Business, R/o H.No.8-1-363/117, Aditya Nagar Colony, Hyderabad-500008.

...Respondent/Defendant No.20

Please take Notice that, the Plaintiffs have filed the above Suit for Partition & Separate Possession, Perpetual Injunction and declaration of the impugned documents as null and void and not binding on the plaintiff and IAfor adinterim injunction in respect of suit schedule property against you and others the said case is posted on 12-09-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 12-09-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //

M.BABITHAM.ROHIT
Advocates.
Flat No.101, Annapurna Arcade, Near Khila Maisamma Temple, Kothapet, Hyderabad
Cell: 9652737340.

ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకులు పిట్టల నరేష్ పుట్టినరోజు వేడుకలను చిల్కానగర్ డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలు పిట్టల నరేష్‌ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో అంబటి జగదీష్, బన్నాల ప్రవీణ్, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, జల్లి మోహన్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డికి సన్మానం



నవతెలంగాణ పోచారం

పోచారం మున్సిపల్ కమిషనర్ వేమన రెడ్డికి పాలకవర్గ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇక్కడ ఏడాదిగా విధులు నిర్వహిస్తున్న వేమన రెడ్డి శనివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం ఆయనకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం పాలకవర్గం ప్రతినిధులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని మున్సిపల్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పోచారం మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మెన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ ఆలయ పునఃప్రతిష్ట



- పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌జీఆర్ఐ గేట్ -2 వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, డోనర్ సంతోష్ నంద, ఈవో భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆలయ ట్రస్టీలు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు, వివిధ పార్టీల నాయకులు, ఎద్దుల కొండల్‌రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్‌లో డివిజన్ వార్డు కార్యాలయంపై రెండో అంతస్తు నిర్మాణానికి రూ.33 లక్షలు, దుర్గానగర్ కాలనీలో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారి రూప, ఏఈ శ్రవంతి, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

బొంతు శ్రీదేవిని కలిసిన వెంకట్‌రెడ్డి నగర్ కాలనీ కార్యవర్గ సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని వెంకట్‌రెడ్డి నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కార్పొరేటర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు తమ కాలనీలోని సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. సీసీ రోడ్డు డ్యామేజ్ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూజీడీ పైప్ లైన్ చిన్నదిగా ఉండడంతో సమస్య వచ్చిందని పేర్కొన్నారు. పైప్ లైన్‌ను పెద్దదిగా వేయించాలని కోరారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీ సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలోలో వెంకట్ రెడ్డి నగర్ నూతన ప్రెసిడెంట్ నరసింహ గౌడ్, వైస్ ప్రెసిడెంట్స్ ముత్యాలు, మురళీధర్ గౌడ్, సాయికుమార్, జనరల్ సెక్రెటరీ శివారెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, అయ్యప్ప కాలనీ ప్రెసిడెంట్ పెంటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు, డ్రగ్స్, గంజాయి నిషేధించాలి





- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి

నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో బెల్టు షాపులు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను ప్రభు త్వం నిషేధించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఎల్ కమలా నగర్ జిల్లా ఆఫీసులో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణజ్యోతి మాట్లాడుతూ.. బెల్ట్ షాపులు, ఆలయాలకు, బడులకు, జనవాసాలకు దూరంగా ఉండాలన్నారు. రామంతాపూర్, కేటీఆర్ కాలనీ దగ్గర వైన్స్‌లు ఉండడంతో రాత్రి పూట మహిళలు ఆ రోడ్డుగుండా రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మందుబాబుల వీరంగంతో రోడ్డు మొత్తం బ్లాక్ చేసే పరిస్థితి కనిపిస్తుందన్నారు. మందుబాబుల రాకతో బీరప్పగడ్డ రోడ్డు మొత్తం బ్లాక్ అవుతుందని, వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో చిన్నారులు డ్రగ్స్‌కు బానిసలు అవుతున్నారని వాపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో గంజాయి దొరకడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల రాకపోకలు సంఖ్య పెరగడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలన్నారు. జిల్లా కార్యదర్శి ఎం. వినోద మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, నర్సులు, ఫోర్త్ క్లాస్ వర్కర్స్ నామమాత్రంగా ఉన్నారని, ప్రభుత్వం వారిని వెంటనే భర్తీ చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో అక్టోబర్ 21న రాష్ట్ర మహాసభలు నిర్వహించబోతున్నామని చెప్పారు. మేడ్చల్ జిల్లాలో బస్తీ కమిటీలు, నూతన కమిటీలు ఎన్నుకొని మేడ్చల్ జిల్లాలో జిల్లా మహాసభలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సఫీయ సుల్తాన, ఆఫీస్ బేరర్స్ ఏ. విజయ, మంగ, లక్ష్మీదేవి, ఎన్. పద్మ, శారద, ఎస్. నాగమణి, రాజ్యలక్ష్మి షాహిన్ పాల్గొన్నారు.



మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహనగర్ కాలనీలో ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణుడి పూజలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభోధ సేవా సమితి నిర్వాహకులు, నాయకులు రమేష్ రాథోడ్, దండెం నరేందర్, మంజుల, కాలనీ వాసులు ఉన్నారు. -నవతెలంగాణ,కాప్రా

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్‌గా అమర్ సింగ్

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్పొరేటర్లు
- అవినీతి రహిత పాలనే లక్ష్యం
- విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ నేతలు





నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లాలో మరో కార్పొరేషన్ హస్తగతమైంది. ఇప్పటి వరకు గులాబీ ఖాతాలో ఉన్న పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరింది. పీర్జాదిగూడ కార్పొరేషన్12వ డివిజన్ కార్పొరేటర్ అమర్ సింగ్‌ను 20 మంది కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మేయర్‌గా అమర్ సింగ్‌ను, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సూచించగా 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ బలపరిచారు. అనంతరం కౌన్సిల్ సమావేశానికి హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా అమర్ సింగ్‌ను మేయర్‌గా ఎన్నుకున్నట్లు కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు.

నగరాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా: అమర్‌సింగ్

మేయర్‌గా ఎన్నికైన అనంతరం కార్పొరేషన్‌లోని మేయర్‌గా ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించాక అమర్‌సింగ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మేయర్ పదవీ అప్పగించిన ప్రతి కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తాను మేయర్ కావడానికి అన్ని రకాలుగా సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అదే విధంగా అవినీతి రహితంగా పాలన అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

భారీ విజయోత్సవ ర్యాలీ..

అమర్ సింగ్ మేయర్ కావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం నుండి మొదలైన ర్యాలీలో వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవిలతో పాటు డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో జరిగిన పాలనకు అతీతంగా పీర్జాదిగూడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేందేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిని పూర్తి స్థాయిలో బయటకు తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మెన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పీర్జాదిగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, దర్గా సుధాకర్ రెడ్డి, చింతల నర్సింహ రెడ్డి, పాశం రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-కాప్రా

వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా మున్సిపల్ కార్యాలయంలో డీసీ జగన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా బండారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ మహేష్, ఈఈ హరిలాల్, సీఐ అంజయ్య, డీజీఎం సతీష్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు కౌన్సిలర్ గణేష్ అభినందన



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని జెడ్పీ బాలుర స్కూల్‌లో మేడ్చల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీల్లో శుక్రవారం జరిగిన ఫైనల్‌లో పూడూర్ టీం పై కిష్టాపూర్ టీం విజేతగా నిలిచింది. గెలిచిన టీం సభ్యులను కౌన్సిలర్ తుడుం గణేష్ అభినందించారు. ఈ క్రీడలు పోలీసులకు యువతకు మధ్య సత్సంబంధాలు పెంచేందుకు దోహదం చేశాయన్నారు. వాలీబాల్ పోటీల ఏర్పాటుకు కృషి చేసిన మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, సీఐ సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలిపారు.

ఇందిరా నగర్ ట్రంక్ లైన్‌లో పూడికతీత



నవతెలంగాణ-కాప్రా

ఇందిరా నగర్ ట్రంక్ లైన్‌లోపల ఉన్న పూడిక తొలగింపు పనులను ఉప్పల్ జలమండలి, ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారంలో పర్యటించిన సమయంలో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద, రాఘవేంద్రనగర్‌లో చిన్న వర్షానికి నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై ఎమ్మెల్యే జలమండలి, ఇంజనీరింగ్ అధికారులను పనులు ఎవరు చేస్తారని అడగ్గా మాది కాదంటే మాది కాదు అంటూ దాటవేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి వారంలోపల పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో జలమండలి, ఇంజనీరింగ్ అధికారులు కలిసి శుక్రవారం గ్రాబర్ మెషిన్ సహాయంతో ట్రంక్ లైన్‌లోని పూడికను తొలగించారు. ఈ పనులను కార్పొరేటర్ పర్యవేక్షించారు. మొదటి మ్యాన్ హోల్ నుండి చివరి మ్యాన్ హోల్ వరకు డీప్ క్లీనింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, సంజన్న, కట్ట బుచ్చన్న గౌడ్, గియాసుద్దీన్, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిద్దాం

- నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిద్దామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘం పరిధిలోని 6 వ వార్డు శిల్పా నగర్‌లో 'డ్రై డే' ఫ్రైడేలో భాగంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్, టేమోపాస్ స్ప్రే, బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు దోమలు వృద్ధి చెందే ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు టైర్లలోని నీటిని ప్రతి శుక్రవారం ఖాళీ చేయాలన్నారు. పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు, ఇంటి పరిసరాలలోకి వచ్చే మున్సిపల్ చెత్తబండికి అందించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంట్లోని సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్,



మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్, 6వ వార్డు

గుర్రపు డెక్కతో దోమల బెడద, దుర్వాసన..

- అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి

వ్యక్తం చేసిన కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గుర్రపు డెక్కను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో దోమల బెడద, దుర్వాసన పెరిగిపోతుందని, గుర్రపు డెక్కను ఎప్పటికప్పుడు తీసివేయాలని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా గుర్రపు డెక్కను నామమాత్రంగానే తొలగిస్తున్నారని అధికారుల పనితీరుపై మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సఫిల్ గూడలో తొలగిస్తున్న గుర్రపుడెక్క పనులను శుక్రవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గుర్రపు డెక్కను తీసివేత పనులలో వేగం పెంచాలని, వర్క్ ఆర్డర్‌లో ఉన్న విధంగా హిట్ లిస్టులో పెట్టాలన్నారు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి పెట్టాలని కోరారు.

గుర్రపు డెక్క తొలగింపు పనులు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బండ చెరువులో ఇరిగేషన్ డిపార్టుమెంట్ చేస్తున్న డ్రయినేజీ మళ్లింపు పనులను, గుర్రపు డెక్క తొలగింపు పనులను వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం వినాయక నగర్‌లోని 22వ లైన్‌లో రూ.22 లక్షల వ్యయంతో జరగబోతున్న కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ పృథ్వీ, డీఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, ఇంజనీరింగ్ సూపర్వైజర్లు సాగర్, వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సాయి సురేష్, జగదీష్ చారి, శివ గౌడ్, శ్రీకాంత్, గోపాల్, స్థానిక కాలనీవాసులు శశి, బాలరాజ్, పాల్గొన్నారు.

తులం బంగారం హామీని అమలు చేయాలి



- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే

మల్లారెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - జవహర్‌నగర్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవెన్యూ కార్యాలయంలో 198 మందికి రూ.1,00,116 చొప్పున కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వం అందించే సహాయం వారి తల్లిదండ్రులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులను కల్యాణమండపంలోనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా తహశీల్దార్ సుచరిత, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్ కుమార్, పల్లపు రవి, కుతాడి శ్రీకాంత్, రాజ్ కుమార్, మేకల లలిత యాదవ్, అలగిరి చిత్ర సుబ్రహ్మణ్యం, బింగి లావణ్య సతీష్ గౌడ్, ఆలూరి సంగీత రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, నాయకులు జిట్ట శ్రీనివాస్ రెడ్డి, మనోదర్‌రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-కీసర

ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిదిలో 56 మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణిత శ్రీకాంత్ గౌడ్ లతో కలిసి అందజేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అశోక్ కుమార్ , కమిషనర్ ఎ.నాగమణి , వైస్ చైర్మన్ మదిరెడ్డి నరేందర్ రెడ్డి , కౌన్సిలర్ల నాను నాయక్,నాగాయిపల్లి సుజాత, మంగళాపూరి వెంకటేష్, సురేఖ గౌడ్, వెంకటేష్, స్వప్న హరి గౌడ్, సరిత వెంకటేష్,ముప్ప శ్రీలత, వెంకటరమణ, అనురాధ యాదగిరి గౌడ్, రమేష్ గౌడ్,మాదిరెడ్డి నరసింహ రెడ్డి,మొర మౌనిక నరహరి రెడ్డి, రామరం శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వదియాల రజినీ,వహీదా బేగం, మేనేజర్ వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది,వాటర్ వర్క్స్ ఏఈ పాల్గొన్నారు.



ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ సెయింట్ మేరీస్ కాలనీలో ఫాతిమా మాత ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి పుట్టినరోజు పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విల్సన్ డేవిస్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ మాతృభాష అయిన తెలుగును గౌరవించాలని, దేశభాషలందు తెలుగు లెస్స అని మన తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. పిల్లలందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలందరిని ఆకట్టుకున్నాయి.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో రసాభాస

- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. మేడ్చల్ మండలం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలకు చెందిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వారు వెళ్లిపోయాక కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు సమాచారం ఇవ్వకుండా కల్యాణ లక్ష్మి చెక్కులు ఎలా పంపిణీ చేస్తారని బీఆర్ఎస్ నేతలతో కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. ఇంకా మీరే అధికారంలో ఉన్నట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి జవాబుగా మేము మీకు ఎందుకు చెప్పాలి.. అధికారులు సమాచారం ఇవ్వాలని వారు బదులిచ్చారు. ఈ విషయమై మేడ్చల్ డిప్యూటీ తహశీల్దార్ సునీల్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు అడగగా మేము లబ్ధిదారులకు మాత్రమే చెప్పామని వారు సమాధానం ఇచ్చారు.

మిక్సీని ఇలా వాడుదాం...

ఉదయం చట్నీ చేయటం మొదలు... గ్రేవీ మసాలా వరకూ ప్రతి ఒక్క అవసరానికి మిక్సీని వాడతాం. మిక్సీ లేనిదే పని అవ్వదనే పరిస్థితి వచ్చింది. మరి అలాంటి వస్తువుని జాగ్రత్తగా వాడాలంటే ఏమేం టిప్స్ పాలో అవ్వాలో చూద్దాం.

మెల్లిగా..

మిక్సీ వాడేటప్పుడు ఒకేసారి దాని స్పీడ్ పెంచొద్దు. ఫస్ట్ మోడ్‌లో పెట్టి కాసేపయ్యాక సెకండ్ మోడ్‌లోకి వెళ్ళాలి. మరీ అవసరం అనుకుంటే లాస్ట్ మోడ్ వరకూ వెళ్ళండి.

రెగ్యులర్‌గా క్లీనింగ్..

రెండు వారాలకొకసారైనా సబ్బునీటితో క్లీన్ చేయాలి. టూత్ బ్రష్‌తో కింద భాగంలోనూ శుభ్రం చేసుకోవాలి. క్లీన్ చేసేటప్పుడు తడి లేకుండా చూసుకోండి.

జార్స్ పెట్టేటప్పుడు..

అదే విధంగా జార్స్ ఎలా పడితే అలా పెట్టి మిక్సీ ఆన్ చేయొద్దు..




జార్ పూర్తిగా సెట్ అయ్యాకనే మిక్సీ ఆన్ చేయాలి. అదే విధంగా, ఏదైనా మిక్సీ పట్టాక అందులో వాటర్ వేసి మిక్సీ చేయండి. పొడులని మిక్సీ చేసేటప్పుడు దాన్ని ఆపి ఆపి పొడి చేసుకోవటం మంచిది.

సగం పరిమాణంలో..

జార్‌ను పూర్తిగా నింపేయొద్దు. దీని వల్ల మిక్సీ త్వరగా పాడవుతుంది. పదార్థాలు కూడా మెత్తగా అవ్వవు. అందుకే, ఓవర్‌లోడ్ వద్దు. దీంతో పాటు మిక్సీ రన్ అవుతుండగా మూత తీసి చూడడం వంటివి చేయొద్దు. ■

నిజం దాచిపెట్టి...

పెండ్లి అంటే రెండు శరీరాలు ఒకే ప్రాణంగా మారడం. పెండ్లి తర్వాత భార్యా, భర్తలు అన్యోన్యంగా కలిసి జీవించాలని కోరుకుంటారు. ఎంత ప్రేమగా ఉన్నా చిన్నచిన్న గొడవలు, మనస్పర్థలు సహజం. ఇలాంటివి ఎన్ని వచ్చినా ఒకరినొకరు అర్థం చేసుకొని కలిసి జీవించేలా చేసేదే పెండ్లి. అయితే కొంత మంది చిన్న విషయాలకే విడిపోవాలని చూస్తుంటారు. ఇంకొందరు ఎంత పెద్ద సమస్య వచ్చినా విడిపోకుండా అలా భరిస్తూ ఉంటున్నారు. ఆ బంధం నుండి బయటకు రావడానికి ఇష్టపడరు. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్...



పవిత్రకు 26 ఏండ్లు, రఘుకు 28 ఏండ్లు. ఇద్దరికీ పెండ్లి జరిగి ఆరు నెలలు అవుతుంది. రఘు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. పవిత్ర కూడా ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. ఇద్దరి జోడీ బాగుంటుందని పెద్దలు మాట్లాడుకొని సంబంధం కుదిర్చారు. పెండ్లికి ముందు ఆరు నెలల వరకు ఇద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. ఒకరి గురించి ఒకరు తెలుసుకున్నారు. పెద్దల సమక్షంలో పెండ్లి చేసుకున్నారు. రఘుకు కట్నంగా 25 లక్షల రూపాయలు, 32 తులాల బంగారం, రెండు కిలోల వెండి ఇచ్చారు. పెండ్లి తర్వాత ఇరు కుటుంబ సభ్యులు కలిసి తీర్థయాత్రలు కూడా చేశారు. అయితే రఘు, పవిత్రకు జరగాల్సిన మొదటి రాత్రిని మాత్రం ముహూర్తాలు బాగోలేదని నెల రోజులు గడిపేశారు.

పెండ్లికి ముందు ఆరు నెలల వరకు ఇద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. ఒకరి గురించి ఒకరు తెలుసుకున్నారు. పెద్దల సమక్షంలో పెండ్లి చేసుకున్నారు. రఘుకు కట్నంగా 25 లక్షల రూపాయలు, 32 తులాల బంగారం, రెండు కిలోల వెండి ఇచ్చారు. పెండ్లి తర్వాత ఇరు కుటుంబ సభ్యులు కలిసి తీర్థయాత్రలు కూడా చేశారు. అయితే రఘు, పవిత్రకు జరగాల్సిన మొదటి రాత్రిని మాత్రం ముహూర్తాలు బాగోలేదని నెల రోజులు గడిపేశారు.

చివరకు పవిత్ర ఇంట్లో వాళ్లే ముహుర్తం చూసి కార్యక్రమం జరపడానికి ఏర్పాట్లు చేశారు. కానీ రఘు ఇష్టపడలేదు. కొత్త కదా కంగారు పడుతున్నాడని కాస్త సమయం ఇద్దామనుకున్నారు. ఈలోపు పవిత్రకు వీసా రెడీ అయ్యింది. ఇద్దరూ కలిసి అమెరికా వెళ్ళిపోయారు. అక్కడ కూడా రఘు, పవిత్రను దూరం పెట్టేవాడు. దాంతో పవిత్రకు అనుమానం వచ్చింది. 'మీరు నన్నెందుకు దూరం పెడుతున్నారు. నేనంటే ఇష్టం లేకపోతే చెప్పొచ్చు కదా! లేదా ఇంకేదైనా సమస్య ఉన్నా చెప్పండి, డాక్టర్ సలహా తీసుకుందాం' అని ప్రేమగా అడిగింది.

దానికి అతను 'నువ్వంటే నాకు చాలా ఇష్టం. కానీ ఎందుకో చాలా భయంగా ఉంది. అందుకే ఏడాది నుండి మందులు వాడుతున్నాను' అన్నాడు. 'మనం వేరే డాక్టర్ దగ్గరకు వెళదాం. మీకు ఏదైనా సమస్య ఉంటే డాక్టర్ మందులతో పాటు కౌన్సెలింగ్ కూడా ఇస్తారు' అని చెప్పి రఘును డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలనుకుంది. కానీ అతను రాలేదు. ఇద్దరూ అక్కడ ఉన్న తమ స్నేహితుల ఇండ్లకు వెళ్లేవారు. పవిత్ర ఫ్రెండ్ ఒకరు ఇద్దరూ దూరంగా ఉండటం గమనించి అనుమానంగా అడిగింది. పవిత్ర ఆమెకు విషయం చెప్పింది. ఆమె కూడా తనకు తెలిసిన డాక్టర్ గురించి చెప్పి వెళ్ళి కలవమని సలహా ఇచ్చింది. కానీ పవిత్ర ఈ విషయం గురించి రఘుతో మాట్లాడలేదు. కానీ ఇంటికి తిరిగి వచ్చినప్పటి నుండి రఘు ప్రవర్తనలో మార్పు వచ్చింది.

ప్రతి చిన్న విషయానికి విసుక్కోవడం, గొడవ చేయడం మొదలుపెట్టాడు. కొన్ని రోజులకు పవిత్రపై చేయిచేసుకునే వరకు వెళ్లాడు. ఇండియా నుండి రఘు కుటుంబ సభ్యులు ఫోన్ చేసి పవిత్రను తిట్టేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో ఆమెకు అర్థం కాలేదు. జాబ్‌పైన కూడా సరిగ్గా దృష్టి పెట్టలేకపోయింది.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

తిరిగి ఇండియా వచ్చేద్దామంటే పెండ్లి తర్వాత ఇలా భర్త నుండి విడిపోవడం ఎందుకని ఆలోచించింది. చివరకు రెండు కుటుంబాల మధ్య కూడా గొడవలు మొదలయ్యాయి. దాంతో పవిత్రను ఆమె తల్లిదండ్రులు అమెరికాలో ఉండే వాళ్ల బంధువుల ఇంటికి పంపించారు. చివరకు అసలు సమస్య ఏంటని తెలుసుకుంటే రఘు సంసార జీవితానికి పనికి రాడని తెలిసింది. డాక్టర్‌కు చూపించినా ఉపయోగం లేదు. పెండ్లికి ఏడాది ముందు నుండే అతను మందులు వాడుతున్నాడు. తనలోని సమస్యలను దాచడం కోసం పవిత్రను హింసించడం మొదలుపెట్టాడు.

ఈ విషయాలన్నీ పవిత్రకు తెలియడంతో 'నేను పెండ్లి చేసుకోనంటే మా ఇంట్లో వాళ్లు బలవంతంగా చేశారు. ఈ విషయం బయట ఎవరికైనా చెబితే చంపేస్తాను' అని పవిత్రను బెదిరించాడు. ఇక విషయం తెలుసుకున్న పవిత్ర బంధువులు ఆమెను ఇండియా పంపించేశారు. ఆమె ఇండియాకు వచ్చి రెండు నెలలైనా రఘు నుండి కానీ, వారి కుటుంబం నుండి కానీ ఆమెకు ఎవ్వరూ ఫోన్ చేయలేదు. వీళ్లు వెళ్లినా రానీయడం లేదు. 'అమెరికాలో మా కొడుకును బాగా ఇబ్బంది పెట్టావు. ఏ మోహం పెట్టుకొని మా ఇంటికి వచ్చావు' అని గొడవ చేశారు. రఘుకు ఫోన్ చేసినా తియ్యడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో అర్థం కాక ఆమె ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

ప్రతి చిన్న విషయానికి విసుక్కోవడం, గొడవ చేయడం మొదలుపెట్టాడు. కొన్ని రోజులకు పవిత్రపై చేయిచేసుకునే వరకు వెళ్లాడు. ఇండియా నుండి రఘు కుటుంబ సభ్యులు ఫోన్ చేసి పవిత్రను తిట్టేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో ఆమెకు అర్థం కాలేదు. జాబ్‌పైన కూడా సరిగ్గా దృష్టి పెట్టలేకపోయింది.

మేము రఘు కుటుంబ సభ్యులకు లెటర్ పంపించినా రాలేదు. పైగా అడ్వకేట్‌తో మాకు సమాధానం పంపించారు. ఫోన్ చేస్తే 'మా అబ్బాయి తప్పేం లేదు. పవిత్రకే ఏ పనీ చేయడం రాదు. వాళ్ల అమ్మానాన్న ఆమెకు ఏమీ నేర్పలేదు. ఎప్పుడూ ఆమెను బయట తిప్పాలంటది. మేము మా అబ్బాయితో మాట్లాడినా ఒప్పుకోదు. గొడవ పెట్టుకుంటది. భరించలేకే రఘు ఆమెను ఇండియా పంపించేశాడు. ఇక ఆమెతో మాకు ఎలాంటి సబంధం లేదు. ఐదు లక్షలు ఇస్తాము. రఘును వదిలి వెళ్లిపొమ్మనండి' అంది వాళ్ల అమ్మ.

దానికి మేము 'పెండ్లి జరిగి ఆరు నెలలే అవుతుంది. అప్పుడే విడాకులేంటి. ముందు ఆఫీసుకు రండి కూర్చొని మాట్లాడుకుందాం' అన్నాం. దానికి ఆమె 'మేము రాము. ఐదు లక్షలు ఇస్తామంటున్నాము కదా తీసుకొని వెళ్లమనండి' అంది. దాంతో మేము రఘుకు ఫోన్ చేస్తే తప్పంతా పవిత్రదే అన్నట్టు చెప్పాడు. అతనిలో ఉన్న లోపం గురించి మాట్లాడితే 'అందుకే కదా ఐదు లక్షలు ఇస్తామంటున్నాము' అని తల్లీలాగే కొడుకూ మాట్లాడాడు.

కానీ పవిత్రకు రఘును వదులుకోవడం ఇష్టం లేదు. 'పెండ్లిలో రఘుకు 25 లక్షల కట్నం, బంగారం, వెండి ఇచ్చాం. ఇందులో పది తులాల బంగారం, రెండు కిలోల వెండి వారి దగ్గరే ఉంది. పెండ్లి ఖర్చు దాదాపు 11 లక్షలు అయ్యింది. మాతో ఇంత ఖర్చు పెట్టించారు. ఇప్పుడు ఐదు లక్షలు ఇచ్చి పొమ్మంటున్నారు. అతన్ని ఇండియాకు పిలిపించి డాక్టర్‌తో ట్రీట్‌మెంట్ చేయిస్తే బాగుంటుంది. అంతే కానీ నేను విడాకులు ఇవ్వను' అంది.

'ఎన్ని మందులు వాడినా అతను సంసారానికి పనికి రాడని డాక్టర్లు చెప్పారు. పైగా అతనేమైనా నిజాయితీ పరుడా అంటే అదీ లేదు. తన తప్పు కప్పిపుచ్చుకోడానికి నిన్ను హింసించాడు. అలాంటి వ్యక్తితో జీవితాంతం నువ్వు ఎలా ఉంటావు' అని అడిగాము. దానికి ఆమె ఇప్పుడు నన్నేం చేయమంటారో మీరే చెప్పండి' అంది.

'రఘు అమెరికాలో డాక్టర్ల దగ్గర చూపించుకొని చికిత్స తీసుకుంటున్నట్టు ఏమైనా ఆధారాలు ఉన్నాయా' అని అడిగాము. ఆమె దగ్గర ఉన్న ఆధారాలు చూపించింది. వాటితో రఘుపైన, వారి కుటుంబ సభ్యులపై కేసు పెట్టించాము. ఇప్పుడు వాళ్లు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. లాయర్ సహాయంతో కోర్టు ద్వారా పవిత్రకు రావల్సిన కట్నం డబ్బు, బంగారం, వెండితో పాటు నష్టపరిహారం కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం. పవిత్రకు మళ్లీ కొత్త జీవితం మొదలపెట్టమని కౌన్సిలింగ్ ఇస్తున్నాము.

- వై వరలక్ష్మి,
9948794051

సింగరేణిలో 2364 మంది బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2,364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరామ్ తెలిపారు. వీరిలో 243 మంది మహిళలు కూడా ఉన్నారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారి సర్వీసును క్రమబద్ధీకరిస్తున్నట్టు తెలిపారు. దీనిపై త్వరలో ఉత్తర్వులు జారీ చేయాలని శుక్రవారం డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. 2024 సెప్టెంబరు ఒకటి నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా నియమిస్తారు. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే, జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించి, శాశ్వత ఉద్యోగులుగా గురిస్తారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన వారు కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. కొత్తగా రెగ్యులర్ అయిన ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేయాలని సీఎమ్‌డీ బలరామ్ కోరారు. డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఈ ఏడాదిలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామనీ, అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

క్రమబద్ధీకరణ ఇలా...

కంపెనీ వ్యాప్తంగా కార్పొరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17, ఇల్లందులో తొమ్మిది, మణుగూరులో 21, భూపాలపల్లిలో 476, రామగుండం-1 ఏరియాలో 563, రామగుండం-2 ఏరియాలో 50, రామగుండం-3, ఆండ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299, బెల్లంపల్లిలో తొమ్మిది మందిని రెగ్యులర్ చేస్తున్నారు.

జీడీపీ మందగమనమే

(మొదటిపేజి తరువాయి)

కలిగిస్తోంది.జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.1 శాతం పెరగొచ్చని ఇటీవలే ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25లో స్థూలంగా 7.2 శాతంగా ఉండొచ్చని తెలిపింది. దీనికి భిన్నంగా కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) ఫలితాలను వెల్లడించడం విశేషం. ఒక ఏడాదిలో దేశంలో ఉత్పత్తి అయిన సరకులు, సేవల మొత్తం విలువను జీడీపీగా పేర్కొంటారు. ఇది ఆర్థిక వ్యవస్థ పనితీరును తెలుపుతోంది. జీడీపీ పడిపోతుందంటే దేశంలో ఆర్థిక కార్యకలాపాలు సన్నగిల్లుతున్నాయని అర్థం.

ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. గడిచిన క్యూ1లో వ్యవసాయ రంగం వృద్ధి ఏకంగా 2 శాతానికి పడిపోవడం చాలా ఆందోళకర అంశం. ఈ రంగం 2023-24 ఇదే త్రైమాసికంలో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. ఇదే సమయంలో ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనరల్ సర్వీసెస్ రంగాలు 12.6 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన క్యూ1లో 7.1 శాతానికి మందగించాయి. తయారీ రంగంలో మాత్రం 7 శాతం పెరుగుదల ఉంది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సర్వీసెస్ రంగాలు 10.4 శాతం పెరిగాయి. ఈ రంగాలు గతేడాది ఇదే జూన్ త్రైమాసికంలో 3.2 శాతం మాత్రమే వృద్ధిని కలిగి ఉన్నాయి. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్స్ అండ్ సర్వీసెస్ విభాగాల వృద్ధి ఏకంగా 5.7 శాతానికి మందగించింది. ఈ రంగం గతేడాది ఏకంగా 9.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.

'శిఖం'..ఖతం

(మొదటిపేజి తరువాయి)

ఐదుగురు ఆక్రమించిన విషయాన్ని రిపోర్టులో చూపారు. కానీ బల్లేపల్లి రాయని చెరువు, ధంసలాపురం పెద్దచెరువు, మల్లెమడుగు ఊర చెరువులో ఆక్రమణలు లేనట్టు పేర్కొనటం ఆశ్చర్యం గొల్పుతోంది. కొన్ని చెరువుల ఆక్రమణ విషయంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహకారం తీసుకోవడం, పోలీసుల సహాయంతో కబ్జాలపై విచారణ సాగుతున్నా కొన్నింటి విషయంలో రిపోర్టులో స్పష్టత కొరవడిందనే ఆరోపణలు ఉన్నాయి.

విచ్చలవిడి ఆక్రమణలు.. అడ్డగోలు ఎన్‌వోసీలు

చెరువు శిఖాలు విచ్చలవిడి ఆక్రమణలకు గురువుతున్నా చర్యలు లేకపోగా.. డబ్బులు తీసుకొని ఇరిగేషన్ డిపార్టుమెంట్ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్లు (ఎన్‌వోసీ) ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డీటీసీపీ లేఅవుట్లు వచ్చాక అడ్డగోలు ఎన్‌వోసీలు కొంత మేర తగ్గినా.. ఇప్పటికీ కొందరు నీటిపారుదలశాఖ అధికారులకు ఇదో ప్రధాన ఆదాయ వనరుగా ఉందనే చర్చ సాగుతోంది. కొందరు నీటిపారుదలశాఖ ఇంజినీర్లు నిజాయితీగా వ్యవహరిస్తున్నా రాజకీయ, ఇతరత్రా ఒత్తిడులకు తలొగ్గి కబ్జా భూములకు సైతం ఎన్‌వోసీ ఇవ్వాల్సి వస్తోంది. కొన్నిచోట్ల ఇరిగేషన్ ఇంజినీర్ల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీలు సృష్టిస్తున్న ఉదంతాలు ఉన్నాయి.

ఆక్రమిత భూములకూ పాస్‌పుస్తకాలు..

ఆక్రమిత భూములకూ పాస్‌పుస్తకాలు వస్తున్నాయి. దీనికి ఏక్ ఫసల్ పట్టా దోహదపడుతోంది. దీన్ని ఆధారం చేసుకొని పలుచోట్ల శిఖాలను ఖతం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో వివిధ రకాల నీటి వనరులు 46వేల వరకు ఉండగా వాటిలో 43,412 చెరువులు, కుంటల కింద 21 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. రైతులకు రుణసౌకర్యం కల్పించేందుకు ఏక్ ఫసల్ పట్టాలను రెవెన్యూశాఖ జారీ చేసింది. కొన్నిచోట్ల వీటిని కొందరు శాశ్వత పట్టాలుగా మలుచుకున్నారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో ఏక్ ఫసల్ పట్టాలు కాస్త శాశ్వత పట్టాగా మారాయి.

హైదరాబాద్‌లో 25 చెరువుల దత్తత

హైదరాబాద్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద 25 చెరువులను అభివృద్ధి చేసే క్రమంలో బడా కంపెనీలకు గత ప్రభుత్వం దత్తత ఇచ్చింది. దానివల్ల చెరువుల అభివృద్ధి జరగలేదని తెలుస్తోంది. జీహెచ్ఎంసీకీ ఆదాయం లేదు. ఆ కంపెనీలు మాత్రం కోట్లకు పడగనెత్తాయని ప్రభుత్వం దృష్టికి వచ్చినట్టు తెలుస్తోంది.

ధరణి నిషేధిత జాబితాతోనే పరిష్కారం..

శిఖం భూమికి పట్టా జారీ అయ్యాక ధరణి పోర్టల్‌లోనూ నమోదు చేస్తున్నారు. దీనివల్ల ఆ భూముల క్రయవిక్రయాలకు అవకాశం ఏర్పడుతోంది. చెరువులకు సంబంధించిన సర్వే నంబర్లు, ఉప సర్వే నంబర్లు నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చడమే దీనికి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద్వారా ఆదేశాలు రావడంతో శిఖం భూముల వివరాలను తేల్చే పనిలో ఆ శాఖ ఇంజినీర్లు తలమునకలయ్యారు. కానీ రెవెన్యూశాఖ సహాయం ఉంటేనే కార్యాచరణ పూర్తవుతుందనే అభిప్రాయం వెలువడుతోంది.

అసమానతలు లేని రాజ్యం కోసం పోరాడాలి

(మొదటిపేజి తరువాయి)



పిలాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కళ్లెం వీరారెడ్డి స్మారక భవనం సీపీఐ(ఎం) కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో తమ్మినేని ప్రసంగిస్తూ.. అధికారంలో ఉన్నా లేకున్నా పేదల కోసం నిరంతరం పోరాటం చేసేదే కమ్యూనిస్టులని స్పష్టం చేశారు. వీరారెడ్డి ఆనాడు పీడితవర్గ ప్రజల కోసం నిరంతరం పోరాడారని చెప్పారు. పాలకులు ప్రజలకు విద్య, వైద్యం సరిగా అందివ్వకపోవడంతో అనేక మంది పేదలు కార్పొరేట్ విద్య, వైద్యం పొందలేకపోతున్నారని అన్నారు. అటు విద్యకు దూరమవుతూ.. ఇటు వైద్యం అందక ప్రాణం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రజెండా నీడన పరిపాలన జరుగుతున్న దేశాల్లో విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేట్‌పరం చేస్తూ.. లాభాలు వచ్చే రంగాలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా అప్పజెప్తూ నిరుద్యోగుల పొట్టలు కొడుతోందని అన్నారు. ప్రజల బతుకుల్లో కులం, మతం పేరుతో చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. గత ప్రభుత్వం పేదలకు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆక్రమణకు గురైన భూములను హైడ్రా పేరుతో తిరిగి తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇక్కడితోనే ఆగకుండా ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నా వాటిని సంరక్షించి భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అనుసరించే విధానాల్లో లోపాలుంటే ఎత్తిచూపుతామన్నారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. కళ్లెం వీరారెడ్డి స్ఫూర్తిని ఈనాటి యువతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో భూమిలేని పేదలందరికీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆనాడు 250 ఎకరాలకు పైగా భూములను పంపిణీ చేశారని గుర్తు చేశారు. పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, బొడ్డుపల్లి వెంకటేష్, వనం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నైట్ షిఫ్టా..వామ్మో..

(మొదటిపేజి తరువాయి)

చెప్పారు. వీరిలో 17.05 శాతం మంది 'చాలా అభద్రతగా', 27.4 శాతం మంది 'అభద్రత'గా (మొత్తంగా 44.5 శాతం మంది) ఉన్నట్టు చెప్పారు. అయితే, ప్రయివేటు వైద్యులు, సిబ్బంది విషయంలో ఇది భిన్నంగా ఉన్నది. వారిలో అభద్రతా భావన తక్కువగా ఉన్నది. కేవలం 5.52 శాతం మంది మాత్రమే అభద్రతగా భావిస్తున్నామని చెప్పగా.. చాలా అభద్రతగా ఉన్నామని 12.2 శాతం మంది (మొత్తంగా 17.5 శాతం మంది) చెప్పారు.ప్రయివేటు వైద్య సిబ్బందిలో 28.04 మంది భద్రతగా ఉన్నామని భావిస్తున్నారు. ఇది ప్రభుత్వాస్పత్రుల్లో 8.71 శాతంగానే ఉండటం గమనార్హం. 10.22 శాతం మంది ప్రయివేటు వైద్య సిబ్బంది మరింత భద్రతను కలిగి ఉన్నామని చెప్పగా.. ప్రభుత్వ వైద్య సిబ్బంది విషయంలో ఇది 1.89 శాతంగానే ఉండటం గమనార్హం. మొత్తంగా, 38.3 శాతం మంది ప్రయివేటు సెక్టార్ వైద్య సిబ్బంది భద్రతగా ఉన్నామని చెప్పగా.. ప్రభుత్వ సెక్టార్ వైద్య సిబ్బంది విషయంలో ఇది 10.6 శాతంగానే ఉండటం గమనార్హం.ఆస్పత్రుల్లో భద్రతపై ఆందోళన కలుగుతున్నది. ముఖ్యంగా, ప్రయివేటు ఆస్పత్రుల విషయంలో ఇది మరింత ఎక్కువగా ఉన్నది. అయితే, ఆస్పత్రుల పరిసర ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది సరిపడా లేదని చాలా మంది వైద్యులు తెలిపారు. అంతేకాకుండా, వ్యయభారంపై దృష్టిపెట్టిన ఆస్పత్రులు తక్కువ వేతనాలకు వచ్చే భద్రతా సిబ్బందిని నియమిస్తున్నాయని చెప్పారు. భద్రత సిబ్బందిని నియమించే విషయంలో ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు, శారీరకంగా బలంగా ఉండేవారిని నియమించాలని వైద్యులు సూచిస్తున్నారు.

రాంనగర్‌లో 'హైడ్రా' కూల్చివేతలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ మణెమ్మ గల్లీలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. పోలీసు బందోబస్తు మధ్య శుక్రవారం జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణాలను కూల్చేశారు. రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రెండ్రోజుల కిందట రాంనగర్ మణెమ్మ గల్లీలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలు అని నిర్ధారించి నివేదిక సమర్పించారు. 24 గంటల వ్యవధిలోనే జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ శుక్రవారం అక్రమ కట్టడాలను జేసీబీల సహాయంతో కూల్చేశారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నాలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ సస్యశ్యామలమే నా ధ్యేయం

(మొదటిపేజి తరువాయి)

చమత్కరించారు. గతంలోనే సీఎం పదవి ఒక్కసారి మిస్సయిందన్నారు. భవిష్యత్‌లో సీఎం కావడం ఖాయమన్నారు. తన నాలుకపై మచ్చలున్నాయని.. తాను అన్నది నిజమవుతుందని, ఉత్తమ్ సీఎం కావడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా పనిచేశారని, ఉత్తమ్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉండటం ఈ ప్రాంత అదృష్టమన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. గజ్వేల్ ఇంజినీర్ ఇన్ చీఫ్ బి.హరిరామ్, హైదరాబాద్ ఇంజినీరింగ్ చీఫ్ మురళీధర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల వివరాలను వివరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, మల్‌రెడ్డి రంగారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఇంజినీర్లు, గజ్వేల్, సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థపై అత్యంత విశ్వాసం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారత న్యాయ వ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. డిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన రేవంత్. 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్టుగా కొంత మంది విలేకర్లు వక్రీకరించారు. నేను అనని మాటలను అన్నట్టుగా రిపోర్టు చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అపార గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎన్నటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆధారాలు చూశాకే కూల్చివేత చర్యలు

హైదరాబాద్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొర్రాముల (వెంకటాపూర్)లోని నాదం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, అనురాగ్ యూనివర్సిటీలకు చెందిన నిర్మాణాల కూల్చివేత చర్యలు చట్ట నిబంధనలకు లోబడే ఉండాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని వివరాల ఆధారాలను పిటిషనర్లకు అందజేయాలని, ఆపై వాళ్ల నుంచి వివరణ తీసుకోవాలని, ఆ తర్వాతే చర్యలు చట్ట ప్రకారం ఉండాలని ఆదేశించింది. తమ విద్యా సంస్థల కూల్చివేయకుండా ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం జస్టిస్ వినోద్‌కుమార్ విచారించి పైవిధంగా హైడ్రా, ప్రభుత్వాలను ఆదేశించారు. చర్యలు చట్ట ప్రకారమే ఉంటాయన్న ప్రభుత్వ హామీకి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేశారు. చట్టప్రకారం చర్యలు చేపడతామన్న ప్రభుత్వ హామీని రికార్డు చేసి పిటిషన్‌పై విచారణను మూసేశారు.



బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు అందరికీ ఆహ్వానం

నందమూరి బాలకృష్ణ హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్‌లోని నోవటెల్ హోటల్లో ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సాయి ప్రియ కన్‌స్ట్రక్షన్స్ మెయిన్ స్పాన్సర్‌గా సుచిర్ ఇండియా కిరణ్‌తో కలిసి శ్రేయాస్ మీడియా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ 'తెలుగు సినీ రంగంలోని అన్ని శాఖలు కలిసి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నాయి. ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి, అలాగే ఇతర రాష్ట్రాల ఫిల్మ్ ఇండస్ట్రీల నుంచి కూడా సెలబ్రిటీస్ వస్తారు. అయితే ఇన్విటేషన్స్ అందలేదని మాకు కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. అన్ని యూనియన్ల ద్వారా సభ్యులందరికీ పీడీఎఫ్ రూపంలో అందరికీ పంపించాం. ఫిజికల్ ఇన్విటేషన్ ఎవరికైనా రాకపోతే తెలుగు ఇండస్ట్రీ మన కుటుంబమని, అందరికీ ఇదే మా వ్యక్తిగత ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరుతున్నాం' అని చెప్పారు.

స్పాన్సర్ కిరణ్ మాట్లాడుతూ,'బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకను ఒక చారిత్రాత్మక ఈవెంట్‌లా నిర్వహిస్తాం' అని అన్నారు.

'తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలోని అన్ని శాఖలు కలిసి ఇలాంటి కార్యక్రమం చేయడం ఇది మొదటిసారి. ఈ వేడుకని అత్యంత వైభవంగా చేస్తాం' అని కేఎల్ఎం ఫ్యాషన్ మాల్ కల్యాణ్ తెలిపారు.

నవచిత్రం

న్యాయం కోసం పోరాటం



ప్రియదర్శి, నాని

వాల్ పోస్టర్ సినిమా పతాకంపై ప్రియదర్శి లీడ్ రోల్‌లో రామ్ జగదీష్ దర్శకుడిగా పరిచయమవుతున్న కొత్త చిత్రానికి 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టారు. ప్రశాంతి తిపిర్నేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బోనులో న్యాయదేవత, శాంతి చిహ్నాలుగా ఎగురుతున్న పావురాలు ఉన్న టైటిల్ లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. అన్యాయంగా ఓ కేసులో ఇరికించిన ఓ కుర్రాడి కోసం జరిగే న్యాయ పోరాటం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో ప్రియదర్శి లాయర్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు.

శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయింది. ప్రియదర్శిపై షూట్ చేసిన ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టగా, నిర్మాత ప్రశాంతి కెమెరా స్విచాన్ చేశారు. తొలి షాట్‌కి జెమినీ కిరణ్ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీదేవి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రామ్ జగదీష్‌తో పాటు కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి స్క్రీన్ ప్లే రాశారు.

డబుల్ థ్రిల్ ఇచ్చే సినిమా



బ్లాక్‌బస్టర్ సాధించిన 'మత్తు వదలరా' చిత్రానికి సీక్వెల్‌గా 'మత్తువదలారా 2' చిత్రం ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా హీరో శ్రీ సింహ కోడూరి మాట్లాడుతూ,'ఈ సినిమా గురించి పెద్దగా ఏం చెప్పాల్సిన అవసరం లేకుండా పార్ట్ 1ని ప్రేక్షకులు పెద్ద హిట్ చేశారు. ఫస్ట్ పార్ట్‌ని థియేటర్స్‌లో ఎలా మిస్ అయ్యామని, థియేటర్స్‌లో చూసుంటే ఎక్స్‌పీరియన్స్ ఇంకా అదిరిపోయేదని కొంతమంది మెసేజ్‌లు చేశారు. వారందరి కోసం డబుల్ ది ఫన్, థ్రిల్ ఎక్స్‌పీరియన్స్ ఉండేలా సెకండ్ పార్ట్ చేశాం. సెప్టెంబర్ 13న థియేటర్స్‌లోకి ఈ సినిమా వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని చెప్పారు. 'ఈ సినిమా చాలా ఫన్ జర్నీ. మూవీ చూసినప్పుడు మీకూ అర్థమౌతోంది. ఈ సినిమాలో ఓ పాట రాయడంతో పాటు పాడాను. అలాగే కొరియోగ్రఫీ కూడా చేశాను' అని హీరోయిన్ ఫరియా అబ్దుల్లా అన్నారు. డైరెక్టర్ రితేష్ రానా మాట్లాడుతూ,'ఫస్ట్ పార్ట్ లోనే ఒక ఐడియాని ప్లాంట్ చేసి దాని నుంచి డైరెక్ట్ సీక్వెల్‌గా పార్ట్ 2 చేశాం. అందరూ మత్తువదలరా మరోసారి చూసొస్తే ఇంకా బాగా ఈ సినిమాని ఎంజాయ్ చేస్తారు' అని తెలిపారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ,'ఇది చాలా పెద్ద సినియా అవుతుందనే కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. టీజర్ చూశాక ష్యూర్ షాట్ హిట్ అనిపించింది. ఆ వీక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సినిమా ఇదే అవుతుంది' అని అన్నారు. 'మత్తువదలరాతో నేను, తమ్ముడు పరిచయం అయ్యాం. ఈ సీక్వెల్‌కి పని చేయటం ఆనందంగా ఉంది' అని మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ చెప్పారు.

పారాలో పతక మోత

- అవని లేఖర పసిడి గురి
- మనీశ్ నర్వాల్‌కు సిల్వర్
- మోన, ప్రీతి పాల్‌లకు కాంస్యాలు
- పారిస్ 2024 పారాలింపిక్స్

పారిస్ పారాలింపిక్స్‌ను టీమ్ ఇండియా ఘనంగా మొదలెట్టింది. స్టార్ షూటర్ అవని లేఖర పారాలింపిక్స్ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించింది. పారాలింపిక్స్‌లో పసిడి నెగ్గిన తొలి భారత పారా షూటర్‌గా నిలిచిన అవని.. పారిస్‌లో మళ్లీ పసిడి నెగ్గి బంగారు పతకం నిలుపుకున్న తొలి పారా అథ్లెట్‌గానూ నిలిచింది. షూటింగ్‌లో అవని లేఖర పసిడి పతకంతో పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతక ఖాతా తెరిచింది. పారాలింపిక్స్ పోటీల రెండో రోజు భారత్ ఏకంగా నాలుగు పతకాలు కైవసం చేసుకుంది.

నవతెలంగాణ-పారిస్ : పారా అథ్లెట్లు ప్రపంచ క్రీడా వేదికపై భారత్‌కు గోల్డెన్ స్టాండర్డ్స్ నెలకొల్పారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం (ఎస్‌హెచ్1) విభాగంలో భారత్ ఏకంగా రెండు పతకాలు సాధించింది. గతంలో భారత్ ఎన్నడూ మెడల్ పోడియంపై ఇలా రెండు పతకాలు ఒకే విభాగంలో సాధించలేదు. పారిస్ పారాలింపిక్స్‌లో అవని లేఖర, మోన అగర్వాల్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. టోక్యో పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అవని లేఖర పారిస్‌లో పసిడి నిలబెట్టుకోగా.. తొలి ప్రయత్నంలోనే మోన అగర్వాల్ ప్రతిష్టాత్మక పారా విశ్వ క్రీడల్లో పతకం సాధించింది. పారాలింపిక్స్ 2024 రెండో రోజు పోటీల్లో భారత్ మరో రెండు పతకాలు సహా నాలుగు మెడల్స్ ఖాతాలో వేసుకుంది.

డబుల్ ధమాకా

మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ (ఎస్‌హెచ్1) విభాగంలో భారత్ డబుల్ ధమాకా చూపించింది. డిఫెండింగ్ చాంపియన్ , 22 ఏండ్ల అవని లేఖర పసిడి పతకం నిలుపుకోగా.. కొత్త కెరటం మోన అగర్వాల్ సైతం పతక వేటలో మెప్పించింది. ఫైనల్లో అనుభవాన్ని అంతా ఉపయోగించిన అవని లేఖర సూపర్ గురితో 249.7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. పసిడి పతకం సొంతం చేసుకుంది. 36 ఏండ్ల మోన అగర్వాల్ తొలి ప్రయత్నంలోనే పతకం సాధించింది. ఆరంభంలో నెమ్మదించినా ఆఖరు రౌండ్ల సిరీస్‌లలో మోన మెప్పించింది. 228.7 పాయింట్లతో కాంస్య పతకం అందుకుంది. దక్షిణ కొరియా షూటర్ లీ 246.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకుంది. ఫైనల్ సిరీస్‌లో అవని లేఖర 9.9తో ఒత్తిడిలో పడగా.. అదే సిరీస్‌లో దక్షిణ కొరియా షూటర్ 6.8 పాయింట్లే సాధించింది. దీంతో అవని లేఖర సులువుగా బంగారు పతకం ఎగరేసుకుపోయింది. అవని లేఖర, మోన అగర్వాల్ పారిస్ పారాలింపిక్స్‌లో మరో మెడల్‌పై సైతం కన్నేశారు. మహిళల 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఈ పతక జోడీ బరిలోకి దిగనుంది.

మనీశ్ నర్వాల్‌కు సిల్వర్


షూటింగ్‌లో టీమ్ ఇండియాకు మరో మెడల్ లభించింది. టోక్యో పారాలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ మనీశ్ నర్వాల్ పారిస్‌లోనూ పతకం సాధించాడు. పురుషుల 20 మీటర్ల ఎయిర్ పిస్టల్ (ఎస్‌హెచ్1) విభాగంలో మనీశ్ నర్వాల్ సిల్వర్ మెడల్ సాధించాడు. 22 ఏండ్ల మనీశ్ నర్వాల్ ఆరంభంలో ఆశించిన స్కోరు చేయలేదు. ఆ తర్వాత నెమ్మదిగా బిగ్ స్కోర్లు సాధించిన మనీశ్ 234.9 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పారాలింపిక్స్‌లో వరుసగా పతకాలు సాధించాడు. దక్షిణ కొరియా షూటర్ 237.4 పాయింట్లతో పసిడి నెగ్గగా.. చైనా షూటర్ కాంస్య పతకం సాధించాడు.

ప్రీతి పాల్ రికార్డు పరుగు

ప్రీతి పాల్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో చరిత్ర సృష్టించింది. పారాలింపిక్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో భారత్‌కు తొలి పతకం సాధించిన పారా స్ప్రింటర్‌గా ప్రీతి పాల్ రికార్డు నెలకొల్పింది. మహిళల 100 మీటర్ల పరుగు (టీ 35) విభాగంలో ప్రీతి పాల్ 14.21 సెకండ్ల టైమింగ్‌తో కాంస్య పతకం సాధించింది.

అరేబియా సముద్రంలో తుపానుగా అల్పపీడనం

48 ఏండ్ల తర్వాత అరేబియా సముద్రంలో ఆగస్టులో తొలి తుపాను



న్యూఢిల్లీ : గుజరాత్‌లో కుండపోత వర్షాలు, వరదలకు కారణమైన అరేబియా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం నాటికి కచ్చా తీర ప్రాంతంలో, పాకిస్తాన్ సమీప ప్రాంతాల్లో అస్నా తుపానుగా ఉధృత రూపం దాల్చిందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. 1976 తర్వాత ఆగస్టు మాసంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన మొదటి తుపాను ఇది. ఈ తుపానుకు అస్నా అని పాకిస్తాన్ పేరు పెట్టింది. 1891 నుండి 2023 మధ్య అరేబియా సముద్రంలో ఆగస్టు మాసంలో కేవలం మూడు తుపానులు మాత్రమే ఏర్పడ్డాయి. అవి 1944, 1964, 1976ల్లో సంభవించాయని ఐఎండీ తెలిపింది. కచ్చా తీరంలో, పాకిస్తాన్ సమీప ప్రాంతాల్లో ఏర్పడిన తీవ్రమైన అల్పపీడనం గత ఆరుగంటలుగా గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా ముందుకు కదులుతోంది. మధ్యాహ్నం 11.30గంటలకు గుజరాత్‌లోని భుజ్‌కు పశ్చిమ-వాయవ్యంగా 190కిలోమీటర దూరంలో కేంద్రీకృతమైందని ఐఎండి తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో భారత తీర ప్రాంతానికి దూరంగా, ఈశాన్య అరేబియా సముద్రంలో పశ్చిమ-వాయవ్య దిశగా ఇది కదులుతుందని వాతావరణ విభాగం తెలిపింది. అల్పపీడన పరిస్థితుల కారణంగా గుజరాత్‌లో గత నాలుగు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు 26మంది మరణించారు. 18వేల మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరదల నుండి దాదాపు 1200మందిని కాపాడారు. ఈ వర్షాలు, వరదలకు బాగా దెబ్బతిన్న వడోదర కొంత ఊపిరి పీల్చుకుంది. శుక్రవారం ఉదయానికి విశ్వామిత్ర నది ప్రవాహ స్థాయిలో 37 నుండి 32 అడుగులకు తగ్గింది. అయితే ఇంకా పల్లపు ప్రాంతాలు వరద నీటిలోనే మునిగి వున్నాయి. అజ్వా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడం, భారీ వర్షాలతో మంగళవారం నాడు ఈ నది ప్రమాదకరస్థాయి 25అడుగులు దాటింది.

గ్రామాలు, పట్టణాల మధ్య తగ్గుతున్న అంతరం

ఫిన్‌టెక్ రంగ అభివృద్ధికి పలు చర్యలు :ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ఫిన్‌టెక్ రంగాన్ని పెంచి పోషించేందుకు విధాన స్థాయిలో ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. గత పదేళ్ళలో ఈ రంగంలోకి 3100 కోట్ల డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఈ విభాగం మరింత అభివృద్ధి చెందే దిశగా యాంజెల్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేశారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్, 2024లో ప్రధాని ప్రసంగించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా రెగ్యులేటర్లను కోరారు. ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యతను మరింత పెంచాలని కోరారు. ఆర్థిక సేవలను ప్రజాస్వామీకరించడంలో ఫిన్‌టెక్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని మోడీ పేర్కొన్నారు. దీనివల్ల భారతీయుల జీవన నాణ్యత మెరుగుపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారతీయులు ఫిన్‌టెక్‌ను ఆమోదించిన తీరు, స్థాయి, ఆ వేగాన్ని మరెవరితో పోల్చలేమని చెప్పారు. దేశంలో ఫిన్‌టెక్ రంగంలో తీసుకువచ్చిన మార్పు లేదా పరివర్తన అనేది కేవలం సాంకేతిక పరిజ్ఞానానికి పరిమితం కాదని, ఇది కలగచేసే సామాజిక ప్రభావం చాలా ఎక్కువగా వుందన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.